సమావేశము - VI
వాల్యూము - I
నెం. 5

వెల : రూ. 18-00
21 డిసెంబర్, 2016
బుధవారం,
(శక సం. 1938,
మార్గశిరం - 8)

# తెలంగాణ శాసన పరిషత్తు కార్యకలాపాలు

## అధికార నివేదిక

విషయ సూచిక

I. ప్రశ్నోత్తరాలు ... 1

II. సభా కార్యక్రమం : ... 16
1. ప్రత్యేక ప్రస్తావనలు
2. వాయిదా తీర్మాన తిరస్కరణ

III. లఘు చర్చ : ... 17
వ్యవసాయ ఆధునికీకరణ, పంట రుణ మాఫీ ఇన్‌పుట్ సబ్సిడీ గురించి.

# తెలంగాణ శాసన పరిషత్తు

## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| ఛైర్మన్ | : | శ్రీ కె. స్వామిగౌడ్ |
| డెప్యూటీ ఛైర్మన్ | : | శ్రీ నేతి విద్యాసాగర్ |
| కార్యదర్శి | : | డా. ఎస్. రాజ సదారామ్ |
| సంయుక్త కార్యదర్శి | : | డా. వి. నరసింహాచార్యులు |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ టి.బి. జయచందర్<br>శ్రీ ఎస్. దుర్గాప్రసాద్<br>శ్రీ సి.హెచ్. ఉపేందర్ రెడ్డి<br>శ్రీమతి వి.ఎన్. ప్రసన్నకుమారి |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీమతి యస్. నాగమణి |

# తెలంగాణ శాసన పరిషత్తు కార్యకలాపాలు

## అధికార నివేదిక

## ( ఆరవ సమావేశము - ఐదవ రోజు)

## బుధవారం, డిసెంబర్ 21, 2016

(సభ ఉ. గం. 10.00 లకు ప్రారంభమైనది)

(గౌరవ ఛైర్మన్ అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

మిస్టర్ ఛైర్మన్: అందరికీ నమస్కారం. ఇప్పుడు క్వశ్చన్ అవర్.

### I. ప్రశ్నోత్తరాలు

### వ్యవసాయ రంగానికి విద్యుత్ కనెక్షన్లు

ప్రశ్న నెం. 1461 (41)

శ్రీ ఉల్లోళ్ల గంగాధర్ గౌడ్, ఎం.ఎల్.సి.:- గౌరవనీయులైన ఇంధన శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

(అ) రాష్ట్రంలో వ్యవసాయ రంగానికి ఇచ్చిన విద్యుత్ కనెక్షన్ల జిల్లావారీ వివరాలు ఏమిటి;

(ఆ) రాష్ట్రంలో కొత్త వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లను ఇచ్చే ప్రతిపాదన ఏదైనా ఉందా;

(ఇ) అయితే, ఆ వివరాలు ఏమిటి?

గౌరవనీయులైన ఇంధన శాఖ మంత్రి (శ్రీ జి. జగదీష్‌రెడ్డి.):- (అ) వ్యవసాయ రంగానికి ఇచ్చిన విద్యుత్ కనెక్షన్ల జిల్లావారీ వివరాలు తెలిపే పట్టికను సభా సమక్షంలో ఉంచడమైనది.

(ఆ & ఇ) అవునండీ 2017 మే నాటికి పెండింగులో వున్న మొత్తం 69706 వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లను పరిష్కరించాలని ప్రభుత్వం నిర్ణయించింది.

| Sl.No | District | Total agriculture Connections existing As on 31.11.2016 |
|---|---|---|
| (1) | (2) | (3) |
| 1. | Mahaboobnagar | 82487 |
| 2. | Wanaparthy | 35470 |
| 3. | Gadwal | 32718 |
| 4. | Nagarkurnool | 65082 |
| 5. | Nalgonda | 159193 |
| 6. | Suryapet | 104778 |
| 7. | Yadadri | 82478 |
| 8. | Medak | 80580 |
| 9. | Sangareddy | 78887 |
| 10. | Siddiept | 118115 |
| 11. | Ranga Reddy | 117258 |
| 12. | Medchal | 10659 |
| 13. | Vikarabad | 55023 |
| 14. | Hyderabad | 77 |
| 15. | Warnagal Urban | 2313 |
| 16. | Warangal Rural | 70409 |
| 17. | Jayashankar (Bhoolapally) | 49968 |
| 18. | Jangaon | 90218 |
| 19. | Mahabubabad | 86432 |
| 20. | Karimnagar | 112864 |
| 21. | Peddapally | 84245 |
| 22. | Jagitial | 112765 |
| 23. | Rajanna (Sircilla) | 66724 |
| 24. | Khammam | 78969 |
| 25. | Bhadradri (Kothatudem) | 40642 |
| 26. | Nizamabad | 154995 |
| 27. | Kamareddy | 83893 |
| 28. | Adilabad | 18212 |
| 29. | Nirmal | 50076 |
| 30. | Mancherial | 30863 |
| 31. | Komaram Bheem (Asifabad) | 7647 |
| | Total | 2164040 |

శ్రీ ఉల్లోళ్లగంగాధర్ గౌడ్: (శాసనసభ నియోజకవర్గం) అధ్యక్షా, కొత్త కనెక్షన్లు దాదాపు 69,000 అని మంత్రిగారు తమ సమాధానంలో చెప్పారు. వాటిని రైతాంగానికి ఎప్పటిలోగా మంజూరు చేయబోతున్నారో చెప్పవలసిందిగా కోరుతున్నాను. అదే విధంగా కొత్తగా మనకు 31 జిల్లాలు ఏర్పడినాయి. వాటి కొరకు రోలింగ్ స్టాక్ ఎంత కేటాయించారు? మనం చూస్తున్నాము రిపేర్‌కి వచ్చిన ట్రాన్స్‌ఫార్మర్లను 24 గంటలలోపు రిపేర్ చేసి, పంపుతున్నారు. ఇందుకుగాను నేను మన మంత్రివర్యులను అభినందిస్తున్నాను. పంటలు ఎండిపోతున్నాయి అని రైతుల దగ్గర నుంచి ఎలాంటి ఫిర్యాదులు లేవు. తెలంగాణ వచ్చిన తరువాత ప్రభుత్వం తీసుకుంటున్న చర్యల వలన రైతులు ఎంతో సంతోషంగా ఉన్నారు. మన ప్రభుత్వం వచ్చిన తరువాత కొత్తగా ఎన్ని సబ్‌స్టేషన్ల నిర్మాణానికి అనుమతి ఇవ్వడం జరిగింది, రోలింగ్ స్టాక్ జిల్లాకు ఎంత కేటాయిస్తున్నాము, అదే విధంగా రైతాంగానికి లోవోల్టేజి లేకుండా, 33/11 గాని 133/33గాని సబ్‌స్టేషన్లు ఎన్ని నిర్మాణంలో ఉన్నాయో తెలియజేయవలసిందిగా మంత్రిగారిని మీ ద్వారా కోరుతున్నాను.

శ్రీ జి. జగదీష్ రెడ్డి: అధ్యక్షా, ట్రాన్స్‌ఫార్మర్ల రిపేర్లకి సంబంధించిన షెడ్లు 186 ఉన్నాయి. రోలింగ్ స్టాక్ విషయానికి వస్తే, ఆ పరిధిలో ఉన్న ట్రాన్స్‌ఫార్మర్ల సంఖ్యని బట్టి 4 శాతం తప్పకుండా మెయిన్‌టెయిన్ చేయడం జరుగుతుంది. అదే విధంగా రిపేరుకి వచ్చిన ట్రాన్స్‌ఫార్మర్లను పట్టణ ప్రాంతాలలోనైతే 6 గంటలు, గ్రామీణ ప్రాంతాలలో 24 గంటలలోపు రిప్లేస్ చెయ్యాలని చెప్పి ఆదేశాలు ఇవ్వడం జరిగింది. గతంలో రెండు డిస్కంల పరిధిలో సంవత్సరానికి 50,000 కనెక్షన్లు ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నప్పటికి కూడా, 2012-13లో 69,000 కనెక్షన్లు ఇవ్వడం జరిగింది. 2013-14లో 65,000 ఇచ్చినారు. మన ప్రభుత్వం వచ్చిన తరువాత ఇప్పటివరకు 2,58,198 వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లను ఇవ్వడం జరిగింది.

గతంలో ఒక వ్యవసాయ విద్యుత్ కనెక్షన్‌కు డిస్కం నుండి రూ.50,000 ఖర్చు పెట్టేవారు. మిగిలిన డబ్బు ORC అంటే Outright contribution క్రింద రైతులు చెల్లించవలసి వచ్చేది. దీని వలన రైతుల మీద భారం పడి, వారు కట్టవలసిన కాంట్రిబ్యూషన్ ఆలస్యంగా కట్టడం వల్ల, దానిని రూ.70,000 కి పెంచి, రైతుల కంట్రిబ్యూషన్‌ను తగ్గించి, కనెక్షన్ల మంజూరీలో స్పీడ్ పెంచి, సంవత్సరానికి లక్ష కనెక్షన్లు ఇస్తున్నాము. ఈ సంవత్సరం ఇప్పటికే దాదాపు 62,000 కనెక్షన్లు ఇవ్వడం జరిగింది. పెండింగ్‌లో ఉన్న 69,000 కనెక్షన్లను మే నెలాఖరుకి పూర్తిచేస్తామని మనవి చేస్తున్నాను. ఆ తరువాత పెండింగ్ అప్లికేషన్లే ఉండవు. ఆ తరువాత వచ్చే అప్లికేషన్లు రోజులు, వారాల లోపల క్లియర్ చేయడం జరుగుతుంది.

శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్: (శాసనసభ నియోజకవర్గం) అధ్యక్షా, 69,000 విద్యుత్ కనెక్షన్లను మార్చి లేదా మే నాటికి ఇస్తామని మంత్రిగారు చెప్పారు, సంతోషం. కాని డిపార్టుమెంట్ స్తంబాల విషయంలో చాలా ఎక్కువగా ఎస్టిమేషన్ వేస్తున్నారు. ఉదాహరణకు నా పొలం విషయానికే వస్తే, మూడు స్తంబాలు వేయడానికి రూ.39,000 డి.డి. కట్టమని చెప్పారు. అడ్డగోలుగా వాళ్లు ఎస్టిమేషన్ వేస్తున్నారు. వ్యవసాయానికి ఉచితంగా స్తంబాలు వేయాలి కదా? మీకు తెలుసు "రాజీవ్ గాంధీ విద్యుత్ యోజన" పథకం క్రింద ఆ నాడు నేను రూ.85,000 కేంద్ర ప్రభుత్వం నుండి ఫ్రీ ఫండ్, గ్రాంటు క్రింద తీసుకువచ్చాను. రైతులకు ఎన్ని స్తంబాలు కావాలంటే అన్ని ఫ్రీగా ఇచ్చాము. ఇంటర్‌మీడియట్ పోల్స్ వేశాము. లూజ్ కనెక్షను ఉన్నచోట ఫ్రీగా పోల్ వేశాము. అలాంటి పథకాల గురించి ప్రభుత్వం దగ్గర ఆలోచన ఏమైనా ఉందా? పోల్స్ ఫ్రీగా ఇచ్చే విషయం గురించి డిపార్టుమెంటులో రెవ్యూ చేయాలని మీద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

ట్రాన్స్‌ఫార్మర్లు కాలిపోయినప్పుడు 24 గంటల్లో రిపేరు చేస్తామని మంత్రి గారు చెప్పారు. కాని వాస్తవంలో ఇబ్బందులు ఉన్నాయి. రిపేరు చేసే వ్యక్తి లీవులో ఉంటాడు, లేదా రిపేరు కోసం పెట్టిన వాహనం రిపేరులో ఉంటుంది, లేదా డ్రైవరు ఉండడు. స్థానికంగా సమస్యలు అందరికీ ఉంటాయి. దానికి ఎవరేం చేయలేరు. మనం ఆదేశాలు ఇస్తాము కాని, అక్కడ మాత్రం పనులు కావు. అందుగురించే అప్పుడు మేము ఏమి చేశామంటే – నా నియోజక వర్గం మాచారెడ్డి మండలంలో HDVS అంటే High Voltage Distribution Systemలో 25కె.వి. ట్రాన్స్‌ఫార్మర్లు పెట్టడం వలన దొంగ కనెక్షన్లు లేకుండా, లిమిటెడ్‌గా ఉంటాయి. మూడు, నాలుగు మాత్రమే ఉంటాయి. ఎవరూ కూడా అక్రమంగా కనెక్షన్ పెట్టుకోవడానికి వీలుండదు. ఇవి కాలిపోవు కూడా. అలాంటి వాటిని వీరు ఎన్ని ఏర్పాటుచేశారు? నా మాచారెడ్డి మండలానికి రూ.34 కోట్లు ఇచ్చాము. అలాగే పులివెందుల నియోజక వర్గాన్ని కూడా మోడల్‌గా తీసుకున్నాము. కాబట్టి ఈ ప్రభుత్వం కూడా ఇలాంటి పథకాన్ని అన్ని మండలాల్లో ఏర్పాటుచేస్తే మోటర్లు కాలిపోవడం గాని, లోఓల్టేజిగాని ఉండదు. ఒక మంచి వ్యవస్థ తయారవుతుంది. కాబట్టి కేంద్ర ప్రభుత్వం నుండి గ్రాంట్ తీసుకుని, ఈ కార్యక్రమం చేస్తే, ఒక పర్మనెంట్ సొల్యూషన్ వస్తుందని నా అభిప్రాయం.

శ్రీ జి.జగదీష్‌రెడ్డి: అధ్యక్షా, గౌరవ ఎల్ఓపిగారు చెప్పినట్లు Outright contribution ఇప్పుడు పూర్తిగా తగ్గించాము. రైతుల నుండి కంట్రిబ్యూషన్ వసూలుచేయడం లేదు. మొత్తం రూ.70,000

ఖర్చుని డిస్కం నుండే పెడుతున్నాము. గతంలో రూ.50,000 ఉండేది. రైతులకు మూడు పోల్స్ మాత్రమే ఇచ్చి, మీకు ఇంతకంటే ఎక్కువ రావు, మిగతా ఎన్ని పోల్స్ అవసరమైనా మీరే ఖర్చు పెట్టుకోవాలని చెప్పి, వారి మీదనే భారం మోపేవారు. ఇప్పుడు ఆ మొత్తాన్ని రూ.70,000 చేసి, ఇప్పటికే 64,000 కనెక్షన్లు ఇవ్వడం జరిగింది. ఈ విషయంలో మాకు ఎక్కడ నుంచి కూడా ఫిర్యాదులు రాలేదు. గౌరవ ఎల్ఓపిగారికి వ్యక్తిగతంగా సమస్య ఎదురైందంటున్నారు కాబట్టి ఆ సమస్యను కూడా వెంటనే పరిష్కరిస్తామని మీ ద్వారా తెలియజేస్తున్నాను.

HDVS గురించి వారు చెప్పారు. అయితే ప్రస్తుతం మన రాష్ట్రంలో ఎక్కడా కూడా లో ఓల్టేజిగాని, మరొక సమస్య గానీ లేదు. ప్రస్తుతం దొంగ కనెక్షన్లు కూడా ఆగిపోయాయి. ఇప్పుడు అనుకున్న పద్ధతిలో ట్రాన్స్‌ఫార్మర్లు, సబ్‌స్టేషన్లు ఇవ్వడం వలన అక్రమ కనెక్షన్ల సమస్య లేదు. HDVS క్రింద 4.22 కనెక్షన్లు ఇవ్వడం జరిగింది. సబ్‌స్టేషన్లు కూడా 33/11కెవి. 434 ఇవ్వడం జరిగింది. దాని ద్వారా లో ఓల్టేజి సమస్యను అధిగమించడం జరిగింది. ఎక్కడైనా చిన్నచిన్న ఇబ్బందులు ఉంటే, వాటిని మా దృష్టికి తీసుకువస్తే, చర్యలు తీసుకుంటామని మీ ద్వారా తెలియజేస్తున్నాను.

శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్: అధ్యక్షా, 33/11 కెవి సబ్‌స్టేషన్ల విషయంలో గౌరవ ముఖ్యమంత్రిగారు సదాశివ నగర్‌లో మిషన్ కాకతీయ ఇనాగ్యురేషన్ సందర్భంగా 11 సబ్‌స్టేషన్లకు శాంక్షన్ ఇవ్వడం జరిగింది. పేపర్లలో కూడా ఈ విషయం వచ్చింది. అందుకు మేము కూడా హర్షం ప్రకటించాము. కాని ఇప్పటికి పనులు మూడు సబ్ స్టేషన్ల కంటే ఎక్కువ కాలేదు. ఇంకో రెండు చోట్ల పనులు ప్రోగ్రెస్‌లో ఉన్నాయి. గౌరవ ముఖ్యమంత్రిగారు చేసిన వాగ్దానం రెండు సంవత్సరాలు గడిచినా ఎక్కడ గొంగళి అక్కడే అన్నట్లు ఉంది. ముఖ్యమంత్రిగారి వాగ్దానమే ఇలా ఉంటే, వేరే వాళ్ల వాగ్దానాల పరిస్థితి ఏమిటి? మంచి ఉద్దేశంతోనే ముఖ్యమంత్రిగారు ప్రకటించి ఉండొచ్చు. దానికి నేను తప్పుపట్టడం లేదు. కొన్ని చోట్ల ల్యాండ్ దొరకడం లేదంటున్నారు. కొన్ని చోట్ల కోర్టు సమస్యలు వచ్చాయంటున్నారు. కాబట్టి ప్రత్యామ్నాయంగా ఏదో ఒక పద్ధతిలో పూర్తి చేయాలిగాని, రెండు సంవత్సరాలు గడిచినా ముఖ్యమంత్రిగారి వాగ్దానం అమలు కాకపోతే, ప్రజల్లోకి ఏమి సంకేతాలు పోతాయి? ఒకసారి మీరే ఆలోచన చేసుకోండి.

శ్రీ జి. జగదీష్‌రెడ్డి : అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు అక్కడికి వెళ్లినప్పుడు ఆ హామీ ఇచ్చిన మాట వాస్తవం. వాటికివెంటనే శాంక్షన్ ఇచ్చి, టెండర్లు కూడా పిలిచాము. ఒకటి, రెండు చోట్ల భూ సేకరణలో సమస్యలు ఎదురైన మాట కూడా వాస్తవమే. అక్కడ ప్రస్తుతమైతే ఎటువంటి లో ఓల్టేజి సమస్య లేదు. భవిష్యతుని దృష్టిలో పెట్టుకుని, స్థానిక ఎమ్మెల్యేగారు అడిగిన దానికి ముఖ్యమంత్రిగారు స్పందించి, వారు ఆ హామీని ఇవ్వడం జరిగింది. అయితే ఇప్పటికే మేము అమర్చిన ఐదు ట్రాన్స్‌ఫార్మర్లతోనే సమస్య దాదాపు పరిష్కారం అయింది. ఇంకా 1,2 ట్రాన్స్‌ఫార్మర్ల అవసరం ఉంది. త్వరలోనే వాటిని కూడా ఏర్పాటు చేస్తాము.అయితే టెండర్లు పిలిచినా కూడా కాంట్రాక్టర్లు ముందుకు రాకపోవడం వల్ల కొంత ఇబ్బంది జరిగింది. ఆ తరువాత స్థానిక శాసన సభ్యులు ఆ కాంట్రాక్టర్లతో మాట్లాడి, పనులు ప్రారంభించడం జరిగింది. ఇప్పుడు ఎల్లారెడ్డి నియోజకవర్గంలో ఎక్కడా కూడా లోఓల్టేజి సమస్య లేకుండా, పరిష్కారం చేసినాము.

## పటాన్‌చెరు మరియు బిహెచ్ఇఎల్ మధ్యగల జాతీయ రహదారి సుందరీకరణ

ప్రశ్న నెం. 1383(42)

శ్రీ వి. భూపాల్ రెడ్డి, ఎం.ఎల్.సి.:- గౌరవనీయులైన రోడ్లు, భవనాల శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

(అ) మెదక్ జిల్లాలోని బిహెచ్ఇఎల్, పటాన్‌చెరు మధ్యగల జాతీయ రహదారి పై వర్షాకాలంలో నీరు నిలిచి ఉంటున్నందున మోటారు వాహనదారులు అసౌకర్యానికి గురౌతున్న విషయం వాస్తవమేనా?

(ఆ) అయితే, సమీపంలో గల సైడ్ బీమ్‌ల నుండి డ్రెయిన్/ వర్షపు నీటిని జాతీయ రహదారిపైకి రాకుండా చేయడానికి తీసుకుంటున్న చర్యల వివరాలు ఏమిటి?

(ఇ) బిహెచ్ఇఎల్, పటాన్‌చెరు మధ్య గల జాతీయ రహదారుల సుందరీకరణ కోసం తీసుకుంటున్న చర్యల వివరాలు ఏమిటి ?

గౌరవనీయులైన రోడ్లు, భవనాల శాఖ మంత్రి (శ్రీ తుమ్మల నాగేశ్వర రావు):- (అ) అవునండీ. భారీ వర్షాలలో మాత్రమే.

(ఆ) అడ్డంకులను తాత్కాలికంగా తొలగించడమయినది. నీరు నిలిచిపోవడాన్ని పరిష్కరించడం వల్ల, ప్రస్తుతం నీరు సజావుగా ప్రవహిస్తున్నది. శాశ్వత చర్యగా, దిగువ ప్రవాహం వైపుకి మిగులు నీటిని పంపడానికి బాక్స్ కల్వర్టును నిర్మించాలని ప్రతిపాదించడమయింది.

(ఇ) ఫుట్‌పాత్‌లు, టేబుల్ డ్రెయిన్ నిర్మాణం, ఓఆర్ఆర్ నుండి మియాపూర్ వరకు సెంట్రల్ మీడియన్ పెంపుదలను మంత్రిత్వ శాఖ పరిశీలన కోసం భవిష్యత్తులో ప్రతిపాదించడమవుతుంది.

శ్రీ వి. భూపాల్‌రెడ్డి: (స్థానిక సంస్థలు-హైదరాబాద్) అధ్యక్షా, మీ ద్వారా గౌ.మంత్రిగారి దృష్టికి తీసుకువచ్చే విషయం ఏమిటంటే ప్రతి సంవత్సరము సెప్టెంబర్, అక్టోబర్ నెలల్లో ఈ సమస్య ఎదురవుతూనే ఉంటుంది. దాని వల్ల ఇంచుమించు 3,4 కిలోమీటర్ల వరకు ట్రాఫిక్ నిలిచిపోతుంది. ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నారు. మంత్రిగారు ఒకసారి వేరే కార్యక్రమం కొరకు పఠాన్‌చెరుకి వచ్చినప్పుడు మేము చూపించడం కూడా జరిగింది. గౌరవ మంత్రివర్యులు శ్రీ టి.హరీష్‌రావు గారు కూడా ఒకసారి అక్కడికి వచ్చి, చూడటం జరిగింది. రామచంద్రాపురం అనేది నేను పుట్టిన ఊరు. ప్రజలు నన్ను ప్రశ్నిస్తున్నారు. ప్రమాదాలు కూడా ఎక్కువగా జరుగుతున్నాయి. కాబట్టి నేను కోరేది ఏమిటంటే రోడ్ల మీద ఏర్పడిన గుంతలను ముందుగా సరిచేస్తే బాగుంటుంది.

శ్రీ తుమ్మల నాగేశ్వర రావు: అధ్యక్షా, సభ్యులు చెప్పింది వాస్తవం. నేను కూడా దానిని పరిశీలించడం జరిగింది. ఇది ఎన్.హెచ్.9 క్రిందకు వస్తుంది. జాతీయ రహదారుల అభివృద్ధి క్రింద వస్తుంది. కేంద్ర ప్రభుత్వ ఆధీనంలోకి వస్తుంది. అయినా సరే, ప్రజల ఇబ్బందిని దృష్టిలో పెట్టుకుని కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి, ఈ పనుల కొరకు రూ.48 కోట్ల మేరకు టెండర్లను పిలవడం జరిగింది. శాశ్వత ప్రాతిపదికన ఈ రహదారిని ఎనిమిది లేన్ల రహదారిగా మార్చడానికి కేంద్రానికి ప్రతిపాదనలు పంపాము. శాంక్షన్ లభించిన పనులను రెండు, మూడు రోజుల్లోనే మొదలుపెట్టి, ప్రజల అసౌకర్యాన్ని తొలగించడం జరుగుతుందని మనవి చేస్తున్నాను.

## నూతన స్థాయోన్నత పురపాలక సంఘాల్లో మౌలిక సదుపాయాలు

ప్రశ్న నెం.1388 (43)

శ్రీ వి. భూపాల్‌రెడ్డి, ఎం.ఎల్.సి.:- గౌరవనీయులైన మున్సిపల్ పరిపాలన మరియు పట్టణాభివృద్ధి శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

(అ) రాష్ట్రంలోని అనేక పెద్ద గ్రామ పంచాయతీలను నగర పంచాయతీలు, మున్సిపాలిటీలుగా స్థాయిని పెంచిన విషయం వాస్తవమేనా?

(ఆ) అయితే, వాటికి సమకూర్చిన కనీస సౌకర్యాల వివరాలు ఏమిటి;

(ఇ) లేనట్లయితే, దానికి గల కారణాలేమిటి, వీటిని ఎప్పటిలోగా సమకూర్చడమవుతుంది?

జిహెచ్ఎంసిలోని కొత్తగా ఏర్పడిన వార్డులలో సిబ్బంది నియామకానికి తీసుకుంటున్న చర్యల వివరాలు ఏమిటి?

గౌ. మున్సిపల్ పరిపాలన మరియు పట్టణాభివృద్ధి శాఖ మంత్రి (శ్రీ కె. తారక రామారావు):- (అ) అవునండీ. 2016 సంవత్సరంలో ఐదు పెద్ద గ్రామ పంచాయతీలు అనగా జల్‌పల్లి, జిల్లెల్లగూడ, పీర్జాదిగూడ, బోడుప్పల్, మీర్‌పేటలను మున్సిపాలిటీలుగా స్థాయిని పెంచడమయింది.

(ఆ) అభివృద్ధి కార్యకలాపాలను చేపట్టడానికి కొత్తగా ఏర్పాటుచేసిన యుఎల్‌బిలకు క్రింది గ్రాంటులను విడుదల చేయడమైనది.

ఎస్ఎఫ్‌సి గ్రాంటు - రూ.90.60 లక్షలు.

ప్రణాళిక గ్రాంటు - రూ.232.10 లక్షలు.

మొత్తం - రూ.322.70 లక్షలు.

(ఇ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

(ఈ) టిఎస్‌పిఎస్‌సి ద్వారా జిహెచ్ఎంసి లోని పదవులను భర్తీ చేసే ప్రతిపాదనను ప్రభుత్వం చురుకుగా పరిశీలిస్తున్నది.

10.20 ఉ. శ్రీ వి. భూపాల్‌రెడ్డి: (పట్టభద్రుల నియోజకవర్గం-మహబూబ్‌నగర్, రంగారెడ్డి మరియు హైదరాబాద్) అధ్యక్షా, ఈ మేజర్ పంచాయతీలను, నగర పంచాయతీలను మున్సిపాలిటీలుగా అప్‌గ్రేడ్ చేసేటప్పుడే ఒక పని చేయవలసివుండె. ఇప్పటికి కూడా అది జరగలేదు. టౌన్ ప్లానర్స్‌ని నియమించలేదు. అదొక పెద్ద సమస్యగా ఉందన్నది నా అభిప్రాయం. టౌన్ ప్లానర్స్ లేకుండా మున్సిపాలిటీలలో పనులు జరగడం లేదు. ప్రతి మున్సిపాలిటీలో తప్పకుండా ఒక టౌన్ ప్లానర్‌ను నియమించాలి. రోడ్లు డెవలప్ చేయడానికి, డ్రెయిన్లు నిర్మించడానికి ప్లానర్స్ కావాలి. అలాగే ఎలక్ట్రిసిటీకి సంబంధించి కూడా ఒక ఎ.ఇ. ఉండాలి. లేకపోతే ఒక డి.ఇ.ని పెట్టి ఆ బాధ్యతలను అప్పజెబితే బాగుంటుంది. పనుల వ్యయాన్ని అంచనా వేయడానికి వీలవుతుంది మున్సిపాలిటీలకు నిధులు ఇచ్చామని అంటున్నారు, నేను రెండు, మూడుసార్లు విజిట్ చేశాను, ఒక్క రూపాయి కూడా రాలేదు, ఆర్థికంగా ఇబ్బంది ఉందని అధికారులు చెప్పారు. ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పోరేషన్ నుంచి నిధులిస్తే కొన్ని అభివృద్ధి పనులు టేకప్ చేసే అవకాశం ఉందని చెప్పారు. అది కల్పించినా బాగుంటుందనే మాట వారు చెప్పారు. ఆవిషయాన్ని మీద్వారా గౌరవ మంత్రిగారి దృష్టికి తీసుకొస్తున్నాను.

శ్రీ యన్. రామచంద్రరావు: (పట్టభద్రుల నియోజకవర్గం-మహబూబ్‌నగర్, రంగారెడ్డి, హైదరాబాద్)అధ్యక్షా, కొత్తగా మున్సిపాలిటీలు, నగర పంచాయతీలు ఏర్పడిన తర్వాత వాటి చుట్టుప్రక్కల రియల్ ఎస్టేట్ బాగా పెరిగింది. ఆ ప్రాంతంలో

హౌసింగ్‌కి సంబంధించిన లే అవుట్స్‌లో లంగ్ స్పేస్, వైడ్ రోడ్లు ఉండేలా చర్యలు తీసుకుంటే బాగుంటుంది. మనం చూస్తున్నాం, పాత పట్టణాలు, నగరాలు చాలా కంజెస్టెట్‌గా ఉన్నాయి. ఎగ్జిస్టింగ్ మున్సిపాలిటీలలో బిల్లులు పెండింగులో ఉన్నాయి. నారాయణపేట మున్సిపాలిటీలో రెండు కోట్ల రూపాయల వాటర్ బిల్లు పెండింగు ఉంది. ఆ మున్సిపాలిటీ ఛైర్మన్ చాలాసార్లు డిపార్టుమెంటును రిక్వెస్టు చేయడం జరిగింది. ఇంతవరకు ఆ బిల్లులు క్లియర్ కాలేదనే విషయాన్ని మంత్రిగారి దృష్టికి తీసుకొస్తున్నాను.

శ్రీ కె. తారక రామారావు: అధ్యక్షా, గౌరవ సభ్యులు టౌన్‌ప్లానింగ్ ఆఫీసర్స్, ఎ.ఇ. ల నియామకం గురించి అడిగారు. ఇంతకు ముందు తమరి ద్వారా నివేదించినట్లుగా దాదాపుగా 533 కొత్త పోస్టుల భర్తీకి చర్యలు తీసుకుంటున్నాం. అందులో టౌన్ ప్లానింగ్ డిపార్టుమెంటుకి సంబంధించి 238 పోస్టులున్నాయి. శానిటరీ ఇన్‌స్పెక్టర్స్ –29, హెల్త్ అసిస్టెంట్స్–14, జూనియర్ అసిస్టెంట్స్–102, బిల్లు కలెక్టర్లు–124, ఫుడ్ ఇన్‌స్పెక్టర్లు–26 పోస్టులు .. ఈ మొత్తం పోస్టులను తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా భర్తీ చేయబోతున్నాం. దీనికి అదనంగా 250 పోస్టులున్నాయి. అందులో 18 ఎ.ఇ. పోస్టులు, టౌన్‌ప్లానింగ్‌లో గానీ ఇతరత్రా భర్తీ చేయబోతున్నాం. కొత్తగా అప్‌గ్రేడ్ చేసిన మున్సిపాలిటీలలో పూర్తి స్థాయిలో న్యాయం జరిగేలా, విడుదల చేసిన నిధులు సక్రమంగా ఖర్చు చేసేలా చూసుకుంటాం.

గౌరవ సభ్యులు రామచంద్రరావుగారు నారాయణపేట మున్సిపాలిటీ వాటర్ బిల్లు విషయాన్ని లేవనెత్తారు. చాలా చోట్ల ఈ వాటర్ బిల్లులను యుయల్‌బి/మున్సిపాలిటీలు కట్టకపోవడం వల్ల బకాయిలున్న మాట వాస్తవమే. ఒక్క నారాయణపేటనే కాదు, సంగారెడ్డి, మరికొన్ని చోట్ల కూడా పెండింగులో ఉన్నాయి. యుయల్‌బి లకు మేము విడుదల చేసే మొత్తంలోంచి కొంత కట్టాలని, తాము స్వయంసమృద్ధి సాధించే దిశగా ప్రయాణం ప్రారంభించాలని ఇప్పటికే పలుమార్లు సూచించడం జరిగింది. సంబంధిత కమిషనర్లతో, ఛైర్మన్లతో తప్పకుండా మాట్లాడుతాం.

శ్రీ వి. భూపాల్ రెడ్డి: అధ్యక్షా, 14వ ఆర్థిక సంఘం నుంచి వచ్చే నిధుల్లో కొంత మొత్తాన్ని రాష్ట్ర ప్రభుత్వం మున్సిపాలిటీలకు మళ్లించినట్లయితే కొన్ని పనులు చేపట్టడానికి అవకాశం ఉంటుంది. ఏమాత్రం పనులు జరగడం లేదనే అభిప్రాయం వాళ్లలో ఉంది కాబట్టి ఏమైనా అవకాశం ఉంటే ఆదిశలో ఆలోచన చేయాలని మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్ : అధ్యక్షా, గతంలో ఇదే సభలో చర్చల ద్వారా కూడా చెప్పినాము. కేంద్ర ప్రభుత్వం 13, 14వ ఫైనాన్స్ కమీషన్‌లో ఇచ్చిన డబ్బులు వాళ్ళ అనుమతి లేకుండానే ప్రభుత్వం విద్యుత్తు బిలుల్లకు చెల్లిస్తున్నారు. దాంట్లో గ్రామ పంచాయితీలకైతే మేగ్జిమం డబ్బులు వెళ్ళిపోతున్నాయి. కేంద్ర ప్రభుత్వం అభివృద్ధి చేసుకోమని ఇచ్చిన డబ్బు లతో మనం విద్యుత్ ఛార్జీలకు కట్టడం ఎంతవరకు సమంజసం. దాదాపు రెండున్నర సంవత్సరాల నుంచి వీధి దీపాల ఛార్జీలుకానీ, ఆర్.డబ్ల్యు.యస్‌కు సంబంధించిన నీటి, విద్యుత్ ఛార్జీలు కానీ పెండింగ్‌లో ఉన్నది వాస్తవం. ఆ డిపార్టుమెంట్ కూడా డబ్బులు కట్టింది వాస్తవం. కానీ దానికి మున్సిపాలిటీవారు స్వయంగా తామే రెవెన్యూ తీసుకొచ్చే ప్రయత్నం చేయాలి కానీ కేంద్ర ప్రభుత్వం పంపించిన డబ్బులను కేవలం విద్యుత్ ఛార్జీలకు కట్టేసి చేతులు దులుపుకున్నందువల్ల అభివృద్ధి మొత్తం కుంటుపడిపోయింది. ఆ విషయంలో ఆలోచన చేయండి.

శ్రీ కె. తారక రామారావు: అధ్యక్షా, ప్రతిపక్షనాయకులు చెప్పినట్లు నీటి, విద్యుత్ బిల్లుల బకాయిలు మున్సిపాలిటీ, గ్రామపంచాయితీలో కలిపి దాదాపు రూ.1000కోట్ల పైన ఉన్నాయి. వీటన్నింటి విషయంలో కూడా ప్రభుత్వ ఆలోచన ఒక్కటే. ఈరోజు మిషన్ భగీరథ ద్వారా నీటి సరఫరాను రాష్ట్ర ప్రభుత్వం చేస్తోంది. అదే రకంగా రహదార్లుకానీ, ఇతర పబ్లిక్ హెల్త్ డిపార్టుమెంట్‌కానీ లేదా గ్రామ పంచాయతీలో ఉండే పంచాయతీ డిపార్టుమెంట్ ద్వారా చాలా పెద్ద ఎత్తున కార్యక్రమాలు చేస్తున్నాం. ఈ క్రమంలో కేంద్ర ప్రభుత్వం నుండి వచ్చే 14వ ఫైనాన్స్ కమీషన్ నిధులేవైతే ఉన్నాయో వాటికి కేవలం ఫలానా దానికే ఖర్చుపెట్టాలనే నిబంధన ఏమీ లేదు. పాత బకాయిలు కట్టుకోవడానికి కూడా అందులో వెసులుబాటు ఉంది. నేను పంచాయతీరాజ్ మంత్రిగా ఉండగానే ఈ ఆదేశాలు నేనే ఇచ్చాను. తప్పకుండా గ్రామ పంచాయతీలు, మున్సిపాలిటీలు స్వయం సమృద్ధి దిశగా ముందుకు పోవాలనేదే ఈ రాష్ట్ర ప్రభుత్వ అభిమతం. నేను గతంలో పంచాయతీరాజ్ మంత్రిగా ఛార్జ్ తీసుకున్ననాడు మొదట కేవలం 40 శాతం మాత్రమే పన్ను వసూలు ఉండేది. దానిని దాదాపు 72 శాతానికి పెంచగలిగాను. తద్వారా ఎక్కడికక్కడ పట్టణ స్థానికసంస్థలు, గ్రామీణ స్థానికసంస్థలు స్వయం సమృద్ధిని సాధించాలనే ఆలోచనతో ముందుకు పోతున్నాం. అందులో తప్పు పట్టాల్సిందేమీ లేదు. ఎందుకంటే మున్సిపాలిటీలు కానీ, గ్రామ పంచాయతీలు కానీ వారంతట వారు స్వయం సమృద్ధిని సాధించాల్సిన అవసరముంది. రాష్ట్ర ప్రభుత్వ నిధులు, కేంద్ర ప్రభుత్వం ఇచ్చే నిధులు అన్నింటినీ సమీకృతం చేసి ప్రజల అభివృద్ధికి, సంక్షేమ కార్యక్రమాలకు వాటంతట వారు ముందుకు పోవడానికి ఆలోచించాల్సి ఉంటుంది. దానిలో తప్పు పట్టాల్సింది కూడా ఏమీ లేదని నేను గుర్తు చేస్తున్నాను.

(ఈ సందర్భంగా మరొక సప్లిమెంటరీకి అవకాశం ఇవ్వాలని ప్రతిపక్షనాయకులు శ్రీ మహ్మద్ అలీ షబ్బీర్ కోరారు)

మిస్టర్ ఛైర్మన్: సమయంలేదు. సప్లిమెంటరీ ఏదైనా ఒక్కటి అడగాలి కానీ మీరు కంటిన్యుయస్‌గా అడుగుతూ పోతుంటే ఎట్లా?

శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్ : గోదావరి కామారెడ్డి త్రాగునీటికి సంబంధించి ఒకమోడల్‌గా తీసుకుంటామని అన్నారు. చాలా థ్యాంక్స్. కానీ సమస్య ఏమంటే రూరల్ వాటర్ స్కీమ్ అండ్ అర్బన్ వాటర్ స్కీమ్ మధ్యలో పేచీపడి దాదాపు రెండు నుండి మూడు కోట్ల రూపాయల విద్యుత్ బిల్లు బకాయిలున్నాయి. ఆ మున్సిపాలిటీని అమ్మినా ఆ మూడు కోట్ల రూపాయలు రావు. దాదాపు ఆరు, ఏడు సంవత్సరాల నుంచి మూడు కోట్ల రూపాయల బకాయిలు ఉన్నాయని వాళ్ళు డిస్‌కనెక్ట్ చేస్తున్నారు. ఇప్పుడు ఆ పంచాయితీలు ఎట్లా కట్టాలి. మల్లన్నగుట్ట వరకు ఆర్.డబ్ల్యు.యస్ అంటున్నారు. మేమే ఇచ్చుకుంటామంటున్నారు. మల్లన్నగుట్ట నుంచి కామారెడ్డి పురపాలకసంఘానికి ఇచ్చే నీటి లిఫ్టింగ్‌కు ఆర్.డబ్ల్యు.యస్ స్కీముకు పురపాలక సంఘం దగ్గర ప్రొవిజన్ లేదని అంటున్నారు. రేపు మిషన్ భగీరథలో మీకు ఇబ్బందులు రాబోతున్నాయి. ఇది కేసు స్టడీ. మీరు వద్దనుకుంటే మీ దురదృష్టం. నేను ఒక కేసు స్టడీ చెప్తున్నాను.

శ్రీ కె. తారక రామారావు: వారు అడిగింది వాస్తవమే. ఇప్పుడు రాష్ట్ర ప్రభుత్వం ఏదైతే మిషన్ భగీరథ కార్యక్రమం తీసుకుందో అందులో చాలా స్పష్టంగా చెప్పాము. ఈ ప్రశ్నకు సంబంధం లేకపోయినప్పటికీ వారికి సమాధానం ఇస్తున్నాను. ఈరోజు మున్సిపాలిటీలకు ఏదైతే బల్క్ సప్లై ఆర్.డబ్ల్యు.యస్ ద్వారా చేస్తోందో ఆ బల్క్ సప్లైకి ఎంత పరిమాణంలో అయితే సప్లై చేస్తామో దానికి ఆర్.డబ్ల్యు.యస్ డిపార్టుమెంట్‌కు మున్సిపాలిటీలు డబ్బులు కట్టాల్సి ఉంటుంది. వారు ప్రత్యేకంగా కామారెడ్డి విషయం ప్రస్తావించారు. అదే రకమైన కేసు స్టడీస్, అదే రకమైన ఉదంతాలు రాష్ట్రంలో చాలా ఉన్నాయన్నారు. ఆ విషయంలో అవసరమైతే గౌరవ పంచాయతీరాజ్ మంత్రిగారు, నేను సమావేశమై ఒక పరిష్కారాన్ని తప్పకుండా తీసుకువస్తాము.

## రాష్ట్రంలో ఉపరితల ఓడరేవుల (డ్రై పోర్టులు) నిర్మాణం

ప్రశ్న నెం.1564(44)

శ్రీ ఎం.ఎస్. ప్రభాకర్ రావు, ఎం.ఎల్.సి.:– గౌరవనీయులైన పరిశ్రమలు, వాణిజ్య శాఖాగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

(అ)రాష్ట్రంలో డ్రైపోర్ట్‌లను నిర్మించాలని ఉద్దేశించడమయిందా?

(ఆ) అయితే, ఆ వివరాలేమిటి?

(ఇ) ఈ విషయంలో తీసుకుంటున్న చర్యలేమిటి?

గౌరవనీయులైన పరిశ్రమలు, వాణిజ్య శాఖ మంత్రి (శ్రీ కె. తారక రామారావు):– (అ) అవునండీ.

(ఆ) రాష్ట్రం చుట్టూర భూమి ఉన్నందున పోర్ట్ ఆధారిత పరిశ్రమలను ప్రోత్సహించేందుకు వీలుగా డ్రై పోర్ట్ అవసరమవుతుంది. తదనుసారంగా రాష్ట్రంలో డ్రై పోర్టు(ల) ఏర్పాటు కోసం సాంకేతిక ఆర్థిక సాధ్యాసాధ్యతల నివేదికను రూపొందించడం కోసం మెస్సర్స్ ఎర్న్ స్ట్ & యంగ్ కన్సల్టెంట్‌లను ప్రభుత్వం నియోగించింది.

డ్రై పోర్ట్‌పై ఆధారపడే పరిశ్రమలు / రంగాల ఉనికి, పోర్ట్ నుండి రహదారులు, రైల్వేలకు సామీప్యత, పోర్ట్ నుండి దూరం వంటి అంశాలపై సైట్ ఎంపిక ఆధారపడి ఉంటుంది. 1000 నుండి 2000 ఎకరాల భూభాగం అవసరత మరో కీలక అంశం. ఈ అంశాలను పరిగణనలోనికి తీసుకుంటూ, హైదరాబాదుకు తూర్పున/ ఆగ్నేయానికి ఒక డ్రై పోర్ట్, హైదరాబాద్‌కి పడమర దిశన మరో డ్రై పోర్ట్‌ని కన్సల్టెంట్స్ సూచించారు.

(ఇ) తగిన భూభాగాలను గుర్తించడమవుతున్నది. 2017–18లో ప్రాజెక్టును చేపట్టడమవుతుంది.

SRI M.S.PRABHAKAR RAO : (Local Bodies) Thank you Sir. After the introduction of TS IPASS, several major industries all over the globe have shown interest in Telangana State and obviously when industries are come up, imports and exports చాలా ఎక్కువగా పెరుగుతాయి. Unfortunately, మనకి మెరైన్ పోర్టు లేదు కాబట్టి we need to totally depend on dry ports. మొన్న ఒక ప్రకటన వచ్చింది. ఆల్‌రెడీ ఈ డ్రై పోర్టులకి మేము ల్యాండ్స్ ఐడెంటిఫై చేశామనే ప్రకటన వచ్చింది. ముఖ్యంగా జహీరాబాదులో 825ఎకరాలు, భువనగిరిలో 450 ఎకరాలు, జడ్చర్లలో 319ఎకరాలు, దామరచర్లలో 3వేల ఎకరాలని ఒక ప్రకటన వచ్చింది. మంత్రిగారు ఇంతకు ముందు మాట్లాడుతూ – కన్సల్టెన్సీని పెట్టాం, ఇంకా ఆలోచన చేస్తున్నామని చెప్పారు, కానీ ఆల్‌రెడీ ల్యాండ్స్ ఐడెంటిఫై చేశామన్నారు. కాబట్టి ఈ విషయంపై క్లారిఫికేషన్ ఇవ్వాలని కోరుతున్నాను. ఈ డ్రై పోర్టులు ఏర్పాటు చేయడానికి ఎన్ని కోట్లు మనకి ఖర్చవుతుంది? ఈ ఖర్చంతా రాష్ట్ర ప్రభుత్వమే భరించాలా లేక సెంట్రల్ గవర్నమెంటు నుంచి ఫైనాన్షియల్ అసిస్టెన్స్

తీసుకుంటారా? ఇంత పెద్ద ఎత్తున ఖర్చు పెడితే మన రాష్ట్ర ప్రభుత్వానికి వచ్చే రెవెన్యూ ఎంత? ఈరోజు కొన్ని ప్రైవేటు పోర్టులున్నాయి. బ్యాక్కో అండ్ కంటెయినర్ కార్పోరేషన్ ఆఫ్ ఇండియా కలిసి ఒక పోర్టు ఏర్పాటు చేస్తున్నారు. గవర్నమెంటు పరంగా ఒక పోర్టు కూడా మన దగ్గర లేదు. కాబట్టి ఈ డ్రైపోర్టులకయ్యే ఇన్వెస్టుమెంటు ఎంత, సెంట్రల్ గవర్నమెంట్ అసిస్టెన్స్ ఎంత, పోర్టులు ఏర్పాటు చేసిన తర్వాత మనకు వచ్చే రెవెన్యూ ఎంతో చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ యస్. రామచంద్రరావు: Land locked States ఏవైతే వున్నాయో వాటికి ఈ డ్రైపోర్టుల అవసరం ఉంటుంది. గతంలో నేను నితిన్ గడ్కరీ గారిని కలిసినపుడు వాటర్‌వేస్, వాటర్ నావిగేషన్ గురించి మాట్లాడాను. డ్రైపోర్టును వాటర్ వేస్‌కి లింకప్ చేస్తే నేరుగా సముద్రంలోకి పోయి గూడ్స్‌ని తీసుకోవచ్చని అన్నారు. కాబట్టి ఈ వాటర్ వేస్ అండ్ వాటర్ ట్రాన్స్‌పోర్టేషన్ విషయంపై ప్రభుత్వానికి ఏమైనా ఆలోచన ఉందా?

శ్రీ కె. తారక రామారావు: అధ్యక్షా, గౌరవ సభ్యులు ప్రభాకర్‌రావు గారు చెప్పినట్లుగా ఇది చాలా ముఖ్యమైన సబ్జెక్టు. రవాణా మరియు అనుసంధానం, పరిశ్రమల కార్యకలాపాలకు సామీప్యత అంటే ఇండస్ట్రియల్ పార్కులకు దగ్గరగా ఉండడం, డ్రై పోర్టులను సమీపంలోని మారిటైమ్ పోర్టులకు అనుసంధానం చేయడం అన్నవి ఇందులో ప్రయారిటీ అంశాలుగా పెట్టుకున్నాం. మనం ఎవరినైతే కన్సల్టెన్సీగా పెట్టుకున్నామో వాళ్లు కొన్ని ప్రాంతాలను ప్రతిపాదించారు. ఈ ప్రాంతాలలో ఉంటే బాగుంటుందని ప్రతిపాదించారు. భువనగిరి, చిట్యాల మరియు చౌటుప్పల్ ను ప్రతిపాదించారు. ఎందుకంటే అది నేషనల్ హైవే-65కి దగ్గరగా ఉంటుంది, అది హైదరాబాదు-విజయవాడ రోడ్డు. ఒకవైపు హైదరాబాదుకి సమీపంగా ఉంటుంది, మరొక వైపు క్రిందకు కృష్ణపట్నం, బందరు పోర్టుకి సమీపంలో ఉండే అవకాశం ఉంది. రైల్వే హెడ్ కూడా ఉంటుంది, ముచ్చర్ల ఫార్మాసిటీ, పారిశ్రామికవాడలకి సమీపంగా ఉంటుందనే ఉద్దేశంతో దీన్ని ప్రతిపాదించారు. అలాగే జడ్చర్ల, షాద్‌నగర్ ప్రాంతాన్ని వారు గుర్తించారు. ఇది హైదరాబాదు – బెంగుళూరు పారిశ్రామిక కారిడార్లో ఇది పెట్టుకునే అవకాశం ఉందనే ఉద్దేశంతో ప్రతిపాదించారు. జహీరాబాదులో ఏదైతే మనకి నిమ్జ్ ఉందో ఆ ప్రాంతాన్ని ప్రతిపాదించారు. అక్కడ భవిష్యత్తులో హైదరాబాదు – ముంబై పారిశ్రామిక కారిడార్ వచ్చే అవకాశం ఉంటుంది కాబట్టి అది బాగుంటుందని ప్రతిపాదించారు. మిర్యాలగూడ, సూర్యాపేట, దామరచర్ల క్లస్టర్‌లో కూడా ఏర్పాటు చేయవచ్చు. అది హైదరాబాదు – గుంటూరు కారిడార్లో ఉంటుందని ప్రతిపాదించారు. మనం అంచనా వేస్తున్న స్థాయిలో దేశంలో చాలా తక్కువగా డ్రై పోర్టులున్నాయి. హర్యానాలో నంగల్‌చౌదరి ప్రాజెక్టును వెయ్యి ఎకరాలలో ఏర్పాటు చేస్తున్నారు. దేశంలోనే అది పెద్ద డ్రై పోర్టు కాబోతోంది. దానికి మించిన డ్రై పోర్టు మన దగ్గర రాబోతోంది కాబట్టి స్థల ఎంపికలో కొంత ఆలస్యమైనా తప్పు చేయకూడదనే ఉద్దేశంతో ముందుకు పోతున్నాం.

ప్రాజెక్టుకి సంబంధించి రకరకాల మార్గాలను అన్వేషిస్తున్నాం. కేంద్రం మనకి టెక్నికల్ కన్సల్టెన్సీ ఇస్తోంది, డిఫరెంట్ మోడల్స్‌ని ఎక్స్‌ప్లోర్ చేయమని కేంద్రం చెబుతోంది. నూరు శాతం గవర్నమెంటు ద్వారానే చేయడం ఒకటి, పబ్లిక్-ప్రైవేట్ పార్టనర్‌షిప్‌లో/జాయింట్ వెంచర్‌లో చేయడానికి కూడా ఆలోచిస్తున్నాం. ఎందుకంటే ఇంత భారీ పరిమాణంలో ఒకేసారి చేయాలంటే ఇబ్బంది కాబట్టి రకరకాల మార్గాలను అన్వేషిస్తున్నాం. రామచంద్రరావుగారు చెప్పినట్లు మల్టీ మోడల్ లాజిస్టిక్స్ అంటే మారిటైమ్ ద్వారా కావచ్చు, విమానాశ్రయానికి దగ్గరగా ఉండడం, రైల్వే లైనుకి, జాతీయ రహదారికి దగ్గరగా ఉండడం... వీటన్నింటిని దృష్టిలో పెట్టుకొని స్థలం ఎంపిక చేయాల్సి ఉంటుంది. అంతిమంగా రాష్ట్రానికి ఏవిధంగా లాభం కలిగితే ఆ రకంగా ముందుకుపోతాం.

కాస్ట్ వివరాలు అడిగారు గౌరవ సభ్యులు. మొదటి విడతలో రూ.1656కోట్లు అవుతుందని అంచనా. రెండో దశలో రూ.2034కోట్లు, మొత్తం కలిపి రూ.3690కోట్ల ఖర్చవుతుందని అంచనా. దీనికి గవర్నమెంట్ ఆఫ్ ఇండియా సహకారం తప్పకుండా కోరుతాం. అయితే వాళ్లని భాగస్వాములుగా ఉంచడం గానీ, లేకపోతే ఆర్థికంగా సపోర్టు చేయమని, గ్రాంటు రూపంలో ఇవ్వమని తప్పకుండా కోరుతాం. ఇది పబ్లిక్-ప్రైవేటు పార్టనర్‌షిప్‌లో చేయాలా, జాయింట్ వెంచర్‌లో చేయాలా లేకపోతే పూర్తిగా రాష్ట్ర ప్రభుత్వ నిధులతోటే చేయాలా అన్న విషయంపై తుది నిర్ణయం తీసుకోవలసివుంది. కానీ కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ గారిని నేను కలిసినా, ఆర్ అండ్ బి మినిస్టర్ గారు కలిసినా వారు చాలా పాజిటివ్‌గా స్పందించారు. వారి సహకారం కూడా తప్పకుండా తీసుకొని సాధ్యమైనంత మేరకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలోనే ముందుకు పోతామని తెలియజేస్తున్నాను.

మిస్టర్ ఛైర్మన్: క్వశ్చన్ నెం.1558 ను సభ్యుల కోరిక మేరకు వాయిదా వేయడమైంది.

### మహాత్మా జ్యోతిభా పూలే విదేశీ ఉపకారవేతన పథకం

ప్రశ్న నెం.1471 (46)

డా॥ ఆర్.భూపతి రెడ్డి, ఎం.ఎల్.సి.:- గౌరవనీయులైన ఉప ముఖ్యమంత్రి (విద్యా శాఖ) గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

(అ) రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలలో 2017-18 విద్యా సంవత్సరం నుండి ప్రీప్రైమరీ విద్యను ప్రవేశపెట్టే ప్రతిపాదన ఏదైనా ప్రభుత్వం వద్ద ఉందా?

(ఆ) ప్రస్తుత విద్యా సంవత్సరంలో ఎస్ఎంసి పర్యవేక్షణ క్రింద కొన్ని పాఠశాలల్లో ఇప్పటికే దీనిని ప్రవేశపెట్టిన విషయం వాస్తవమేనా?

(ఇ) అయితే, ఆ పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయడమవుతున్నదా?

(ఈ) లేనట్లయితే, అందుకు గల కారణాలు ఏమిటి?

గౌరవనీయులైన ఉప ముఖ్యమంత్రి (విద్యాశాఖ) (శ్రీ కడియం శ్రీహరి):- (అ)లేదండీ.

(ఆ) సంబంధిత పాఠశాల నిర్వహణ కమిటీలు, గ్రామ పంచాయతీలు, ఉపాధ్యాయుల తీర్మానాల ఆధారంగా 20-12-1988 తేదీ గల విద్యా (నియమావళి) శాఖ జి.ఓ.ఎం.ఎస్. నెం. 524 ప్రకారం సమర్థ అధికారి అయిన కరీంనగర్ డి.ఇ.ఓ. 2016-17 విద్యా సంవత్సరం నుండి మునుపటి కరీంనగర్ జిల్లాలోని 1403 ప్రభుత్వ / స్థానిక సంస్థల ప్రాథమిక పాఠశాలలో ప్రీ-ప్రైమరీ తరగతులను ప్రవేశపెట్టడానికి అనుమతులను ఇచ్చారు.

(ఇ) లేదండీ.

(ఈ) 1వ తరగతి నుండి మాత్రమే మధ్యాహ్న భోజన పథకాన్ని కేంద్ర ప్రభుత్వ మార్గదర్శకాలు అనుమతిస్తున్నది.

డా. ఆర్.భూపతిరెడ్డి (స్థానికసంస్థలు-నిజామాబాద్) అధ్యక్షా, గత సెషన్‌లో ఇదే సభలో మనం తీర్మానం చేశాం. చాలా మంది పిల్లలు ఇంగ్లీష్ మీడియంలో ప్రీప్రైమరీ అంటే నర్సరీ, యల్‌కెజి, యుకెజి క్లాసుల్లో చదువుకోవడానికి ప్రైవేటు స్కూల్స్‌కి వెళుతున్నారు, అక్కడ ఒకసారి జాయిన్ తర్వాత మళ్లీ వాళ్లు మన స్కూల్స్‌కి రావడం లేదు కాబట్టి ప్రభుత్వ పాఠశాలల్లో ప్రీప్రైమరీ క్లాసులు ప్రారంభించాలని కోరుతూ ఈ సభలో గతంలో తీర్మానం చేశాం. చాలా స్కూల్స్‌లో మేము కొంత వరకు ప్రమోట్ చేశాం. అయితే ఈవిధంగా ప్రమోట్ చేసిన స్కూల్స్‌కి - పిల్లల మధ్యాహ్న భోజనానికి సంబంధించిన అంగన్‌వాడీ సెంటర్లు దూరంగా ఉంటున్నాయి, ఇదొక సమస్యగా మారి డ్రాపవుట్స్ జరుగుతున్నాయి. దీని మీద ప్రభుత్వానికి ఏదైనా ఆలోచన ఉందా? చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ కడియం శ్రీహరి: అధ్యక్షా, అంగన్‌వాడీ సెంటర్లను ప్రాథమిక పాఠశాలల్లో నిర్వహిస్తే బాగుంటుందనే ఒక ఆలోచన తెలంగాణ ప్రభుత్వం చేస్తున్నది. దానికి సంబంధించిన సాధ్యాసాధ్యాలను కూడా పరిశీలిస్తున్నాం. అంగన్‌వాడీ సెంటర్లు ప్రాథమిక పాఠశాల ఆవరణలోనే ఉంటే ప్లే స్కూల్‌తోబాటు ప్రీ ప్రైమరీ క్లాసులు కండక్ట్ చేయడానికి వీలవుతుంది. అంగన్‌వాడీ సెంటర్లు ప్రాథమిక పాఠశాలల్లో ఉంటే తదుపరి హైయర్ క్లాసెస్‌కి అదే ప్రాథమిక పాఠశాలల్లో ఎన్‌రోల్ చేసుకోవడానికి అవకాశం ఉంటుందని మేము ఆలోచిస్తున్నాం. త్వరలోనే విద్యాశాఖ మరియు ఉమెన్ అండ్ చైల్డ్ డెవలప్‌మెంటు శాఖకి సంబంధించిన మంత్రులు, అధికారులు కూర్చొని సాధ్యాసాధ్యాలను పరిశీలిస్తాం. ప్రభుత్వం ఈ ప్రతిపాదన పట్ల సుముఖంగా ఉంది. కాకపోతే ప్రాక్టికల్‌గా వచ్చే ఇబ్బందులేమిటో అంచనా వేయవలసిన అవసరం ఉంది. రెండూ కూడా centrally sponsored schemes కాబట్టి ఏమైనా financial flow లో సమస్య ఉంటుందేమో ఆలోచించి తప్పకుండా వచ్చే 2017-18 విద్యా సంవత్సరం నుంచి, అన్నీ అనుకూలిస్తే ప్రాథమిక పాఠశాలల ఆవరణలోనే అంగన్‌వాడీ సెంటర్లను నిర్వహించే విధంగా, ఒక convergence తీసుకొచ్చే ప్రయత్నం చేస్తామని తమరి ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

10.40 ఉ.

### ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో ఖాళీల భర్తీ

ప్రశ్న నెం.1384 (49)

శ్రీ వి. భూపాల్ రెడ్డి, ఎం.ఎల్.సి.:- గౌరవనీయులైన ఉప ముఖ్యమంత్రి (విద్యా) గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

(అ) గత పది సంవత్సరాలుగా రాష్ట్రంలోని జూనియర్ కళాశాలలన్నింటిలో ప్రిన్సిపాళ్ళు మినహా ఇతర లెక్చరర్లు అందరూ కాంట్రాక్టు ప్రాతిపదికన పనిచేస్తున్న విషయం వాస్తవమేనా?

(ఆ) జూనియర్ కళాశాలలు, పాఠశాలల్లో వాచ్‌మెన్, స్కావెంజర్ పదవులను మంజూరు చేయలేదన్న విషయం కూడా వాస్తవమేనా?

(ఇ) అయితే, సదరు పదవులను పొరుగు సేవల ప్రాతిపదికన రిక్రూట్ చేసే ప్రతిపాదన ఏదైనా ఉందా?

గౌరవనీయులైన ఉప ముఖ్యమంత్రి (విద్యా శాఖ) (శ్రీ కడియం శ్రీహరి):- (అ)లేదండీ. రాష్ట్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో ప్రస్తుతం 1403 మంది రెగ్యులర్ జూనియర్

లెక్చరర్లు పనిచేస్తున్నారు. మిగిలిన ఖాళీలో 3687 మంది కాంట్రాక్టు ఫ్యాకల్టీ పనిచేస్తున్నారు.

(ఆ & ఇ) లేదండీ. ప్రస్తుతం ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో 77 వాచ్‌మెన్, స్కావెంజర్ల పదవులను మంజూరు చేయడమయింది. మిగిలిన 327 ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో సంచిత కళాశాల ప్రత్యేక ఫీజు నిధి నుండి నెలవారీ పారితోషికాన్ని చెల్లించడం ద్వారా వాచ్‌మెన్, స్కావెంజర్లను నియమించుకోవడానికి ప్రిన్సిపాళ్ళను అనుమతించడం జరిగింది. ప్రభుత్వ / స్థానిక సంస్థల పాఠశాలల్లో 800 నైట్ వాచ్‌మెన్ పదవులను, 72 స్కావెంజర్ పదవులను మంజూరు చేయడమయింది. మిగిలిన పాఠశాలల కోసం నమోదు ఆధారంగా, పాఠశాల విద్యాశాఖ డైరెక్టరు ద్వారా ఎస్ఎంసిలకు విడుదల చేసే నిధుల నుండి నెలవారీ గౌరవ వేతనంపై స్థానిక వ్యక్తి / వ్యక్తులను నియమించుకోవడానికి పాఠశాల నిర్వహణ కమిటీలను (ఎస్ఎంసిలు) అనుమతించడమయింది.

శ్రీ వి. భూపాల్ రెడ్డి : అధ్యక్షా, గౌరవ ఉప ముఖ్యమంత్రిగారిని మీ ద్వారా కోరేదేమిటంటే – మా ప్రాంతాలలో మేము సందర్శించిన పాఠశాలల గురించి తమకు తెలియజేయదలచుకున్నాను. అక్కడి కళాశాలల్లో కేవలం ప్రిన్సిపాల్ మాత్రమే రెగ్యులర్ ఎంప్లాయిగా ఉన్నారు. మిగిలిన ఉపాధ్యాయులు అందరూ ఔట్‌సోర్సింగ్‌లో పనిచేస్తున్నారు. అక్కడి వాళ్ళు చాలా రోజుల నుంచి పనిచేస్తున్నారు. నేను ఇంచుమించు రెండు రోజులకు ఒకసారన్నా ఆ పాఠశాలలకు వెడుతూ ఉంటాను. ఈ విషయాలన్నీ మన ఉప ముఖ్యమంత్రిగారికి కూడా తెలుసు. అక్కడి భవనాలను నేనే నిర్మించాను. ప్రస్తుతం అక్కడ ఉన్న గదులు సరిపోవడం లేదంటే, మొదటి అంతస్తును నిర్మించి, అక్కడ తరగతి గదులను కూడా ఏర్పాటు చేశాను. నేను ఆ కళాశాలకు వెళ్ళినప్పుడల్లా అక్కడి లెక్చరర్లు నన్ను కలుస్తూ ఉంటారు. వారందరూ కూడా తమను పర్మనెంట్ చేయడానికి ఏమైనా అవకాశాలున్నాయా అని తరచూ అడుగుతూ ఉంటారు. అందుకనే తమ ద్వారా నేను సభలో ఈ ప్రశ్నను వేయడం జరిగింది. మరొక విషయం ఏమిటంటే – ఆ కళాశాలలో స్కావెంజర్లు, నైట్ వాచ్‌మెన్ కూడా ఎవరూ లేరు. నేనే పంపిస్తున్నాను. గత సంవత్సరంలో ఆ కళాశాలకు దాదాపు 100 మంది విద్యార్థులకు సంబంధించిన అప్లికేషన్లు వస్తే వారికి ఇవ్వలేకపోయాము. అందులో కేవలం 360 మందికి మాత్రమే గ్రౌండ్‌ఫ్లోర్ సరిపోతుంది. మిగిలిన వారికి ఇవ్వలేమని చెప్పడం జరిగింది. ఇప్పుడు మొదటి అంతస్తు నిర్మించాము కనుక అందుకు సరిపడ ప్రభుత్వ లెక్చరర్లను నియమిస్తే బావుంటుందని తమ ద్వారా గౌరవ మంత్రిగారి దృష్టికి తీసుకువస్తున్నాను. అంతేగాకుండా, అక్కడ పని చేస్తున్న లెక్చరర్లను కూడా ప్రభుత్వ లెక్చరర్లుగా నియామకాలు చేస్తే వారందరూ సంతోషిస్తారు అధ్యక్షా. తమ ద్వారా ఇవన్నీ జరగాలని కోరుకుంటూ నేను మనస్ఫూర్తిగా మన ఉప ముఖ్యమంత్రిగారు చేస్తారని నమ్ముతున్నాను. ఎందుకంటే, నేను ఈ కళాశాల విషయం ఆయన దృష్టికి తీసుకువచ్చినప్పుడు వారు నాకు ఒక జీ.వో. ఇవ్వడం జరిగింది. నీ ఇష్టం ఉన్న పేరు చెపితే నేను జీవో ఇస్తాను. ఎందుకంటే, నాకు తెలిసి మన తెలంగాణలో ఎవరూ నిర్మాణం చేయలేదు, నువ్వు చేసినావు అని చెప్పడం జరిగింది. అప్పుడు నేను ఒక పేరు ఇవ్వడం, వారు జీ.వో. ఇవ్వడం అందుకు సంబంధించిన ఏర్పాట్లు చేయడం జరిగింది. నేను తమ ద్వారా ఈ సభలో ఉన్న గౌరవ సభ్యుల దృష్టికి ఒక విషయం తీసుకురాదలచుకున్నాను. దయచేసి ఈ సమావేశాలలో అందరూ కూడా ఇక్కడే 25 కి.మీ.ల దూరంలో రామచంద్రాపురం ఉన్నది. మీరందరూ వచ్చి ఆ కళాశాలను చూసి, అక్కడి వసతులను చూసి, మీరేమైనా సలహాలు సూచనలు ఇస్తే వాటికి నూరు శాతం నేను మిగిలిన సదుపాయాలన్నింటిని కల్పించడానికి సిద్ధంగా ఉన్నానని మనవిచేస్తున్నాను. సైన్స్ లాబ్ గానీ, ఇతరత్రా ఏమైనా మార్పులకు సంబంధించి సభ్యులు సూచిస్తే వాటిని తక్షణమే అమలుచేస్తానని తమ ద్వారా మనవి చేస్తున్నాను అధ్యక్షా. అక్కడకి మీరందరూ వచ్చి చూడాలని ఆశిస్తున్నాను. తద్వారా సభలో ఉన్న మిత్రులకు కూడా మరేమైనా ఆలోచనలు రావచ్చని నా ఉద్దేశ్యం. ఎందుకంటే, వారి వారి ప్రాంతాలలో కూడా ఇటువంటి కళాశాలలు కట్టాలనే ఆలోచనలు రావచ్చని నా అభిప్రాయం. నేను ఇప్పటికీ ఆ కళాశాలపైన దాదాపు కోటి, ఎనభై లక్షల రూపాయలను ఖర్చు పెట్టాను. మా ఊరిలో ప్రభుత్వం పనులను చేపట్టలేదు. సరే ఈ విధంగానైనా చేద్దామని కళాశాలను ఏర్పాటు చేశాను. దానికి మిమ్మల్ని, గౌరవ ఉప ముఖ్యమంత్రిగారిని, మంత్రులను, సభ్యులను కూడా కోరుతున్నాను. మిమ్మల్నందరినీ ఈ సభ ద్వారా ఆహ్వానిస్తున్నాను. దయచేసి అందరూ కూడా వచ్చి ఒకసారి ఆ కళాశాలను చూడాలని కోరుతున్నాను. అందుకు సంబంధించి ఈ నెల 30వ తారీఖు లోపల ఒక నిర్ణయం చేసి ఉంటే, మీరందరూ అక్కడికి వచ్చి, మధ్యాహ్నం భోజనాలు చేసి, మా కళాశాలను చూసి, ఆనందపరచాలని నేను సభ ద్వారా అందరినీ కోరుతున్నాను. నమస్కారం సార్.

శ్రీ బోడకుంటి వెంకటేశ్వర్లు : అధ్యక్షా, గౌరవ ఉప ముఖ్యమంత్రివర్యులు, విద్యాశాఖా మాత్యులు ఈ యొక్క విద్యావ్యవస్థను పటిష్టం చేయడంలో వాళ్లు కృతకృత్యులై ఈనాడు

పెద్దఎత్తున రెసిడెన్షియల్ జూనియర్ కళాశాలలను తీసుకురావడం జరుగుతోంది. జిల్లాలంతటా కూడా బి.సి రెసిడెన్షియల్ కళాశాలలు ప్రతి నియోజకవర్గకేంద్రంలో ఏర్పాటు చేస్తున్నారు. అలాగే, మైనారిటీ విద్యా సంస్థలను కూడా పెద్దఎత్తున ఏర్పాట్లు చేయడానికి ప్రయత్నిస్తోంది. ఎందుకంటే మన దగ్గర అక్షరాస్యత తక్కువగా ఉన్న కారణం చేత వీటన్నింటిని ఏర్పాటు చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. ప్రధానంగా గౌరవ ఉప ముఖ్యమంత్రిగారిని కోరేదేమిటంటే – కాంట్రాక్టు పద్ధతిలో పనిచేస్తున్న జూనియర్ కళాశాలల లెక్చరర్లను కొంతమేరకు రెగ్యులరైజ్ చేశారు. మిగిలిన కళాశాలల లెక్చరర్లను కూడా ఎప్పటిలోగా రెగ్యులరైజ్ చేస్తారో తెలియజేయవలసిందిగా తమ ద్వారా గౌరవ మంత్రివర్యులను అడుగుతున్నాను.

శ్రీ పాతూరి సుధాకర్ రెడ్డి : (ఉపాధ్యాయ నియోజకవర్గం– మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్ మరియు కరీంనగర్) అధ్యక్షా, స్వయంగా మా ఉప ముఖ్యమంత్రిగారే ప్రభుత్వ జూనియర్ కళాశాలలు బాగా నిర్వహించబడుతున్నాయి, ఫలితాలు బాగా వస్తున్నాయనే ఉద్దేశ్యంతోటి వారే గతంలో సమాధానాన్ని చెప్పారు. ఈరోజున వారి సమాధానంలో చాలా స్పష్టంగా ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో ప్రభుత్వ జూనియర్ లెక్చరర్లు 1403 మంది ఉన్నారు. కాంట్రాక్టు ప్రాతిపదికపైన ఉన్న లెక్చరర్లు 3,687 మంది పనిచేస్తున్నారని అన్నారు. అంటే, కళాశాలల్లో దాదాపు మూడు రెట్ల మంది లెక్చరర్లు కాంట్రాక్ట్ ప్రాతిపదికపైననే పనిచేస్తున్నారు. ఆ కాంట్రాక్టు ఉద్యోగస్తులను రెగ్యులరైజ్ చేయడంలో కోర్టు అభ్యంతరం వ్యక్తం చేస్తోంది కాబట్టి, మీరు వారిని రెగ్యులరైజ్ చేయడంలో అధిక జాప్యం జరుగుతోంది కావున ఈ ప్రభుత్వం వారికి కొంత వేతనమైనా చెల్లిస్తే బావుంటుందని ఆ లెక్చరర్లందరూ కోరుతున్నారు. ఈ విషయం నిన్న పత్రికలలో 'బ్రతుకు పోరు యాత్ర' అన్న పేరుతో ఒక వార్త వచ్చింది. కాబట్టి, ఆ కాంట్రాక్టు ఉద్యోగస్తులకు ఏమైనా వేతనాలు పెంచే ఆలోచన మన ప్రభుత్వ పరిశీలనలో ఏమైనా ఉన్నదా? ఉంటే, వాటి వివరాలను గౌరవ మంత్రివర్యులు తెలియజేయాలని తమ ద్వారా కోరుతున్నాను.

శ్రీ ఉల్లోళ్ళ గంగాధర గౌడ్ : అధ్యక్షా, తమ ద్వారా గౌరవ ఉప ముఖ్యమంత్రిగారిని కోరేదేమిటంటే – మా నియోజక వర్గంలోని డిచ్‌పల్లి మండల కేంద్రంలో తెలంగాణ విశ్వవిద్యాలయం ఉంది. అక్కడే మండల కేంద్రంలో ఒక జూనియర్ కళాశాల కూడా ఉంది. అక్కడ ఉన్న మండలాలలో అనేకమైన జిల్లాపరిషత్ హైస్కూల్స్ ఉన్నాయి. కానీ, అక్కడ ఒక డిగ్రీ కళాశాల లేకపోవడం వల్ల మరియు నిజామాబాద్ ప్రాంతంలో ఉన్న కళాశాలల్లో తక్కువ సీట్లు ఉండడం వల్ల మా ప్రాంతంలోని విద్యార్థులు కేవలం జూనియర్ కళాశాల వరకు మాత్రమే పరిమితమవుతున్నారు. మా దగ్గర ఉన్న తెలంగాణ విశ్వవిద్యాలయంలో కూడా డిగ్రీ కళాశాల లేదు కావున మండల కేంద్రంలో ఒక డిగ్రీ కళాశాలను ఒకేషనల్ కోర్సుతో ఏర్పాటు చేస్తే బావుంటుందని, ఆ దిశగా త్వరిత గతిన తగిన చర్యలు తీసుకోవాలని తమ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ కడియం శ్రీహరి : అధ్యక్షా, ముందుగా విద్యాశాఖ తరఫున గౌరవ శాసనమండలి సభ్యులు శ్రీ వి. భూపాల్‌రెడ్డి గారికి హృదయపూర్వకంగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. వారి స్వంత డబ్బులతో ప్రభుత్వ కళాశాల భవనాన్ని చేపట్టారు. నాకు తెలిసి దాదాపు రెండు కోట్ల రూపాయల వరకు వ్యయం అయింది. ఆయన ఎం.ఎల్.ఎ., ఎం.ఎల్.సి. నిధుల నుంచి చేపట్టలేదు. బహుశా ఈ విషయంలో అందరికీ అనుమానం ఉండవచ్చు. ఆ.. అదేముందిలే మేము కూడా ఇస్తాము, చేస్తామనే ఆలోచనలు ఉండవచ్చు. వారి స్వంత నిధుల నుంచి ప్రభుత్వ జూనియర్ కళాశాల భవనాన్ని నిర్మాణం చేశారు. విద్యపట్ల, విద్యార్థుల పట్ల వారికున్న నిబద్ధతకు విద్యాశాఖ మంత్రిగా నేను అభినందించవలసిన, అభినందనలు తెలియజేయవలసిన అవసరం కూడా ఉందని ఈ సందర్భంగా నేను తమ ద్వారా మనవిచేస్తున్నాను. గౌరవ ప్రజాప్రతినిధులందరూ భూపాల్ రెడ్డిగారిని ఆదర్శంగా తీసుకుని, వారి వారి పరిధిలో ఉన్న జూనియర్ కళాశాలలను, పాఠశాలలను పట్టించుకుంటే, తప్పకుండా మన తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధి జరుగుతుంది. మన తెలంగాణ బంగారు తెలంగాణగా మారుతుందని చెప్పడంలో ఎటువంటి అతిశయోక్తి లేదని తమ ద్వారా తెలియజేస్తున్నాను. నా విజ్ఞప్తి ఏమిటంటే, నేను ఎవరినీ ఏ ఉద్దేశంతోను అనడం లేదు. మీరు మీ మీ ఎం.ఎల్.ఎ. ఎం.ఎల్.సి.ల నిధుల నుంచి కానీ, సి.ఎస్.ఆర్. నిధుల నుంచో, మీ గుడ్‌విల్‌ను ఉపయోగించి ఒక స్కూల్‌కు ఇంత ఫర్నీచరో, లేక ఒక ఆర్.ఓ. ప్లాంటో, పాఠశాలల్లో మరుగుదొడ్లు, కిచెన్ షెడ్లు మొదలైన వాటిని కుసుక చేయగలిగితే తప్పకుండా మన విద్యావ్యవస్థకు మంచి సహకారమవుతుందని ఈ సందర్భంగా తమ ద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను.

ఇక ప్రధానంగా చూస్తే, 2008వ సంవత్సరం నుంచి 2014 వరకు ఈ ఆరు సంవత్సరాల కాలంలో దాదాపు 73 జూనియర్ కళాశాలలను ప్రభుత్వం మంజూరు చేసింది. అయితే కళాశాలలను మంజూరు చేశారు కానీ, ఏ ఒక్క కళాశాలకు స్థలం కానీ, మౌలిక సదుపాయాల కోసం నిధులు కానీ, పోస్టులను కానీ మంజూరు చేయలేదు. ఇంతకు ముందు గౌరవ సభ్యులు చెప్పిన మాట వాస్తవం.

ఎందుకంటే, ప్రిన్సిపాల్ తప్ప వేరే ఏ లెక్చరర్స్ కూడా రెగ్యులర్ వాళ్ళు లేరు, అంతా కాంట్రాక్టు ప్రాతిపదికన వచ్చిన వారే ఉన్నారన్న మాట వాస్తవం. ఎందుకంటే, ఆ ప్రాంతంలో అసలు మంజూరైన పోస్టులే లేవు. ఈ రకంగా 73 జూనియర్ కళాశాలలు మన రాష్ట్రంలో గతంలోనే మంజూరయి ఉన్నాయి. వీటన్నింటికి కూడా రెగ్యులరైజ్ పోస్టులను మంజూరు చేస్తున్నాము. ఇందుకు సంబంధించి ఆర్థిక శాఖ వద్దకు ఫైలు వెళ్ళింది. ముఖ్యమంత్రి శ్రీ కె. చంద్రశేఖర రావు గారు కూడా ఇందుకు సంబంధించి స్పష్టమైన ఆదేశాలను జారీ చేయడం జరిగింది. సరే, గతంలో ప్రభుత్వాలు కొన్ని పొరపాట్లు జరిగి, వారికి ఆదేశాలు జారీ చేయవలసి ఉండవచ్చు. మన ప్రభుత్వం కూడా ఆ కళాశాలలకు రెగ్యులర్ పోస్టులను మంజూరు చేయాలని ఆదేశించింది. ప్రభుత్వం నుంచి ఆదేశాలు వచ్చిన వెంటనే తెలంగాణ రాష్ట్రప్రభుత్వం ద్వారా ఆయా పోస్టులకు సంబంధించి త్వరలోనే రిక్రూట్ చేస్తామని తమ ద్వారా తెలియజేస్తున్నాను.

ఇక మరొక అంశం ఏమిటంటే అధ్యక్షా, ప్రస్తుతం మన ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో దాదాపు 3,000 పై చిలుకు జూనియర్ లెక్చరర్లు పనిచేస్తున్నారు. వారందరినీ కూడా కాంట్రాక్ట్ ప్రాతిపదికన ఉద్యోగాలలో తీసుకున్నాము. తెలంగాణ రాష్ట్రంలో టిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రాకముందు మన ముఖ్యమంత్రిగారు ఎన్నికల మ్యానిఫెస్టోలోనే ఒక విషయాన్ని చాలా స్పష్టంగా పొందుపరచడం జరిగింది. టిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వస్తే కాంట్రాక్టు ప్రాతిపదికన ఉన్నవారందరినీ రెగ్యులరైజ్ చేస్తామని మ్యానిఫెస్టోలో పెట్టి, అధికారంలోకి వచ్చిన తరువాత, వాటికి సంబంధించి క్యాబినెట్‌లో కూడా ఒక తీర్మానం చేసి, వీరందరినీ రెగ్యులరైజ్ చేయాలని, కాంట్రాక్ట్ అన్న పదంతో పిలవవద్దని, కాంట్రాక్టు జూనియర్ లెక్చరర్స్ కావచ్చు, కాంట్రాక్టు డిగ్రీ కాలేజి లెక్చరర్లు కావచ్చు, ఎవరైనా కావచ్చు. ఈ విషయం తమరికి కూడా తెలుసు అధ్యక్షా. మొత్తం అందరినీ కూడా రెగ్యులరైజ్ చేయాలని క్యాబినెట్‌లో నిర్ణయం తీసుకోవడం కూడా జరిగింది. ఈ ప్రాసెస్ జరుగుతున్న క్రమంలో కొంతమంది ఉస్మానియా విశ్వవిద్యాలయానికి సంబంధించిన విద్యార్థులు హైకోర్టుకు వెళ్ళడం జరిగింది. ఈ రకంగా వారందరినీ రెగ్యులరైజ్ చేయడం కరెక్టు కాదని, నోటిఫికేషన్స్ ద్వారా రిక్రూట్‌మెంట్ చేయాలని కోర్టుకు వెళ్ళారు. వారందరూ హైకోర్టుకు వెళ్ళిన సందర్భంగా హైకోర్టు నుండి తీర్పు వెలువడడానికంటే ముందు ప్రభుత్వానికి ఏ రకమైన రెగ్యులరైజేషన్ ప్రాసెస్ చేయవద్దని చెప్పి ఒక డైరెక్షన్ రావడం జరిగింది. అంతేకాకుండా, మనం కోర్టుకు నివేదించడం ద్వారా ఆ రెగ్యులరైజేషన్ ప్రాసెస్ ఆగిపోయిందని చెప్పి ఈ సందర్భంగా తమ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. ఒకసారి మనకు కోర్టు నుంచి ఒక డైరెక్షన్ వస్తే దాదాపు మనకు 3,755 మంది వేకెన్సీలలో దాదాపు 3,000 పై చిలుకు జూనియర్ లెక్చరర్లను రెగ్యులరైజ్ చేసుకునే అవకాశం మనకు వస్తుంది. తద్వారా మనకు అన్ని జూనియర్ కళాశాలల్లో కూడా రెగ్యులర్ లెక్చరర్లను వేసుకునే అవకాశం ఉంటుందని తమ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

అదేవిధంగా, గౌరవ సభ్యులు శ్రీ పాతూరి సుధాకర్ రెడ్డి చెప్పినట్లుగా కళాశాలల్లో కాంట్రాక్టు లెక్చరర్లుగా పనిచేస్తున్న వారికి ఆనరోరియం తక్కువగా ఉందనే మాట చెప్పారు. మొన్నీమధ్యనే ఆ లెక్చరర్ల ఆనరోరియం ను కూడా రూ.18,000 నుంచి రూ.27,000లకు పెంచుతూ తెలంగాణ ప్రభుత్వం ఒక నిర్ణయం తీసుకోవడం కూడా జరిగిందని చెప్పి తమ ద్వారా గౌరవ సభ్యులకు సవినయంగా తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, ఒక సంతోషకరమైన విషయం ఏమిటంటే – మనకు తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత, తెలంగాణ రాష్ట్రంలో మన ముఖ్యమంత్రిగారు శ్రీ కె.చంద్రశేఖర రావు గారు అధికారంలోకి వచ్చిన తరువాత, తెలంగాణలో ఉన్న ఇంటర్మీడియెట్ విద్యను పటిష్టపరచాలనే ఆలోచనలో భాగంగా మేము ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ పటిష్టం చేయడం జరిగింది. ఉచిత విద్యతో పాటుగా పాఠ్యపుస్తకాలను కూడా మేము సరఫరా చేస్తున్నాము. వాటితోపాటుగా మేము అన్ని జూనియర్ కళాశాలల్లో కూడా ఆర్ఐడిఎఫ్ నుంచి అంటే, గతంలో విడుదలైన 73 జూనియర్ కళాశాలల్లో దాదాపు 60 జూనియర్ కళాశాలల్లో దాదాపుగా రెండు కోట్ల రూపాయల చొప్పున వీటన్నింటికి కూడా భవన నిర్మాణాల కొరకు నిధులను మంజూరు చేయడం జరిగింది. అన్ని కళాశాలల్లో కూడా బయోమెట్రిక్ విధానం మరియు సిసి కెమెరాలను కూడా పెడుతున్నాము. కంప్యూటర్ లాబ్స్, ఆర్.ఓ. ప్లాంట్లను, ఇతర ల్యాబ్స్, మొక్కలు మొదలైనవన్నీ పెడుతున్నాము. ఇంకా ఈ జూనియర్ కళాశాలలను పటిష్టం చేయాలని ఆలోచనలో మేము ఉన్నామని, ఈ సమస్యలన్నీ కూడా దశల వారీగా పరిష్కరించే ప్రయత్నం చేస్తున్నామని మీద్వారా గౌరవ సభ్యులకి తెలియజేస్తున్నాను.

**11.00 ఉ.** శ్రీ వి. భూపాల్ రెడ్డి : అధ్యక్షా, గౌరవ మంత్రి గారు మెదక్ జిల్లా రెవ్యూ మీటింగ్‌కి వచ్చినప్పుడు... ఎంఎల్ఏలు గానీ, ఎంఎల్‌సిలు గాని సిడిఎఫ్ నుండి ఒక కోటి రూపాయలు, జిల్లా మంత్రిగారు ఒక కోటి రూపాయలు విడుదల చేసినట్లయితే నేను మూడు కోట్ల రూపాయలు ఇస్తానని చెప్పడం జరిగింది. ఆ ప్రకారంగా నేను ఒక కోటి రూపాయలు, ఇన్ చార్జ్ మంత్రిగారు కూడా ఒక కోటి

రూపాయలు విడుదల చేయడం జరిగింది. ఆ చెక్కులు కలెక్టర్ గారి దగ్గరకి కూడా పంపించడం జరిగింది.

నేను చెప్పేది ఏమిటంటే, అందరి ఎంఎల్ఏల సలహాలు, సూచనలు తీసుకొని జిల్లా మొత్తంలోని 78 గ్రామాలకు రూ.5.00 కోట్లు ప్రపోజల్ చేయడం జరిగింది. ఒక పదిహేను మంది ఎంఎల్ఏలకు తమరు నిధులు మంజూరు చేశారని చెప్పారు. అలాగే ఎంఎల్సీలలో ఏ ఒక్కరికైనా నిధులు మంజూరు చేసినట్లయితే బాగుంటుంది. అలాగే ఒక కోటి రూపాయలైనా ప్రభుత్వం నుండి విడుదల చేసినట్లయితే 78 గ్రామాలు అభివృద్ధి చెందుతాయని తమరి ద్వారా గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ కడియం శ్రీహరి : అధ్యక్షా, పాఠశాలల్లో, కళాశాలల్లో మౌలిక వసతుల కొరకు గౌరవ శాసనసభ్యులు, గౌరవ శాసన మండలి సభ్యులకు నేను లేఖలు రాస్తూ, సిడిఎఫ్ నుంచి ఒక కోటి రూపాయలు, జిల్లాకు మంజూరు అయిన స్పెషల్ డెవలప్మెంట్ ఫండ్‌నుంచి ఒకకోటి రూపాయలు మొత్తం రెండు కోట్ల రూపాయలు కాంట్రిబ్యూట్ చేయడం జరిగింది. మూడు కోట్ల రూపాయలను విద్యాశాఖ పరంగా కాంట్రిబ్యూట్ చేసి మొత్తంగా మీరు ఐడెంటిఫై చేసిన పనులకు రూ.5.00 కోట్లు విడుదల చేస్తామని చెప్పడం జరిగింది.

ఇప్పటివరకు తెలంగాణ ప్రభుత్వం 18 మంది ఎంఎల్ఏలకు నిధులు శాంక్షన్ చేయడం జరిగింది. దానికి ఉదాహరణ... హైదరాబాద్ జిల్లాకు సంబంధించిన కలెక్టర్ గారు 15 మంది శాసనసభ్యుల నుంచి మొత్తంగా ప్రపోజల్స్ తీసుకున్నారు. పనులను కూడా ఐడెంటిఫై చేసి రూ.2.00 కోట్ల నిధులు కూడా తయారు చేశారు. మేము మిగతా అమౌంట్ కూడా ఇవ్వడం జరిగింది. అవి కాకుండా వేరే అమౌంట్ ముగ్గురు ఎంఎల్ఏలకు కూడా ఇవ్వడం జరిగింది. ఇంతకుముందు శ్రీ వి. భూపాల్ రెడ్డి గారు చెప్పినట్లుగా ఆ ప్రతిపాదన కలెక్టర్ ద్వారా ప్రభుత్వానికి వచ్చినట్లయితే తప్పకుండా ఇస్తాము. వారికే కాదు శాసనమండలి సభ్యులు ఆ రకంగా ముందుకు వచ్చినట్లయితే సిడిఫ్ నుంచి ఒక కోటి రూపాయలు, ఎస్‌డిఎఫ్ నుంచి ఒక కోటి రూపాయలు నుండి క్రూషియల్ బ్యాలెన్స్‌కు మ్యాచ్ చేసి మా నుండి ఒక రూ.3.00 కోట్లు ఇస్తూ, మొత్తం రూ.5.00 కోట్లు మీ పరిధిలో ఉన్న ఏరియాలలో, మీరు ఐడెంటిఫై చేసిన పనులకు నిధులు మంజూరు చేసే విధంగా ప్రభుత్వం సిద్ధంగా ఉందని తమరి ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

## మహబూబ్‌నగర్ జిల్లాలో ఇసుక అక్రమ త్రవ్వకాలు

ప్రశ్న నెం.1424 (50)

సర్వశ్రీ కూచుకుళ్ల దామోదర్ రెడ్డి, మహమ్మద్ అలీ షబ్బీర్, ఎం. రంగారెడ్డి, పొంగులేటి సుధాకర్ రెడ్డి, ఎం.ఎల్.సి.లు:- గౌరవనీయులైన సమాచార, సాంకేతిక విజ్ఞాన, గనులు, భూగర్భ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

(అ) రాష్ట్రమంతటా ప్రత్యేకించి మహబూబ్‌నగర్ జిల్లాలో అక్రమ ఇసుక త్రవ్వకం విచ్చలవిడిగా సాగుతున్న విషయం వాస్తవమేనా?

(ఆ) ఈ కార్యకలాపాలను సంబంధిత అధికారులు పట్టించుకోకుండా మహబూబ్‌నగర్ జిల్లాలో అక్రమ మైనింగ్‌ను అనుమతిస్తున్న విషయం కూడా వాస్తవమేనా?

(ఇ) అయితే, ఇందుకు సంబంధించి తీసుకున్న చర్య ఏమిటి?

గౌరవ సమాచార, సాంకేతిక విజ్ఞాన, గనులు, భూగర్భ శాఖ మంత్రి (కె. తారక రామారావు):- (అ) తెలంగాణ రాష్ట్ర ఖనిజ అభివృద్ధి సంస్థ (టిఎస్ఎండిసి), మైనింగ్ శాఖ మొత్తం ఇసుక మైనింగ్ కార్యకలాపాలను నిశితంగా పర్యవేక్షిస్తున్నాయి.

(ఆ&ఇ) గనులు, భూగర్భ, రెవెన్యూ, పోలీసు, రవాణా శాఖలతో జిల్లావారీ మొబైల్ బృందాలను ఏర్పాటు చేయడమయింది. జిల్లా కలెక్టర్లు అట్టి కార్యకలాపాలను నేరుగా పర్యవేక్షిస్తున్నారు.

శ్రీ కె. దామోదర్ రెడ్డి : (స్థానికసంస్థలు-మహబూబ్‌నగర్) అధ్యక్షా, ఇప్పటికీ మా జిల్లాలో ఇసుక దొంగ రవాణా చేయబడుతోంది. అలంపూర్, అడ్డాకుల, కల్వకుర్తి ఇవన్నీ కూడా నది పరివాహక ప్రాంతాలు. నిజానికి మా నియోజక వర్గంలో కూడా దిండి ప్రాజెక్టు దగ్గర మీనంబాగు అనే నది ఉన్నది. ఒక్కసారి వర్షం వచ్చి నీరు పారినట్లయితే రైతులకు రెండు పంటలు పండుతాయి. అటువంటి చోట్ల కూడా ఇసుక దొంగ రవాణా చేయబడుతోంది. వాస్తవంగా ఈ ఇసుక దొంగలకే దొరుకుతుంది గానీ వినియోగదారులకు దొరకడం లేదు. నేను గౌరవ మంత్రిగారిని కోరేది ఏమిటంటే, ట్యాంకు బెడ్స్, రివర్ బెడ్స్, ప్రాజెక్ట్ బెడ్స్‌లలో ఉన్న ఇసుక మునిగిపోతున్నది. ఇండ్లు కట్టుకునే వారికి సరైన ఇసుక లభించక ఇబ్బంది ఎదురవుతోంది. కాబట్టి దానిని గుర్తించి అలా జరుగకుండా తగిన చర్యలు తీసుకుంటే బాగుంటుంది.

అదేవిధంగా ప్రభుత్వ భవనాలను కన్‌స్ట్రక్షన్ చేయడానికి ఇసుక దొరకక పోవడం వలన ఇబ్బంది ఎదురవుతోంది. అలాగా మా జిల్లాలో పలుగురాయి గనులు ఎక్కువగా ఉన్నాయి. అక్కడ గ్రామాలలో చుట్టుపక్కల ఉన్నటువంటి గుట్టలను త్రవ్వడం వలన కాలుష్యం బాగా

ఏర్పడుతుంది. దానివల్ల గ్రామాలలో దుమ్ము, దూళి ఏర్పడే పరిస్థితి ఉంది.

అలాగే వనపర్తి నియోజకవర్గంలోని పెబ్బేరు మండలంలో పై. షాజాపూర్ అనే గ్రామం ఉంది. ఆ గ్రామానికి రెండు కిలోమీటర్ల ముందు పలుగురాయి గుట్ట ఉంది. ఒక కాంట్రాక్టర్ ఆ గుట్టను లీజుకు తీసుకొని త్రవ్వే ప్రయత్నం చేస్తున్నాడు. అక్కడి ప్రజలు లారీలను అడ్డగించి ధర్నాలు చేస్తున్నారు. ఆ గుట్టకు చుట్టుపక్కల రెండు చెరువులున్నాయి. వారు గుట్టను త్రవ్వడం వలన చెరువులు పూడిపోయే పరిస్థితి ఉంది. దానికి గ్రామపంచాయతీ అనుమతి కూడా లేదు. దయచేసి ఆ గుట్టను త్రవ్వకుండా ఆపు చేయాలని తమరి ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

ఈ మధ్యకాలంలో మా దగ్గర గ్రానైట్ కొరకు పొలాలు కొని త్రవ్వడం వలన గుంతలు గుంతలుగా ఏర్పడుతోంది. అలాగే రివర్ బెడ్‌లో ఉన్నటువంటి ఇసుకను తీసుకొని పోవడం వలన చుట్టుపక్కల ఉన్న వ్యవసాయ భూములు దెబ్బతినే పరిస్థితి ఉంది. కాబట్టి అక్రమంగా ఇసుక రవాణా జరుగకుండా తగిన చర్యలు తీసుకున్నట్లయితే మా జిల్లా రైతులు బాగుపడతారని తమరి ద్వారా గౌరవ మంత్రి గారికి తెలియజేస్తున్నాను.

శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డి : (శాసనసభ నియోజకవర్గం) అధ్యక్షా, ఇసుక అనేది అక్రమార్కులకు ఒక కల్పతరువు లాగా తయారయింది. ఈరోజు అనేక రకాల ఫ్లాగ్‌షిప్ ప్రోగ్రామ్స్‌ను ఈ ప్రభుత్వం తీసుకుంటోంది. నిన్న కూడా మిషన్ కాకతీయ కార్యక్రమం గురించి గౌరవ మంత్రిగారు మాట్లాడినప్పుడు నేను చెప్పడం జరిగింది. చెరువుల నుండి అక్రమంగా తరలిస్తున్న ఇసుకను రికవరీ చేయాల్సిన అవసరముంది. అక్రమ ఇసుక రవాణాను అదుపు చేసినట్లయితే రెండు ప్రాజెక్టులకు సరిపోయే ఆదాయం ఈ ప్రభుత్వానికి వస్తుంది. మన నీళ్లు, నిధులు, నియామకాల ట్యాగ్‌లైన్లో మన సంపదను దోచుకుంటున్న సందర్భంలో ఈ విషయాన్ని చాలా సీరియస్‌గా పరిగణనలోకి తీసుకోవాలి. దీనిపై సమగ్ర దర్యాప్తు చేపట్టాలని కోరుతూ, నేను ఒక లెటర్‌ను గౌరవ ముఖ్యమంత్రి గారికి, గౌరవ మంత్రి గారికి అడ్రస్ చేస్తూ, తమరి ద్వారా అందజేస్తున్నాను.

ఉదాహరణకు, పోయిన సంవత్సరంలో ఒడిశాలో ఈ విధంగానే అక్రమ ఇసుక రవాణా చేయబడుతుంటే, ఆ ఏరియాకి ఫెన్సింగ్ చేసి, రెవెన్యూ ల్యాండ్ లేకుండా పట్టాదారు పాస్‌బుక్‌లు ఉన్న వారికి జీపీఎస్ ఫెన్సింగ్ సిస్టమ్‌ను ఏర్పాటు చేయడం జరిగింది. అలాగే అక్కడ వాహనాలకు కూడా జీపీఎస్ మెకానిజం ఏర్పాటు చేశారు. అటువంటి సిస్టమ్ పెట్టడం వలన ఒడిశాలో ఆదాయ మార్గాలు విపరీతంగా పెరిగాయి. మన ప్రభుత్వం కూడా ట్రాక్ (తెలంగాణ రిమోట్ సెన్సింగ్ అప్లికేషన్ సెంటర్)ని ఏర్పాటు చేసే పనుల్లో ఉందని నాకు తెలిసింది.

అలాగే శ్రీ బలసాని లక్ష్మీనారాయణ ప్రాంతమైన మణుగూరుకు భద్రాద్రి పవర్‌ప్లాంటు విజిట్‌కోసం నేను వెళ్లినప్పుడు అక్కడ కొన్ని వందల ఇసుక లారీలు అక్రమంగా తరలించడం నేను చూడడం జరిగింది. ఏంటంటే గిరిజనుల సొసైటి పేరు మీద తీసుకొని, ఆపరేషన్ హైదరాబాద్ బేస్డ్‌గా చేస్తున్నారు. వారిపేరు చెబితే రికార్డులోకి వెళుతుంది. ఒక ఇద్దరు,ముగ్గురు ఎప్పటినుండో పెద్ద పరిశ్రమలాగా దీనిని నడిపిస్తున్నారు. హద్దు, అదుపు లేకుండా తరలిస్తున్నారు. వారి గురించి పోలీసులకు, రెవెన్యూశాఖకు, మైనింగ్ శాఖకు కూడా తెలుసు. అంతకుముందు కాంగ్రెస్, తెలుగుదేశం ప్రభుత్వాలు ఉన్నప్పుడు కూడా... మాకు ఫలానా ఎంఎల్ఏ తెలుసని చెప్పుకుంటూ వారి ఇష్టారాజ్యంగా చేసుకుంటూ పోయారు.

అదేవిధంగా గోదావరి నది పక్కన ఉన్న ఇసుకను కూడా అక్రమంగా త్రవ్వుతున్నారు. ఒకవేళ ప్రభుత్వం ఎమర్జెన్సీ క్రింద అనుమతి ఇస్తే ఏమిలేదు. అలాగే భద్రాచలం నుండి విజయవాడ మీదుగా వెళ్లే రోడ్డులో ఎన్నో ఇసుక లారీలను అక్రమంగా తరలిస్తున్నారు. కాబట్టి అక్కడి ఒడిశాలో ఒక బృందాన్ని పంపించి చూడండి. నేను వివిధ రాష్ట్రాల్లో ఇన్‌చార్జ్‌గా ఉన్నప్పుడు అక్కడ ఎలాంటి పద్ధతులు అవలంభిస్తున్నారని కొంచెం సమాచారం సేకరించడం జరిగింది. అక్కడ శాటిలైట్ ద్వారా జీపీఎస్ ఫెన్సింగ్, జీపీఎస్ విధానం వలన అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న దొంగలను తొందరగా ట్రాకింగ్ చేసి పట్టుకోవడం జరుగుతోంది. కాబట్టి ఒక ఇంటిగ్రేటెడ్ చెక్‌పోస్టుతోపాటు, జీపీఎస్ ఫెన్సింగ్, జీపీఎస్ విధానంను ఏర్పాటు చేసినట్లయితే బాగుంటుందని తమరి ద్వారా గౌరవ మంత్రి గారికి తెలియజేస్తున్నాను.

ఇంకొక విషయం ఏమిటంటే, గార్లలో సేరిపురం అనే గ్రామం ఉంది. గత 30 సంవత్సరాలుగా కడప జిల్లాకు సంబంధించిన విశ్వ భారత మైనింగ్ సంస్థ వారు ఇక్కడ ఎస్టీల పేరుమీద దొంగతనంగా ఇసుక రవాణా చేస్తున్నారు. అది మా భూమి అని అటవీశాఖ వారు చెప్పడం జరిగింది. రెవెన్యూశాఖలో ఒక రాంగ్ ఎంట్రీ చేసి కోర్టు ద్వారా నడిపిస్తున్నారు. తెలంగాణ రాష్ట్రానికి సంబంధించిన కోట్లాది సంపద అక్రమార్కుల చేతుల్లోకి వెళ్లిపోతుంది. వాస్తవానికి వారు లీగల్‌గా తీసుకొని చేస్తున్నారు. ఈ అక్రమ ఇసుక రవాణా ఒక్క చోటనే కాదు మహబూబ్‌నగర్, నిజామాబాద్, ఆదిలాబాద్, కరీంనగర్ జిల్లాలలోని అనేక చోట్ల జరుగుతున్నాయి. కాబట్టి ఇటువంటి అక్రమార్కులపైన తగిన చర్యలు తీసుకోవాలని తమరి ద్వారా మంత్రిగారికి తెలియజేస్తున్నాను.

డా. ఆర్. భూపతి రెడ్డి : అధ్యక్షా, మా నిజామాబాద్ జిల్లాలోని మంజీర పరివాహక ప్రాంతంలో చాలా ఇసుక క్వారీలున్నాయి. వరద వచ్చినప్పుడు ప్రైవేటు క్వారీలలోకి ఇసుక వెళుతుంది. ఆ ప్రైవేటు క్వారీలలో అనుమతి తీసుకొని రాత్రి 7.00 గంటలకు మంజీర పక్కన ఇసుకను త్రవ్వుతున్నారు. ఇలా జరుగుతుందని ఏదో ఒక వార్తా పత్రికల్లో దీని గురించి వస్తూనే ఉంటుంది. ఒక ఇండివిడ్యువల్ హౌస్ నిర్మాణానికి ప్రభుత్వం అమలు చేస్తున్న చిన్న చిన్న పథకాలు లోకల్ రోడ్ల కొరకు ఇసుక క్వారీలను దూరంగా ఇస్తున్నది. ప్రభుత్వం ఇచ్చే రూ.1,200/-లకు ఇసుకను దూరం నుండి తీసుకురావడానికి కాంట్రాక్టర్లు ముందుకు రావడం లేదు. కాబట్టి దగ్గరగా ఉన్న క్వారీల నుండి ఇసుకను ఇప్పించినట్లయితే బాగుంటుంది. అలాగే అక్రమ ఇసుక రవాణాను ఆపే విధంగా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలి.

అదేవిధంగా మా నిజామాబాద్ జిల్లాలో మొరం క్వారీలు చాలా ఉన్నాయి. ప్రభుత్వం నుండి ఎటువంటి అనుమతి తీసుకోకుండా అక్కడ ఉన్న గుట్టలను రాత్రి వేళలో అక్రమంగా ఇసుకను త్రవ్వుతున్నారు. చాలా మంది రైతులు నా దగ్గరకు వచ్చి.... పొలాలకు వెళ్లడానికి అవసరమైన రోడ్లు వేసుకోడానికి ఈ మొరం క్వారీలను గ్రామ పంచాయితీ ద్వారా ప్రభుత్వం అనుమతి ఇప్పించినట్లయితే బాగుంటుందని అన్నారు. కాబట్టి ప్రభుత్వం ద్వారా అనుమతి ఇప్పించాలని తమరి ద్వారా గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ ఎన్. రామచంద్ర రావు : అధ్యక్షా, ఈ మధ్యకాలంలో కొత్త జిల్లాల ఏర్పాటు వల్ల కలెక్టర్లు తమ గవర్నమెంట్ బిల్డింగ్‌లకు ఇసుక సప్లై చేసిన తరువాతే ప్రైవేటు వారికి ఇసుక సప్లై చేయాలని చెప్పడం జరిగింది. దానివల్ల ప్రైవేటు వారికి సమయానికి ఇసుక దొరకక ఇబ్బంది పడుతున్నారు. కాబట్టి ఆ విషయంలో ప్రభుత్వం సరైన చర్యలు తీసుకుంటే బాగుంటుందని తమరి ద్వారా గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ వి. భూపాల్ రెడ్డి : అధ్యక్షా, లకుడారం, బేగంపేట్, అమీన్‌పురం అనే గ్రామాలలోని గుట్టల్లో క్రషర్లు పెట్టి అక్రమ ఇసుక త్రవ్వకాలు జరుపుతున్నారు. అలా చేయడం వలన అక్కడ ఉన్న హైవే రోడ్లు మొత్తం పాడైపోతున్నాయి. ఎవరంటే, నాయకులు, పెద్ద పెద్ద కోటీశ్వరులే ఇలాంటి దారుణానికి ఒడికడుతున్నారు. గ్రామస్థులు చాలా ఇబ్బంది పడుతున్నారు. పని చేసే వ్యక్తికి మాత్రం లీజు దొరకడం లేదు. ఒక్కరు వాటిమీద ఆలోచన చేయడం లేదు. అలాగే అక్కడ ఉన్నటువంటి మెడికల్, ఇంజనీరింగ్ కాలేజీలు కూడా పేలుడు శబ్దాల వల్ల తమకి ఇబ్బంది కలుగుతుందని కలెక్టర్ దగ్గరకి వెళ్లి మొర పెట్టుకోవడం జరిగింది. వీళ్లంతా ప్రభుత్వం నుండి లీజుకి తీసుకొని, వేరొకరిని కాంట్రాక్టర్‌గా నియమించి నెలకు రూ.5.00 లక్షల వరకు ఇస్తున్నారు. కాబట్టి ఇలాంటి అన్యాయాలు జరుగకుండా తగిన చర్యలు తీసుకోవాలని తమరి ద్వారా గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ కొంపల్లి యాదవ రెడ్డి : (శాసనసభ నియోజకవర్గం) అధ్యక్షా, లీజుల విషయంలో ఇసుక మిగతా వాటికి సంబంధించి కాంప్రహెన్సివ్ పాలసీ ఉన్నదా? మా నవాబుపేటలో పెద్దది కాకుండా చిన్న లేటరైట్ మైన్స్ ఉన్నాయి. అక్కడ స్థానికులు కాకుండా కడప, కర్నూలు, ప్రకాశం, నెల్లూరు జిల్లాల నుండి వచ్చి అక్రమంగా త్రవ్వుకొని పోతున్నారు. దానివలన రోడ్లన్నీ ధ్వంసమై పోతున్నాయి. కాబట్టి లోకల్ వారికి వీటి విషయంలో ప్రాముఖ్యత ఇచ్చేవిధంగా కాంప్రహెన్సీవ్ పాలసీ విధానాన్ని తీసుకొస్తున్నారా? అని తమరి ద్వారా గౌరవ మంత్రిగారిని అడుగుతున్నాను.

శ్రీ బలసాని లక్ష్మీ నారాయణ : (స్థానికసంస్థలు-ఖమ్మం) అధ్యక్షా, భద్రాద్రి, కొత్తగూడెం జిల్లాలోని మణుగూరు, పినపాక మండలాల్లో పట్టా భూములలో డీసిల్టింగ్ జరిగే దాంట్లో పెద్ద ఎత్తున అవకతవకలు జరిగాయని ఈ మధ్య పత్రికల్లో, టీవిలలో చూడడం జరిగింది. ఈ విషయం గురించి దిశ కమిటీలో శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డి గారు, నేను కలెక్టర్‌గారితో మాట్లాడడం జరిగింది. కలెక్టర్ ఎంక్వైరీ చేసి ప్రభుత్వం నుండి అనుమతి తీసుకున్నటువంటి సర్వే నెంబరు వేరే ఉందని వారు చెప్పడం జరిగింది. వేరే ప్రాంతాలలో వారు మైనింగ్ చేస్తున్నారు. ప్రభుత్వం ఒక మీటర్ వరకు త్రవ్వడానికి అనుమతి ఇస్తే వారు రెండు, మూడు మీటర్ల వరకు త్రవ్వుతున్నారు. దీనిమీద కలెక్టర్ కూడా ఎంక్వైరీ చేశారు. అయినా, యథావిధిగా కొనసాగుతూనే ఉంది. వారి మీద ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకున్నది? మైనింగ్ త్రవ్వకాలను ఆపే విధంగా వారి మీద చర్యలు తీసుకునట్లు ఇంతవరకు ఆధారాలు లేవు. కాబట్టి ఈ రెండు మండలాల్లో పట్టా భూముల్లో జరిగేటువంటి డీసిల్టింగ్ మీద ప్రత్యేకంగా ఒక కమిటీని ఇక్కడి నుండి పంపించవలసిందిగా తమరి ద్వారా గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ కె. తారక రామారావు : అధ్యక్షా, చాలా మంది గౌరవ సభ్యులు ప్రశ్నలు అడిగారు. శ్రీ కె. దామోదర్ రెడ్డి గారు మహబూబ్‌నగర్ జిల్లాకు సంబంధించి మాట్లాడారు. ప్రభుత్వం తీసుకున్నటువంటి కార్యక్రమాలలో ఆకస్మిక తనిఖీలు, పనుల పర్యవేక్షణలు, ముఖ్యంగా మైనింగ్ పర్యవేక్షణ తీవ్రంగా చేయడం వల్ల మన ఆదాయం పెరిగింది. అలాగే ఆలంపూర్ వారు ఏదైతే ప్రస్తావించారో, అక్కడ కృష్ణప్రతాప్ అనే ఒక అసిస్టెంట్ డైరెక్టర్‌ను, రవికుమార్ అనే ఒక రాయల్టీ ఇన్‌స్పెక్టర్‌ను

సర్వీసు నుంచి సస్పెండ్ చేయడం జరిగింది. అదేవిధంగా వికారాబాద్ జిల్లాలోని తాండూరు ప్రాంతంలో ఒక అసిస్టెంట్ డైరెక్టర్ గారిని ఇసుక విషయంలో అవకతవకలకు పాల్పడుతున్నాడని సస్పెండ్ చేయడం జరిగింది. తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తరువాత 2014-15 సంవత్సరంలో 1,591 కేసులు విధించి జరిమాన రూపంలో రూ.3.45 కోట్లు వసూలు చేయడం జరిగింది. 2015-16 సంవత్సరంలో 5,958 కేసులు జరిమాన రూపంలో రూ.11.83 కోట్లు వసూలు చేయడం జరిగిందని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

అదేవిధంగా మహబూబ్‌నగర్ జిల్లాకు సంబంధించి దేవరకద్ర, మానవపాడు, పానగల్, కోడేరు, వడ్డేపల్లి.... అంతా కలిపి 61,587 క్యూబిక్ మీటర్ల ఇసుకను illegal dumps నుంచి సీజ్ చేయడం జరిగింది. అలాగే నల్గొండ జిల్లాలోని శాలిగౌరారంలో కూడా 3,600 క్యూబిక్ మీటర్ల ఇసుకను సీజ్ చేయడం జరిగింది. తెలంగాణ రాష్ట్రం వచ్చిన తరువాత ప్రభుత్వం సాధించిన విజయాలలో ముఖ్యంగా ఇసుక, గనుల విషయంలో ఆదాయం పారదర్శకంగా, ఒక పద్ధతి ప్రకారం ప్రణాళికబద్ధంగా చేయడం వలన చాలా పెద్ద ఎత్తున పెరిగింది.

ఉదాహరణకు 2007-08 సంవత్సరంలో చూసినట్లయితే రాష్ట్రం మొత్తానికి ఆనాడు వచ్చిన ఆదాయం కేవలం రూ.34.52 లక్షలు. 2008-09 సంవత్సరంలో రూ.3.68 కోట్లు, 2009-10 సంవత్సరంలో రూ.3,40,03,000, 2010-11 సంవత్సరంలో రూ.1.34 కోట్లు, 2011-12 సంవత్సరంలో రూ.6.00 కోట్లు, 2012-13 సంవత్సరంలో రూ.8.14 కోట్లు. ఇది మొత్తం ఇసుక మీద రాష్ట్ర ప్రభుత్వానికి వచ్చిన ఆదాయం.

ఇంతకు ముందు నేను చెప్పినట్లు, 2015-16 సంవత్సరంలో 5,958 అక్రమ రవాణా కేసులు బుక్ చేసి, కేవలం జరిమాన రూపంలోనే గత ప్రభుత్వ హయంలో ఇసుక మీద వచ్చిన ఆదాయం కంటే దాదాపుగా రెండు, మూడు రెట్లు రూ.11.83 కోట్లు వచ్చింది. దానితోపాటు ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత 2015-16 సంవత్సరంలో రికార్డు స్థాయిలో రాష్ట్ర ప్రభుత్వానికి రూ.321.18 కోట్లు ఆదాయం వచ్చిందని తమరి ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

**11.20 ఉ.** అధ్యక్షా, సభ్యులు ఇంకొక మాట కూడా అన్నారు. పెద్దేరులో పలుగురాయి గురించి మాట్లాడారు. అక్కడ దానికి ప్రొటెస్ట్ కూడా ఉంది. ఇది సబ్జెక్టు కాదు గానీ, వారు ప్రస్తావించారు కాబట్టి, పెద్దేరుకు సంబంధించిన వివరాలు తీసుకొంటాము. అలాగే వారు జీ.పి. అనుమతి కూడా లేదు అన్నారు. అలాంటి పరిస్థితి ఉంటే దాని మీద తప్పకుండా చర్య తీసుకుంటాం. అలాగే, గౌరవ సభ్యులు సుధాకర్ రెడ్డిగారు మాట్లాడుతూ, ఈ అంశాన్ని సీరియస్‌గా తీసుకోవాలన్నారు. మేము ఎంత సీరియస్‌గా తీసుకున్నాము అనేది పెరిగిన ఆదాయం, ఎన్ని కేసులు బుక్ చేశాము, ఎంత మంది అధికారుల మీద చర్య తీసుకున్నామనేది వారికి చెప్పడం జరిగింది. దానిని బట్టి వారికి ఆ సమాచారం అర్థమయ్యింటుందని నేను అనుకుంటున్నాను.

ఒరిస్సా రాష్ట్రానికి వెళ్లి పరిశీలించమన్నారు. ఒరిస్సా రాష్ట్రానికి ఈ సంవత్సరం జులైలోనే అధికారుల బృందం వెళ్లి, అక్కడ వారు ఏదైతే చేస్తున్నారో దానిని ఇప్పటికే అధ్యయనం చేసి మనం కూడా ఆ కార్యక్రమాన్ని ప్రారంభించాం. అలాగే ప్రతి శాండ్ రీచ్‌లో కూడా ఈ రోజు రాష్ట్రంలో ఎవైతే టీయస్‌యండిసి ఆధ్వర్యంలో నడుస్తున్నాయో అంతటా కూడా సీసీ కెమెరాలు పెట్టాము. అక్కడ ఏం జరుగుతుంది అనేది సీసీ ఫుటేజ్‌ల ద్వారా తెలుసుకుంటున్నాము. దానితోపాటు జీయో ఫెన్సింగ్ గురించి ఏదైతే వారు అన్నారో దానికి సంబంధించి కూడా ఇప్పటికే టెండర్లు పిలిచాము. దానిని కూడా కెపియంజి ఆధ్వర్యంలో కన్సల్టెంట్‌ని నియమించి దానిని కూడా తొందరలో అమలు చేయబోతున్నాము. GPS tracking of vehicles, Global Positioning System ద్వారా ఏ వాహనం ఎటు వెళుతుంది, గమ్యాన్ని చేరుతుందా లేదా, దారి మళ్లి ఇంకొక దగ్గరికి వెళుతుందా? అనేది కూడా మనం GPS ద్వారా తెలుసుకోవచ్చు. దీనిని జనవరి చివరికల్లా అమలులోకి తీసుకొస్తామని తెలుపుతున్నాము.

ఇంకొక ముఖ్యమైన విషయం, గిరిజన సొసైటీల పేరిట కొంతమంది బినామీలు రాజ్యమేలుతున్నారు. వాళ్లకు అడ్డుకట్ట వేయమని వారు కోరారు. ఈ విషయంలో ప్రభుత్వం చాలా చిత్తశుద్ధితో ఉంది. ఇప్పటికే వరంగల్ జిల్లాలోని ఏజన్సీ ప్రాంతమైన ములుగు, ఏటూరి నాగారంలో ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం వలన గతంలో కేవలం గిరిజనుల పేరిట బినామీలు, కాంట్రాక్టులు చేస్తుంటే మన ప్రభుత్వం ఈ రోజు గిరిజన సోదరులకు ఇచ్చే విధంగా దాదాపు రెండు వేల కుటుంబాలకు ప్రతి నెలా సుమారు రూ. 10,000ల ఆదాయాన్ని సమకూర్చిన ఘనత కూడా తెలంగాణా ప్రభుత్వానికే దక్కుతుందని నేను తెలియజేస్తున్నాను. దానిని ఐదు వేల కుటుంబాలకు పెంచే దిశగా ప్రయత్నం చేస్తున్నాము.

అదే విధంగా, ఖమ్మంకు సంబంధించిన విషయాలపైన ముఖ్యమంత్రిగారికి రాసిన లేఖ కూడా నా దగ్గర ఉంది. తప్పకుండా అన్ని వివరాలు సేకరించి తగు చర్య తీసుకుంటాము.

ఒక ఇంటిగ్రేటెడ్ చెక్‌పోస్టు కూడా ఏర్పాటు చేయమన్నారు. ఇప్పటికే రవాణా శాఖ ఆ పనిని ప్రారంభించింది. రాష్ట్ర వ్యాప్తంగా, అంతర్‌రాష్ట్ర చెక్‌పోస్టులు ఏవైతే ఉంటాయో వాటికి సంబంధించి అంతటా నోటిఫికేషన్స్ ఇచ్చారని నాకు తెలిసింది. అందులో వారు ప్రస్తావించిన స్థలం లేకపోతే తప్పకుండా దానిని కూడా కలుపుతామని తెలియజేస్తున్నాము. దానితోపాటు మరొక ముఖ్యమైన విషయం ఏమిటంటే – మన తెలంగాణ రాష్ట్రప్రభుత్వం పెద్ద ఎత్తున బ్యారేజీలు/ రిజర్వాయర్లు నిర్మాణం చేపడుతుంది. గౌరవ సభ్యులు దామోదర్ రెడ్డిగారు అన్న విధంగా మహబూబ్ నగర్ లోని రామన్‌పాడు తీసుకుంటే లక్షా పదిహేను వేల క్యూబిక్ మీటర్ల ఇసుకను డ్రెడ్జింగ్ ద్వారా తీసాము. ఇంకా కూడా అందుబాటులో ఉంటే డీసిల్టింగ్, డ్రెడ్జ్ కూడా చేయిస్తాము. మహబూబ్‌నగర్, నల్గొండ మధ్య ఉన్న దిండి ప్రాజెక్టులో నీరు లేని కారణంగా అక్కడ రెండు కోట్ల క్యూబిక్ మీటర్ల ఇసుక అందుబాటులో ఉంది. అక్కడ నుండి లబ్ధిదారులకు అందే విధంగా చూస్తున్నాము.

ఒకవైపు పర్యావరణం దెబ్బతినడానికి సంబంధించి, యన్.జీ.టి. మరియు కోర్టుల సమస్యలు ఉన్నాయి. పర్యావరణాన్ని కాపాడుతూనే, మరొకవైపు ఇరిగేషన్ ప్రాజెక్టులు నిర్మాణం చేస్తున్నామో అక్కడ డీసిల్టేషన్ చేసాము. రోబో శాండ్‌ను కూడా అభివృద్ధి చేసే దిశలోకి వెళుతున్నాము.

రాష్ట్ర ప్రభుత్వంతో పెద్దగా పని లేకుండా జిల్లాల కలెక్టర్లకే అధికారాలిచ్చాం. ఇసుకను అందుబాటులోకి ఉంచేటందుకు తక్కువ ధరకే వినియోగదారులకు దొరికేటట్లుగా చేశాం. గార్లకు సంబంధించిన వివరాలు ఇస్తే తగిన చర్యలు తీసుకుంటాము.

భూపతిరెడ్డిగారు మాట్లాడుతూ, మంజీరాలో త్రవ్వకాల గురించి, వాటి సమస్యల గురించి వివరించారు. వారి వద్ద నుండి వివరాలు తీసుకొని ఏ విధంగా చేస్తే బాగుంటుందో ఆలోచించి తప్పకుండా తగు నిర్ణయం తీసుకుంటాం.

భూపాల్‌రెడ్డిగారు క్రషర్స్ గురించి మాట్లాడారు. లకడారంలో క్రషర్స్ ఎక్కడైతే ఉన్నాయో అక్కడ రోడ్లు పాడైపోతున్నాయి అన్నారు. కేంద్రప్రభుత్వం సూచించిన విధంగా DMF (District Mineral Fund) అనే దానిని ఏర్పాటు చేశాం. దీని ద్వారా ఏ ప్రాంతాలలో అయితే మైనింగ్ జరుగుతుందో ఆ ప్రాంతాలలో రోడ్లు, కాలువలు మొదలైనవి దెబ్బ తింటే వాటిని పునరుద్ధరించడానికి, ఆ జిల్లా కలెక్టర్ల దగ్గర ఆ ఫండ్ మొత్తంను వారి దగ్గర పెడుతున్నాము. వారు సంగారెడ్డి కలెక్టర్‌తో మాట్లాడితే వివరాలు తెలుస్తాయి.

యాదవరెడ్డి గారు మాట్లాడుతూ, నవాబు పేట లాంటి చిన్న మండలంలో కూడా స్థానికేతరులు వచ్చి అక్కడ మైనింగ్ చేస్తున్నారన్నారు. మొత్తం మైనింగ్ పాలసీ తుది దశలో ఉంది. త్వరలో దానిని క్యాబినెట్‌కు సమర్పించబోతున్నాము. అందులో లోకల్‌లో జీవిస్తున్న ప్రజల హక్కులను ఎలా కాపాడాలి? ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు కూడా న్యాయబద్ధమైన వాటా కల్పించాలనే ప్రయత్నం చేస్తున్నాము.

## II. సభా కార్యక్రమం

### 1. ప్రత్యేక ప్రస్తావనలు

(A) శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్: అధ్యక్షా, తెలంగాణ ఉద్యమంలో ముఖ్యంగా తమ ఆటల, పాటల ద్వారా స్ఫూర్తిని నింపిన తెలంగాణ యునైటెడ్ ఫ్రంట్ మరియు అరుణోదయా కల్చరల్ సమైఖ్య ఆఫీసును డిసెంబర్ 2, 2016 నాడు కామారెడ్డి జిల్లా పోలీసులు వచ్చి తాళాలు వేశారు. అలాగే ప్రెసిడెంట్ ఆఫ్ కల్చరల్ సమైఖ్య అధ్యక్షురాలు విమలక్క తెలంగాణ ఉద్యమంలో ప్రజలకు ఎంతో స్ఫూర్తివంతమైన పాటలు పాడి ఆ ఉద్యమంలో పాల్గొన్నారు.

అటువంటి విమలక్క ఇంటికి, ఆఫీసుకు తాళాలు వేసి వారిని బయటకు పంపించడం జరిగింది. నిజంగా వారి కార్యకలాపాలకు సంబంధించి ఎటువంటి ఆధారాలు దొరకలేదు. పంచనామాలో కూడా ఎటువంటి ఆధారాలు దొరకలేదు. ప్రెస్ మీట్‌లో మాత్రం వారి దగ్గర నుండి స్వాధీనం చేసుకున్నామని ఉంది.

కాబట్టి మీ ద్వారా కోరేదేమంటే హోం డిపార్ట్‌మెంటు, ప్రభుత్వం వారు తక్షణమే వారి ఇంటికి, ఆఫీసుకు తాళాలు తీయించేటట్లు గా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

(ప్రత్యేక ప్రస్తావన ప్రతిని గౌరవ ఛైర్మన్ గారికి అందజేయడం జరిగింది)

(B) శ్రీ పాతూరి సుధాకర్ రెడ్డి: అధ్యక్షా, జిల్లాల పునర్వ్యవస్థీకరణ జరిగిన తరువాత విద్యా శాఖలో అక్షరాస్యత పెంపొందించుటకై మనం గతంలో వయోజన విద్యాశాఖ, ఓపెన్ స్కూల్ సిస్టమ్ అని రెండు శాఖలు నిర్వహిస్తున్నాము. ఇప్పుడు జిల్లాల పునర్వ్యవస్థీకరణ జరిగింది కాబట్టి ఈ వయోజన విద్య ఉద్యోగుల సంఘం వారందరూ కూడా ఈ రెండు శాఖలను విలీనం చేసి ఒకశాఖగా నిర్వహిస్తే బాగుంటుందని, వారే కొన్ని ప్రతిపాధనలు చేశారు. కాబట్టి ఆ ప్రతిపాదనలు పరిశీలించి ఒక శాఖగా నిర్వహించేటట్లుగా విద్యాశాఖ మంత్రిగారు చర్యలు తీసుకోవాలని మీ ద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను.

(ప్రత్యేక ప్రస్తావన ప్రతిని గౌరవ ఛైర్మన్ గారికి అందజేయడం జరిగింది)

శ్రీ కడియం శ్రీహరిః గౌరవ సభ్యులు చెప్పిన దానిని నోట్ చేసుకున్నాము.

(C) శ్రీ ఎం.ఎస్. ప్రభాకర్ రావుః అధ్యక్షా, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత ప్రజలకు అనేక ప్రయోజనాలు జరిగేటట్లుగా నిర్ణయాలు తీసుకున్నారు. అందులో అవుట్ సోర్సింగ్, కాంట్రాక్ట్ ఉద్యోగాలు నిర్వహించే వారికి జీతాలు ఏ విధంగా ఇవ్వాలో గవర్నమెంటు జీ.ఓ. పాస్ చేసింది. మైనారిటీ డిపార్ట్‌మెంటులో ఇది అమలు చేయడం లేదు. ప్రతి డిపార్ట్‌మెంటు వారు దానిని అమలుపరచాలని ముఖ్యంగా వాచ్‌మెన్‌లుగా కొనసాగుతున్న వారికి కేవలం రూ. 3,000 ల నుండి రూ.5,000ల వరకు ఇస్తున్నారు. అదే విధంగా జూనియర్ అసిస్టెంట్లకు గవర్నమెంట్ రూ. 15,000లు ఇవ్వాలని చెబితే, అక్కడ రూ.8,000లు మాత్రమే ఇస్తున్నారు. అదే విధంగా సీనియర్ అసిస్టెంట్లకు రూ. 17,500 ఇవ్వాల్సి ఉండగా కేవలం రూ. 8,000లు మాత్రమే ఇస్తున్నారు.

మరి కొన్ని డిపార్ట్‌మెంటులలో 20 సంవత్సరాల నుండి పనిచేస్తున్నవారిని రెగ్యులరైజ్ చేయలేదు. కేవలం 2,3 సంవత్సరాల నుండి పని చేస్తున్న కొంతమందిని మాత్రం రెగ్యులరైజ్ చేసారు.

గవర్నమెంట్ చిత్తశుద్ధితో జీతాలు పెంచినా కూడా, డిపార్ట్‌మెంట్‌వారి నిర్లక్ష్యం వలన ఉద్యోగులు ఇబ్బందులు పడుతున్నారు. వారికి న్యాయం జరిగేటట్లు చూడాల్సిందిగా కోరుతున్నాను.

ముఖ్యంగా మైనారిటీ డిపార్ట్‌మెంటు వారందరూ కూడా ప్రొటోకాల్‌కు ఎక్కడా ప్రాధాన్యం ఇవ్వలేదు. మంగళవారం హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో క్రిస్‌మస్ వేడుకలో ముఖ్యమంత్రి కేసీఆర్‌గారు పాల్గొన్నారు. ఆ సభలో ఉన్న ఏ ఒక్క వ్యక్తికీ గాని, ఎంఎల్‌సీ లకి కూడా ఆహ్వానం లేదు. గతంలో కూడా మీకు ప్రివిలేజ్ మోషన్ క్రింద నోటీస్ ఇచ్చాం. దీని పైన తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

(ప్రత్యేక ప్రస్తావన ప్రతిని గౌరవ ఛైర్మన్ గారికి అందజేయడం జరిగింది)

## 2. వాయిదా ప్రతిపాదన ః

మిస్టర్ ఛైర్మన్ః శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్ మరియు ఇతరులు చేనేత కార్మికుల, చేనేత మగ్గాల మరియు చేనేత సొసైటీలకు సంబంధించిన సమస్యలపై చర్చించుటకు ఇచ్చిన వాయిదా ప్రతిపాదనను తిరస్కరించడమైనది.

టీ విరామం కొరకు సభను పదిహేను నిమిషాలు వాయిదా వేయడమైంది.

(The House, then adjourned at 11.35 a.m. for 15 minutes tea break)

12.00 మ. (టీ విరామానంతరం సభ మధ్యాహ్నం 12 గంటలకు ప్రారంభమైనది. గౌరవ చైర్మన్ అధ్యక్షస్థానం వహించారు)

## III. లఘు చర్చ

## వ్యవసాయ ఆధునికీకరణ, పంట రుణ మాఫీ, ఇన్‌పుట్ సబ్సిడీ

మిస్టర్ ఛైర్మన్: వ్యవసాయ ఆధునికీకరణ, పంట రుణ మాఫీ, ఇన్ పుట్ సబ్సిడీ చెల్లింపుపై స్వల్ప వ్యవధి చర్చను వ్యవసాయ శాఖ మంత్రి శ్రీ పోచారం శ్రీనివాసరెడ్డిగారి తరఫున రహదారులు,భవనాల శాఖ మంత్రి శ్రీ తుమ్మల నాగేశ్వర రావుగారిని ప్రారంభించవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్: అధ్యక్షా, చర్చకు సమాధానం ఎవరు చెబుతారు?

మిస్టర్ ఛైర్మన్: సమాధానం వ్యవసాయ శాఖ మంత్రిగారే చెబుతారు. ఇక్కడ జరిగే చర్చలోని పాయింట్స్‌ను రహదారులు, భవనాల శాఖ మంత్రిగారు నోట్ చేసుకుని, వారికి అందజేస్తారు.

శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్: అధ్యక్షా, ఆఫీసర్స్ గ్యాలరీలో ఒక్క ఐ.ఎ.ఎస్ అధికారి లేరు. సెక్రటరీలు, జాయింట్ సెక్రటరీలు ఉండాలి కదా? ఇదేనా పెద్దల సభకు ఇచ్చే గౌరవం.

మిస్టర్ ఛైర్మన్: అధికారులు అంతా ఉన్నారు, వారు పాయింట్స్ నోట్ చేసుకుంటున్నారు. మంత్రిగారూ... స్టేట్‌మెంట్‌ను చదివి, వివరించవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ తుమ్మల నాగేశ్వర రావు (వ్యవసాయ శాఖ మంత్రి తరఫున): అధ్యక్షా, తెలంగాణ నూతనంగా ఏర్పడిన రాష్ట్రము. వ్యవసాయము రాష్ట్రప్రభుత్వ ప్రధానమైన ఎజెండా. గ్రామీణ ప్రాంత రైతులు ఎక్కువ మంది వ్యవసాయం పై ఆధారపడి జీవిస్తున్నారు. వారిని వలసలు పోకుండా నివారించడానికి దిగుబడి, తలసరి ఆదాయం పెంచడానికి అనేక రకాల ఆధునిక వ్యవసాయ పద్ధతులను ప్రభుత్వము అమలు పరుస్తున్నది.

**రైతు కమతాలు:**

| | |
|---|---|
| సన్నకారు | 34.41 లక్షలు |
| చిన్నకారు | 13.27 లక్షలు |
| ఇతరులు | 7.86 లక్షలు |
| సరాసరి కమతము విస్తీర్ణము | 1.12 హెక్టార్లు |

## భూసార పరీక్షలు

రైతాంగానికి సాంకేతిక సలహాలను ఇచ్చి, ఏయే భూములలో ఎటువంటి పంటలను పండించాలో నిర్ణయించడానికి భూసార పరీక్షలు జరిపిస్తున్నాము. తెలంగాణ మరియు భారత ప్రభుత్వము సంయుక్తముగా తెలంగాణలో గల 55 లక్షల కమతాలకు భూసార పరీక్షలు రెండు సంవత్సరాలలో పూర్తి చేయడానికి ప్రణాళిక చేయడమైనది.

2015-16 సంవత్సరాలలో 5 లక్షల మట్టి నమూనాలను సేకరించి, భూసార పరీక్షలు చేయడము మరియు 21.63 లక్షల భూసార పరీక్ష ఫలితాల కార్డులను రైతులకు అందించడము జరిగినది.

2016-17 సంవత్సరానికి 5.34 లక్షల మట్టి నమూనాలను లక్ష్యంగా ఉండగా ఇప్పటివరకు 4.14 మట్టి నమూనాలను సేకరించి, భూసార పరీక్షలు చేయడము మరియు 1.23 లక్షల భూసార పరీక్ష ఫలితాల కార్డులను రైతులకు అందించడమూ జరిగినది.

తెలంగాణ రాష్ట్రంలో 44 భూసార పరీక్షకేంద్రాలు కలవు. వీటిలో 28 వ్యవసాయ మార్కెట్ కమిటీల ఆధ్వర్యంలో మరియు 4 సంచార పరీక్షకేంద్రాలు పని చేస్తున్నవి. వీటిని బలోపేతం చేయుటకు నిధులు కూడా కేటాయించడము జరుగుతున్నది.

## వ్యవసాయ శాఖ పరిపాలనను బలోపేతము చేయడము

గత ప్రభుత్వాలు వ్యవసాయ విస్తరణ కార్యక్రమాన్ని నిర్లక్ష్యం చేసారు. రైతులకు సలహాలు, సూచనలు ఇచ్చేవారు కరువయ్యారు. ఇప్పుడు తెలంగాణ ప్రభుత్వము క్షేత్ర స్థాయిలో రైతులకు ఇబ్బంది లేకుండా సలహాలు, సూచనలు ఇచ్చే విధంగా ప్రతి ఐదు వేల ఎకరాలకు ఒక వ్యవసాయ విస్తరణ అధికారి ఉండే విధంగా, అదనంగా 1000 వ్యవసాయ విస్తరణ అధికారి పోస్టులను గౌరవ ముఖ్యమంత్రిగారు మంజూరు చేయడం జరిగింది.

రాష్ట్రంలో కొత్త జిల్లాలు ఏర్పడిన తరువాత ప్రతి జిల్లాకు ఒక జిల్లా స్థాయి జిల్లా వ్యవసాయ అధికారిని (District Agriculture Officer), ప్రతి శాసన సభ నియోజక వర్గానికి ఒక సహాయ వ్యవసాయ సంచాలకుడిని (Assistant Director of Agriculture), ప్రతి మండలానికి ఒక మండల వ్యవసాయ అధికారిని (Mandal Agricultural Officer), ప్రతి ఐదు వేల ఎకరాలకు ఒక వ్యవసాయ విస్తరణ అధికారిని (Agricultural Extension Officer) నియమించే ఏర్పాట్లు చేయడమైనది.

## వ్యవసాయ యాంత్రీకరణ

ప్రస్తుతము వ్యవసాయ ఖర్చులు పెరిగిన దృష్ట్యా పెట్టుబడి తగ్గించి, దిగుబడి పెంచే క్రమంలో తెలంగాణ ప్రభుత్వము వ్యవసాయ యాంత్రీకరణ పథకం అమలుపరుస్తున్నది. వివిధ రకాల ఆధునిక వ్యవసాయ పరికరాలను సరఫరా చేస్తున్నది.

ఈ పథకం క్రింద భారీ ఎత్తున ప్రోత్సాహకాలను సబ్సిడీగా ఇవ్వడము జరుగుతున్నది. సమాజంలో నిర్లక్ష్యానికి గురి కాబడిన ఎస్సీ, ఎస్టీ రైతులను అభివృద్ధిపథంలోకి తీసుకురావాలనే ఉద్దేశ్యంతో 100 శాతం సబ్సిడీ ఇవ్వాలని గౌరవ ముఖ్యమంత్రిగారి ఆదేశాలు ఇవ్వడము జరిగినది. అదే విధంగా ఇతరులకు కూడా 50 శాతం సబ్సిడీ ఇస్తున్నారు. గతంలో రైతులకు తక్కువ శాతం సబ్సిడీతో వ్యవసాయ పరికరాలను ఇచ్చేవారు.

## పంట రుణాలు

రైతులకు పంట రుణాలు సకాలంలో ఇప్పించడానికి రాష్ట్ర స్థాయి, జిల్లా స్థాయి బ్యాంకర్ల సమావేశాలను ఏర్పాటు చేయడం జరుగుతున్నది. SCALE OF FINANCEకు అనుగుణంగా రైతులకు బ్యాంకుల ద్వారా రుణాలు అందజేయడం జరుగుతుంది.

వడ్డీలేని రుణాలు మరియు పావలా వడ్డీ రుణాలు: రైతులు తాము తీసుకున్న అప్పును (ఒక లక్ష లోపు) 12 మాసాలలో తిరిగి చెల్లించినట్లయితే వడ్డీలేని రుణము క్రింద గుర్తించి, ప్రభుత్వమే వడ్డీని చెల్లిస్తుంది. ఒక లక్ష నుండి మూడు లక్షల రూపాయల వరకు సకాలంలో తిరిగి చెల్లించినట్లయితే పావలా వడ్డీని వసూలు చేస్తుంది. మిగతా వడ్డీ ప్రభుత్వమే భరిస్తుంది.

## పంట రుణ మాఫీ

దేశంలో ఏ రాష్ట్రం ఇవ్వనంతగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత రైతులకు పంట రుణ మాఫీని అమలు పరచింది.

గరిష్టంగా ఒక కుటుంబానికి ఒక లక్షవరకు వడ్డీతో కలిపి 35.30 లక్షల రైతులకు రుణ మాఫీ చేయడము జరిగింది. ఇప్పటివరకు రాష్ట్ర ప్రభుత్వం మూడు విడతలలో రూ.12,105.16 కోట్లను విడుదల చేసి, రైతుల ఖాతాలలో జమచేయడం జరిగింది.

నాలుగవ విడత రుణ మాఫీ రైతులకు సంబంధం లేకుండా ప్రభుత్వమే చెల్లించడానికి హామీ ఇచ్చినది. తద్వారా రైతులు నేరుగా తమ లోన్ రెన్యువల్ చేసుకుని, రుణము పొందుటకు అవకాశము కల్పించినది.

గతంలో కేంద్రం, కొన్ని రాష్ట్ర ప్రభుత్వాలు ఓవర్ డ్యూ అకౌంట్స్‌కు మాత్రమే రుణ మాఫీని వర్తింపజేశాయి. తెలంగాణ ప్రభుత్వం కొత్త మరియు పాత రుణ బకాయిలకు మాఫీ వర్తింపచేసింది.

## ఇన్ పుట్ సబ్సిడీ

ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు రైతాంగాన్ని ఆదుకుని తదుపరి పంట వేసుకోవడానికి పెట్టుబడి కొరకు ఇన్‌పుట్ సబ్సిడీ ఇవ్వడం జరుగుతుంది.

2009 నుంచి రైతులకు చెల్లించాల్సిన ఇన్‌పుట్ సబ్సిడీ పాత బకాయిలను తెలంగాణ ప్రభుత్వం వచ్చిన వెంటనే రూ.48043 లక్షలు సత్వరమే బ్యాంకుల ద్వారా చెల్లింపు చేశారు. తదుపరి వచ్చిన ప్రకృతి వైపరీత్యాలకు కూడా ప్రభుత్వము రూ.82186.45 లక్షలు ఇవ్వడము జరిగినది. ఆన్‌లైన్ పంపిణీ పురోగతిలో వున్నది.

## సబ్సిడీ పై విత్తనాల సరఫరా

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన తరువాత రైతులకు సకాలంలో సరిపడా విత్తనాలు సరఫరా చేయడం జరుగుతున్నది.

గతంలో మండలంలో ఒక విత్తన విక్రయ కేంద్రం ద్వారా రైతులకు విత్తనాలు పంపిణీ చేసేవారు. దీని వలన రైతులు క్యూలో గంటల తరబడి నిలబడి, చెప్పులు క్యూలో పెట్టి గంటల తరబడి, రోజుల తరబడి పడిగాపులు కాసేవారు. ఇబ్బందులు ఎదుర్కోవడము మరియు లాఠీచార్జి లాంటి సంఘటనలు కూడా చవి చూసారు.

రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సకాలంలో సరిపడు విత్తనాలు ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాల ద్వారా రైతు ముంగిటకే (door steps) రాయితీపై విత్తనాలు పంపిణీ చేయబడుతుంది.

వివిధ పంటలలో అధిక దిగుబడి సాధించుటకు నూతన వంగడాలను అందుబాటులోకి తేవడము జరుగుతున్నది. రాష్ట్రాన్ని విత్తన భాండాగారంగా అభివృద్ధి చేసే దిశలో గౌరవ ముఖ్యమంత్రిగారి ఆదేశాల మేరకు విత్తన ఉత్పత్తిని ప్రోత్సహించడము మరియు రైతు పండించిన విత్తనాలకు ఎగుమతులను కూడా ప్రోత్సహించడము జరుగుతుంది.

## కల్తీ విత్తనాల పై చర్యలు

కల్తీ విత్తనాలు సరఫరా చేసిన కంపెనీల పై తెలంగాణ ప్రభుత్వము కఠినంగా వ్యవహరిస్తోంది. ఖమ్మం, వరంగల్, నల్గొండ మరియు జోగులాంబ జిల్లాలలో ఈ మధ్య కాలంలో కల్తీ విత్తనాలు సరఫరా చేసిన కంపెనీలు మరియు వ్యక్తుల పై కఠినంగా వ్యవహరించి, క్రింది చర్యలు తీసుకోవడం జరిగింది.

135 డీలర్ లైసెన్సులు, 9 సెంట్రలైజ్డ్ సీడ్ లైసెన్సులను రద్దు చేయడము, 17 క్రిమినల్ కేసులను నమోదు చేయడము జరిగినది. అదే కాకుండా రాష్ట్ర చరిత్రలో ఎన్నడూ లేని విధంగా 5 కంపెనీలకు చెందిన యజమానులు, వ్యక్తులపై పి.డి. చట్టాన్ని నమోదు చేసి, జైలుకు పంపడం జరిగింది. అంతే కాకుండా రాష్ట్రంలో ఎన్నడూ లేని విధంగా నష్టపోయిన రైతులు 2556 మందికి, కంపెనీల ద్వారా రూపాయలు ఒక కోటి, యాభై ఏడు లక్షల, అరవై ఐదు వేల నష్ట పరిహారం ఇప్పించడం జరిగింది.

## ఎరువుల సరఫరా

వానాకాలం/యాసంగి పంట కాలానికి రైతులకు సరిపడా అన్ని రకాల ఎరువులను అందుబాటులో ఉంచడం జరుగుచున్నది. ఎరువు బస్తా కొనాలంటే రోజుల తరబడి క్యూలో నిలబడాల్సిన అవసరం వచ్చేది. గతంలో ఎదుర్కొన్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని రైతులకు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ద్వారా ఎరువులను సకాలంలో సరఫరా చేస్తున్నాము.

మార్క్‌ఫెడ్ సంస్థను నోడల్ ఏజెన్సీగా నియమించి తద్వారా రైతులకు ఎరువులను ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ద్వారా నేరుగా పంపిణీ చేయడం జరుగుతుంది.

నత్రజని వినియోగ సామర్థ్యం పెంచడానికి NEEM COATED యూరియా వినియోగాన్ని ప్రోత్సహించడము జరుగుతున్నది.

భూసార పరీక్ష ఆధారంగా ఎరువుల వినియోగం పై రైతులకు సలహాలు, సూచనలు ఇవ్వడం జరుగుతుంది.

## విద్యుత్ సరఫరా

గతంలో విద్యుత్తు సరఫరా సరిగా లేనందు వలన వేలాది మోటార్లు మరియు ట్రాన్స్‌ఫార్మర్లు కాలిపోవడం జరిగేది. విద్యుత్తు సరఫరా మరియు ఓల్టేజి సక్రమంగా ఉండడం వలన కరెంటు మోటార్లు మరియు ట్రాన్స్‌ఫార్మర్లు కాలడము ఎక్కడా జరగడం లేదు. గౌరవ ముఖ్యమంత్రిగారు తీసుకున్న చర్యల వలన రైతులకు అంతరాయం లేకుండా విద్యుత్తు సరఫరా చేయడం జరుగుతుంది.

## కనీస మద్దతు ధర

రైతులు పండించిన వివిధ పంటలకు కనీస మద్దతు ధర ఇప్పించడానికి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నాము. రైతులు తమకు అనుకున్న ధర రానప్పుడు ధాన్యాన్ని నిలువ చేసుకుని 75 శాతం ధరను వడ్డీ లేని రుణంగా (ఆరు నెలలు) గరిష్టంగా రూ.2.00 లక్షలు పొందడానికి రైతు బంధు పథకం అమలుచేయడం జరిగింది.

ఇంతవరకు రాష్ట్రంలో రైతులు ధాన్యం దాచుకోవడానికి, ఎరువులు నిలువ చేసుకోవడానికి నాలుగు లక్షల మెట్రిక్ టన్నుల సామర్థ్యం గల గోదాములు ఉండేవి. ధాన్యం నిలువ చేసుకోవడానికి రైతులు గోదాములలో స్థలము అడిగినప్పుడు గోదాములలో ఖాళీ లేదని సమాధానం వచ్చేది. రైతు అవసరాలను గుర్తించిన తెలంగాణ ప్రభుత్వం గిట్టుబాటు ధర వచ్చేవరకు పంట ధాన్యం నిలువ చేసుకునేటందుకు రెండు సంవత్సరాల కాలంలోపే 17 లక్షల మెట్రిక్ టన్నుల సామర్థ్యం గల గోదాములను, రూ.1024 కోట్ల వ్యయంతో రాష్ట్రవ్యాప్తంగా నిర్మించడం జరుగుతున్నది. వీటితో రాష్ట్రంలో మొత్తం 21.50 లక్షల మెట్రిక్ టన్నుల సామర్థ్యానికి గోదాములను ఏర్పాటు చేసుకోవడం జరుగుతున్నది.

## పంట బీమా పథకం

రాష్ట్ర ప్రభుత్వం రైతు యూనిట్‌గా, పంట బీమా పథకాన్ని అమలుచేయడానికి శాసన సభలో మరియు శాసన మండలిలలో తీర్మానించి కేంద్రానికి సిఫారసు చేసి, పంపించడం జరిగినది. ఏ రాష్ట్రం కూడా ఇలాంటి తీర్మానం చేయలేదు.

కేంద్రానికి సిఫార్సు చేసిన మేరకు ప్రధాన మంత్రి ఫసల్ బీమా యోజన పథకంలో వడగండ్ల వర్షము వలన, పంట నీట మునగడం వలన, కోత అనంతరం పొలంలో ధాన్యానికి నష్టం జరగడం వలన,

వ్యక్తిగతంగా నష్టపరిహారం ఇవ్వడం జరుగుతున్నది. ఈ పథకంలో భాగంగా జిల్లాలో ఒక ప్రధా పంటను గ్రామం యూనిట్‌గా మరియు ఇతర పంటలకు మండలం లేదా మండలాలు యూనిట్‌గా, పంట బీమా పథకం అమలు చేస్తున్నాము. ఈ పథకం పంట రుణం పొందిన మరియు పొందని రైతులకు వర్తిస్తుంది.

## మిషన్ కాకతీయ

గౌరవ ముఖ్యమంత్రిగారి ఆదేశం మేరకు రైతాంగ అవసరాలను గుర్తించి, అనేక సంవత్సరాలు మరమ్మతులకు నోచుకోని చెరువులను, మిషన్ కాకతీయ క్రింద పునరుద్ధరించడం జరుగుతున్నది.

గతంలో ఒక చెరువు మంజూరికి సంవత్సరం పట్టేది. ఇప్పుడు సుమారు 16 వేల చెరువులను 4000 కోట్ల రూపాయల ఖర్చుతో మరమ్మతు చేయడం జరుగుతున్నది. భవిష్యత్తులో అవసరాలను గుర్తించి కరవు శాశ్వత పరిష్కారం కోసం గౌరవ ముఖ్యమంత్రి ప్రత్యేక శ్రద్ధ వహించి, ప్రాజెక్టు రీడిజైన్ చేసి, వచ్చే ఐదు సంవత్సరాలలో రూ.1,50,000 కోట్ల ఖర్చుతో కోటి ఎకరాలకు నీళ్లిచ్చే భగీరథ ప్రయత్నం జరుగుతుంది.

## సమాచార సాంకేతిక పరిజ్ఞానము (ICT)

ఇంటర్‌నెట్ ద్వారా వ్యవసాయ సమాచారం (AGRISNET) ఆధునిక సాంకేతిక వ్యవసాయ సమాచారాన్ని మరియు సేవలను రైతులకు ఇంటర్‌నెట్ వంటి ఆధునిక మాధ్యమాల ద్వారా త్వరితంగా, సమర్థవంతంగా అందించడం జరుగుతున్నది. అదే విధంగా NeGPA ద్వారా G2B, G2G మరియు G2C/F సేవలను అందిస్తున్నారు.

ఆన్‌లైన్ లైసెన్స్ మేనేజ్‌మెంట్ సిస్టం (OLMS) ద్వారా ఇన్‌పుట్ డీలర్లకు ఆన్‌లైన్ పద్ధతిలో లైసెన్సులు మంజూరు చేయడం, తద్వారా పారదర్శక విధానము అమలు పరచడము జరుగుతున్నది. వ్యవసాయ యాంత్రీకరణ పథకం ఆన్‌లైన్ ద్వారా అమలుచేయడము మరియు కిసాన్ పోర్టల్ ద్వారా రైతుల సమగ్ర సమాచారాన్ని సేకరించి, పొందుపరచడం జరుగుతున్నదని మనవి చేస్తున్నాను.

మిస్టర్ ఛైర్మన్: చర్చలో పాల్గొనవలసిందిగా శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్ గారిని కోరుతున్నాను.

శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్: థాంక్యూ అధ్యక్షా. ఈ రోజు వ్యవసాయ ఆధునికీకరణ, పంట రుణ మాఫీ మరియు ఇన్ పుట్ సబ్సిడీ అనే అంశంపై లఘు చర్చ సందర్భంగా రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రిగారు ఉంటారని భావించాము. వారికి బదులుగా ఆర్ అండ్ బి మినిస్టర్‌గారు శ్రీ తుమ్మల నాగేశ్వరరావు గారు ఈ నోట్ వివరాలు మాకు చదివి వివరించారు.

[illegible] Education Minister [illegible]
[illegible] Municipality [illegible] subject [illegible]...

నేను చెప్పేది మంత్రిగారు వింటే ఉత్సాహం కలుగుతుంది.

శ్రీ కడియం శ్రీహరి: అధ్యక్షా, ఎల్ఓపిగారికి ఉత్సాహం, ప్రోత్సాహం దొరకడం లేదని మాట్లాడుతున్నారు. ఎందుకంటే ఈ ప్రభుత్వం పైన విరుచుకు పడదామన్నా, విమర్శలు చేద్దామన్నా ఏ అవకాశమూ వారికి దొరకడం లేదు.

[illegible] question [illegible]
[illegible] issues [illegible] reply [illegible] Thank you.

جناب محمد علی شبیر (Janab Md.Ali Shabbir): [illegible] State [illegible]
[illegible] problem [illegible] 65-70% کسان [illegible] depend کرتے ہیں۔

వ్యవసాయం మీద ఆధారపడి ఉన్న రైతులు డెబ్బై శాతం వరకు ఉన్నారు. ఈ రోజు వాళ్లు సంతోషంగా లేరు. అది మా బాధ. మనందరమూ సంతోషంగా ఉన్నాము. శాలరీస్ పెరిగినాయి. మనకు టిఏలు, డిఏలు వస్తున్నాయి. కాబట్టి మనమంతా సంతోషంగా

ఉన్నాము. కాని నలభై లక్షల రైతు కుటుంబాలు కష్టాలలో ఉన్నాయని మా బాధ.

అధ్యక్షా, నేను ఇంతకుముందు చెప్పినట్లు రైతులు చాలా ఇబ్బందుల్లో ఉన్నారు. 2014, 2015, 2016 లో రెండు రబీలు, రెండు ఖరీఫ్‌లు మొత్తం నాలుగు పంటలకు రైతులకి గిట్టుబాటు ధరలు రాలేదు. గతంతో పోల్చి చూసుకుంటే నేడు ఆహారధాన్యాల ఉత్పత్తి సగానికిసగం పడిపోయింది. దురదృష్టం కొద్ది రుతు పవనాలు కూడా సహకరించలేదు. రైతులకు గిట్టుబాటు ధర అందలేదు. ఒకప్పుడు 107 లక్షల మెట్రిక్ టన్నుల ఆహారధాన్యాల ఉత్పత్తి నేడు 49 లక్షలకు పడిపోయింది. తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి చెందుతున్నది కాని ఇక్కడ అంకెలు మాత్రం తగ్గుదలను చూపిస్తున్నాయి. 59 శాతం ఉత్పత్తి తగ్గిపోయింది. మరి ఇలాంటి సమయంలో దీనికి కారణాల గురించి మాట్లాడుకోవాలంటే ఎన్నికల మ్యానిఫెస్టోలో లక్ష రూపాయల వరకు రైతులకు రుణమాఫీ చేస్తామన్నారు. కాని అందులో ఎక్కడా నాలుగు ఇన్‌స్టాల్‌మెంట్లలో చేస్తామని మీరు చెప్పలేదు. రైతులు నలభై లక్షల మంది ఉంటే, మీ లెక్కల్లోవారు ముప్పై లక్షల మందే ఉన్నారు. ఏకమొత్తంగా చేస్తామని, ఇప్పుడు నాలుగు వాయిదాల్లో చెల్లిస్తామంటున్నారు.

12.20 మ.

పెద్ద రైతుండి, అతనికి రెండు నుంచి ఐదు లక్షల రూపాయల వరకు లోను ఉండి ఉంటే, అతనికి ఇన్‌స్టాల్‌మెంట్లలో లోను మాఫీ చేస్తామంటే ఫర్వాలేదు కానీ తక్కువ మొత్తంలో లోనున్న రైతుకి నాలుగు ఇన్‌స్టాల్‌మెంట్లలో మాఫీ చేస్తామంటే ఇబ్బందులు ఎదురవుతాయి. నేనొక కేసు స్టడీ చెబుతాను. ఒక రైతుకి రూ.25వేల లోనుంది. అతని రుణాన్ని నాలుగు ఇన్‌స్టాల్‌మెంట్లలో మాఫీ చేస్తున్నారు, ఒక్కొక్క ఇన్‌స్టాల్‌మెంటుకి రూ.6వేలు వస్తుంది. అంటే నాలుగు సంవత్సరాల పాటు అతనికి సంబంధించిన పట్టాదారు పాసుపుస్తకాలు, ఇళ్లు కానీ, మిగతా కాగితాలన్నీ కూడా బ్యాంకులోనే ఉండిపోతాయి. ఆవిధంగా చేసి రైతుకి బేడీలు వేశారు. ఏదైనా లగ్నం పెట్టుకుందామన్నా, ఇంకా ఎక్కడైనా లోను తీసుకుందామన్నా వీలు కావడం లేదు, ఎందుకంటే కాగితాలన్నీ ఆ బ్యాంకులోనే ఉండిపోయాయి. లోను ఎంత ఉన్నా దాన్ని పూర్తిగా చెల్లించిన తర్వాతే కానీ కాగితాలు తిరిగి ఇవ్వరు. ఆవిషయంలో మీరు చాలా పెద్ద పొరపాటు చేశారు. మొదటి విడతలోనే రూ.50వేలు మాఫీ చేసి ఉంటే దాదాపు 50,60శాతం రైతులు ఫ్రీ అయిపోయేవారు. కానీ మీరు 35లక్షల మంది రైతులు నాలుగు సంవత్సరాల పాటు కదలకుండా, మెదలకుండా, ఇంకొక చోటికి పోయి లోను తెచ్చుకోకుండా కాగితాలన్నీ బ్యాంకుల్లో పెట్టుకొని రైతులను బందీగా చేశారు. చాలా పెద్ద పొరపాటు చేశారు.

శ్రీ తుమ్మల నాగేశ్వరరావు: అధ్యక్షా, గౌరవ ప్రతిపక్షనాయకులు చెప్పిన విషయాన్ని ప్రభుత్వం ఇప్పటికే చాలాసార్లు క్లారిఫై చేసింది. లక్షల రూపాయల అప్పున్న రైతుకి ఆ రుణంతో సంబంధం లేదు. వడ్డీతో సహా మేమే భరించి, నాలుగు సంవత్సరాలలో కడతామని చెప్పాం. ఏటా ఎంత కట్టాలో అంత రాష్ట్ర ప్రభుత్వమే బ్యాంకులకు చెల్లిస్తుంది. లక్ష రూపాయలు అప్పున్న రైతుకి, బ్యాంకుకి ఏ సంబంధమూ లేదు. అతను రెన్యూవల్ చేసుకొని వెంటనే అప్పు తీసుకునే సౌకర్యం కల్పించాం. నాలుగు సంవత్సరాల వడ్డీ కూడా రాష్ట్రప్రభుత్వమే భరిస్తుందని చెప్పాం. యల్ఓపి గారు ఇప్పటికే రెండు సభలలో అదే విషయాన్ని ప్రస్తావిస్తున్నారు, మేము అదే విషయంపై క్లారిటీ ఇస్తున్నాం. లక్ష రూపాయల అప్పున్న రైతుకి ఆ అప్పుతో సంబంధం లేదు, రాష్ట్ర ప్రభుత్వమే భరిస్తుందని చెప్పాం. ఎలక్షన్ మేనిఫెస్టోలో చెప్పిన విధంగా ఆ లక్ష రూపాయల అప్పును చెల్లించే బాధ్యత ప్రభుత్వం తీసుకుంది. యల్ఓపి గారు అగ్రికల్చరల్ ప్రొడ్యూస్ గురించి మాట్లాడుతూ 249 లక్షల మెట్రిక్ టన్నులని లెక్కలు చెప్పారు. అది ఉమ్మడి రాష్ట్రానికి సంబంధించింది, తెలంగాణ రాష్ట్రానికి సంబంధించింది కాదని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్: అధ్యక్షా, మీ డిపార్టుమెంటు ఇచ్చిన ఫిగర్స్ ఒకసారి వెరిఫై చేసుకోండి. నేను చెబుతున్న లెక్కలు కావు ఇవి, అఫీషియల్‌గా మీ డిపార్టుమెంటు ఇచ్చిన లెక్కలే. గతంలో ఈ సభలోనే చెప్పామని మంత్రిగారు అన్నారు. నేను ఇప్పుడు కూడా చెబుతున్నాను. ఆర్‌బిఐ మాజీ గవర్నర్ రఘురామ రాజన్ గారు రిటైర్ అయ్యే ముందు ఇక్కడికి వచ్చి హైదరాబాదులో బ్యాంకర్స్‌తో మీటింగు పెట్టారు. అప్పటి వరకు రుణ మాఫీకి సంబంధించి రెండు ఇన్‌స్టాల్‌మెంట్లు పూర్తయ్యాయి. మిగిలిన రెండు ఇన్‌స్టాల్‌మెంట్లను రాష్ట్ర ప్రభుత్వం తరపున మేము కడతామని తహశీల్దార్లు లెటర్లు ఇస్తున్నారు, హామీ పత్రాలు ఇస్తున్నారని బ్యాంకర్లు చెబితే ఆయన ఒప్పుకోలేదు. పేపర్లలో వచ్చింది చెబుతున్నాను. ఆయన ఏమన్నారంటే – ఆవిధంగా చేయడానికి తహశీల్దార్లకు ఎలాంటి రైట్స్ లేవు, ప్రభుత్వమైనా చెల్లించాలి లేదా రైతున్నా కట్టాలి, ఆవిధంగా పూర్తిగా కట్టిన తర్వాతే మీరు ఆ రైతులకు నో డ్యూ సర్టిఫికేట్ ఇవ్వండని చాలా క్లియర్‌గా బ్యాంకర్స్‌కి ఇన్‌స్ట్రక్షన్స్ ఇచ్చారు. ఆ తర్వాత చాలా మంది రైతులకు బ్యాంకులు నోటీసులు ఇచ్చాయి. రాష్ట్ర ప్రభుత్వం రెండు ఇన్‌స్టాల్‌మెంట్లలో ఇంత మొత్తం కట్టింది, ఇంత లోను మాఫీ అయింది, ఇంకా మీరు వడ్డీతో సహా ఇంత మొత్తాన్ని కట్టాలని చెబుతూ

రైతులందరికీ బ్యాంకులు నోటీసులు ఇచ్చాయి. కావాలంటే మీకు ఆనోటీసులను రేపు ఛైర్మన్ గారి ద్వారా అందజేస్తాను. 2008లో యుపిఏ-1 హయాంలో కాంగ్రెస్ ప్రభుత్వం దేశ వ్యాప్తంగా మొత్తం రూ.72వేల కోట్ల రైతుల రుణాలను మాఫీ చేస్తే, అందులో మన రాష్ట్రంలో రూ.13వేల కోట్లు వన్ స్ట్రోక్‌లో మాఫీ చేస్తూ రిజర్వ్ బ్యాంకు నుంచి ఆదేశాలు ఇప్పించింది సంబంధిత బ్యాంకుల్లో ఆ మొత్తం జమ అయ్యేలా. దాంతో రైతులు ఫ్రీ అయిపోయారు. కేవలం 30 రోజుల్లోనే భారతదేశం మొత్తంలో రైతుల రుణాలను మాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కింది.

శ్రీ తుమ్మల నాగేశ్వరరావు : తెలంగాణ రాష్ట్రానికి వచ్చింది రూ.4వేల కోట్ల లోపే. దేశ స్థాయిలో అప్పుడు రిజర్వ్ బ్యాంక్ చేసింది కానీ ఇక్కడనేరుగా రాష్ట్రప్రభుత్వమే ఇచ్చి అమలు చేసింది. వాస్తవానికి రైతుల రుణ మాఫీ చేద్దామంటే ఆరోజు ముఖ్యమంత్రిగారు, రాష్ట్ర ప్రభుత్వం ఒప్పుకోలేదు. అయినా సరే ఆనాటి ప్రతిపక్షనాయకుల కోరిక మేరకు, రైతుల కోరిక మేరకు రిజర్వ్‌బ్యాంకు చేసింది. అది కూడా కేవలం డీఫాల్టర్స్‌కి మాత్రమే చేసింది. ఇక్కడ డీఫాల్టర్స్‌తోబాటు లక్ష రూపాయల అప్పున్న ప్రతి రైతుకీ చేయగలిగింది తెలంగాణ ప్రభుత్వం అని గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను.

శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్: రైతుల రుణ మాఫీకి సంబంధించి రిజర్వ్ బ్యాంకు కేవలం ఆర్డర్స్ మాత్రమే ఇస్తుంది గానీ డబ్బులు ఇవ్వదు. కేంద్ర ప్రభుత్వం ఆర్‌బిఐకి జమ చేస్తుంది. ఆర్‌బిఐ ఇండియాలో ఉన్న అన్ని బ్యాంకులకు ఇన్‌స్ట్రక్షన్స్ ఇచ్చి రూ.72వేల కోట్ల రుణాలను మాఫీ చేయమని చెప్పడం జరిగింది. దాంట్లో ఉమ్మడి రాష్ట్రానికి రూ.13వేల కోట్ల రుణ మాఫీ వచ్చిందని చెప్పాను . తెలంగాణాకే రూ.13వేల కోట్ల రుణ మాఫీ వచ్చిందని నేను చెప్పడం లేదు. మేము వన్ టైమ్ రిలీఫ్ ఇవ్వడం వల్ల రైతులందరూ ఫ్రీ అయిపోయారు. మీరు ఇచ్చేదేదే వన్ టైములో రిలీఫ్ ఇచ్చి ఉంటే బాగుండేది. లాస్ట్ సెషన్‌లో ఇదే సభలో ఫైనాన్స్ బిల్లు మీద మాట్లాడినప్పుడు గౌరవ ముఖ్యమంత్రిగారు ఏమన్నారో ఒకసారి వినండి. ఒకవేళ కేంద్ర ప్రభుత్వం యఫ్‌ఆర్‌బియం లిమిట్ 3.5శాతం పెంచితే రెండు ఇన్‌స్టాల్‌మెంట్లను ఒకేసారి మాఫీ చేస్తామని గౌరవ ముఖ్యమంత్రిగారు ఇచ్చిన హామీని గుర్తు చేస్తున్నాను. దీంట్లో ఏమైనా డిస్ప్యూట్ ఉంటే చేయండి. యఫ్‌ఆర్‌బియం లిమిట్ 2.5 నుంచి 3.5కి అయిపోయింది, దానికి ఫైనాన్స్ మినిస్టర్ గారు కేంద్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలుపుతూ స్టేటుమెంటు కూడా ఇచ్చారు. యఫ్‌ఆర్‌బియం లిమిట్ పెంచడం వల్ల ఇంకా మేము రూ.21వేల కోట్ల రుణాలను అదనంగా తీసుకోవడానికి అనుమతి వచ్చిందని ఫైనాన్స్ మినిస్టర్ గారు చేసిన స్టేటుమెంటును చూశాను. ఆల్‌రెడీ రూ.9వేల కోట్లు తీసుకున్నాం, ఇంకా రూ.21వేల కోట్లు బ్యాంకుల నుంచి లోన్లు తీసుకుంటామన్నారు. ఛైర్మన్‌గారూ, రేపు ఫైనాన్స్ మినిస్టర్‌గారితో ఆ స్టేటుమెంటు కాపీ ఇప్పించండి. యఫ్‌ఆర్‌బియం లిమిట్ పెరిగితే రెండు ఇన్‌స్టాల్‌మెంట్లను ఒకేసారి మాఫీ చేస్తామని ముఖ్యమంత్రిగారు ఇచ్చిన హామీ ఎందుకు అమలు కాలేదో చెబితే మాకున్న అనుమానాలు కూడా పోతాయి.

వ్యవసాయోత్పత్తులకు గిట్టుబాటు ధర లేకనో, లేకపోతే లోను వస్తుందనే నమ్మకం సన్నగిల్లడంతోనో తెలంగాణాలో 2650 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారు. కానీ ప్రభుత్వం 750 మంది రైతులు మాత్రమే చనిపోయినట్లుగా గుర్తించింది. ఇప్పటి వరకు 340 మంది రైతులకు రూ.6లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా ఇచ్చినట్లు తెలిసింది. ఇది మాకున్న సమాచారం. మీరు అనొచ్చు, కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నపుడు రైతులు ఆత్మహత్యలు చేసుకోలేదా? అని మీరు అడగొచ్చు. యస్, కాంగ్రెస్ పార్టీ పరిపాలనలో, టిడిపి పరిపాలనలో రైతులు ఆత్మహత్య చేసుకున్న విషయం వాస్తవం, నో డిస్ప్యూట్. ఆనాడు మేము ఏమి చేశామంటే – రైతులు ఆత్మహత్య చేసుకుంటే మీరు తక్షణమే నోట్ చేయండి, ఆ వివరాలు ప్రభుత్వానికి పంపండి, గవర్నమెంటు ఒక కమిటీ వేసింది, ఆ కమిటీ ద్వారా రూ. 6లక్షల చొప్పున వారికి ఎక్స్‌గ్రేషియా ఇచ్చి ఇతర సహాయం చేద్దామని అధికారులకు చెప్పాం. ఆమేరకు సహాయం చేశాం. కానీ ఈ ప్రభుత్వంలో ఏమి చేస్తున్నారంటే – తెలంగాణ రైతులు ఆత్మహత్యలు చేసుకుంటే, పరామర్శించడానికి వాళ్ల ఇంటికి ముఖ్యమంత్రిగారు పోలేదు, మంత్రులు పోలేదు, ఎమ్మెల్యేలు పోలేదు, ఎమ్మెల్సీలు పోలేదు. అయ్యా రైతుల్లారా! ఆత్మహత్యలు చేసుకోకండి, ప్రభుత్వం మీకు అండగా నిలబడుతుందనే ధైర్యం ఇచ్చే కార్యక్రమాలు చేయలేదు. తెలంగాణ ఉద్యమ సమయంలో ధూం ధాం చేసినట్లుగా రైతులను కాపాడే విషయంలో కూడా చేయాలని ప్రభుత్వానికి చెప్పాం. అయ్యా, మీరు ఆటపాటల ద్వారా ఒక కార్యక్రమాన్ని చేపట్టి, రైతుల దగ్గరికి పోయి, మీరు ఆత్మహత్యలు చేసుకోవద్దు, మేము మీకు అండగా ఉంటాం అని ధైర్యం ఇచ్చే కార్యక్రమాన్ని చేట్టడానికి గ్రామ గ్రామానికి సాంస్కృతిక బృందాలను పంపమని చెప్పాం. ఆవిధంగా రైతులకు ధైర్యం ఇవ్వడంలో ప్రభుత్వం ఫెయిల్ అయింది. దాని మూలంగా రైతులు చనిపోతున్నారు. పైగా రైతుల ఆత్మహత్యలను నమోదు చేయవద్దని అధికారులకు మీరు ఇన్‌స్ట్రక్షన్స్ ఇస్తే ఎలా? పోతే ఒక ఆరు లక్షలు పోతాయి కదా, ఒకరైతు కుటుంబానికి సాయం చేసిన వాళ్లవుతారు కదా !

శ్రీ కె. తారక రామారావు: అధ్యక్షా, గౌరవ ప్రతిపక్షనాయకులు ప్రభుత్వం ఫెయిలైందని, రైతులకు భరోసా కల్పించలేదంటున్నారు. గౌరవనీయులు రహదార్లు, భవనాల మంత్రి గారు సభముందు ప్రవేశపెట్టిన నోట్‌ను సావధానంగా వారు కానీ విని ఉంటే ప్రభుత్వం ఎన్ని కార్యక్రమాలు చేస్తోందో వారికి తెలుసుకునే అవకాశం ఉండేది. కేవలం విమర్శ కోసమే వారు మాట్లాడుతున్నారు. ఈరోజు రైతు ఆత్మహత్యల గురించి అందరమూ బాధపడుతున్నాము. కానీ ప్రభుత్వం ఏం చేసిందో ఒకసారి వారు గుర్తుంచుకోవాలని కోరుతున్నాను. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వ హయాములో రైతులు చనిపోతే రూ.1.50లక్షల నష్ట పరిహారమిచ్చింది. ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత ఆ పరిహారాన్ని నాలుగు రెట్లు అంటే ఆరు లక్షల రూపాయలు చేయడమైంది. ఆ సందర్భంగా ముఖ్యమంత్రిగారు ఒక్కటే మాట చెప్పారు. ఆరు లక్షల రూపాయల్లో లక్ష రూపాయలు అప్పులకు పోను మిగతా ఐదు లక్షల రూపాయలను నేరుగా ఆ కుటుంబానికి ఉండాలనే ఉద్దేశంతో చేశారు. మొదట ఐదు లక్షల రూపాయలు పరిహారమివ్వాలని ప్రతిపాదన వస్తే దానిని ఆరు లక్షల రూపాయలకు చేసిన ఘనత ఈ ప్రభుత్వానికే దక్కింది. 2650మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారని మళ్ళీ వారే అన్నారు. మా దగ్గర ఈ అంకెలు ఉన్నాయి. ఇవి ఎన్.సి.ఆర్.బి.ఓ నుంచో, మరొకచోట నుంచో గానీ తీసుకుని ఉంటారు.

అధ్యక్షా, ఎప్పుడైనా, ఏ ప్రభుత్వమైనా ప్రాథమిక విధి ఇది. వారి హయాములో ఏవిధంగానైతే జరిగిందో, అదే విధంగా డివిజను లెవల్‌లో డి.ఎస్.పిగారు, ఆర్.డి.ఓగారు, అక్కడుండే వ్యవసాయ అధికారిగారు, ఏడిఏగారు సభ్యులుగా ఉన్న కమిటీ ఏది రైతు ఆత్మహత్యో, ఏది కాదో నిర్ధారించి ప్రభుత్వానికి నివేదిస్తుంది. దానికనుగుణంగానే నష్ట పరిహార కార్యక్రమాలుంటాయి. గత పాలకులు మాకు వారసత్వంగా చాలా వదిలిపెట్టి పోయారు. అందులో రూ.490కోట్ల ఇన్‌పుట్ సబ్సిడీ బకాయిలు వారు మాకు వదిలిపెట్టి పోయారు.

గతంలో నేను శాసనసభ్యుడిగా ఉన్నప్పుడు, పోచారం శ్రీనివాసరెడ్డిగారు, హరీష్‌రావుగారు, రాజేందర్‌గారు, మేమందరమూ శాసనసభ్యులుగా అప్పటి ముఖ్యమంత్రిగారి ఛాంబర్ ముందు ధర్నా చేశాము. అయ్యా! మీరు ఆంధ్రా రైతులకేమో నష్టపరిహారమిచ్చినారు. నీలం తుఫానువల్ల, జల్ తుఫానువల్ల ఇబ్బందిపడ్డ రైతులు ఇక్కడున్నారు. కేవలం రూ.490కోట్లు విడుదల చెయ్యి మహానుభావా అంటే బయటికొచ్చి మా కాళ్ళమీద కాళ్ళు పెట్టి తొక్కుకుంటూ ముఖ్యమంత్రి పోయారు కానీ ఒక్క పైసా కూడా విడుదల చెయ్యలేదు. ఆ రూ.490కోట్ల రూపాయల్ని విడుదల చేసింది తెలంగాణ ప్రభుత్వం. అన్నింటికన్నా ముఖ్యం తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తరువాత ఇక్కడ రైతాంగానికి జరిగిన అతి గొప్ప ప్రయోజనం.

అధ్యక్షా, వారు చాలా సింపుల్‌గా ప్రభుత్వం ఫెయిల్ అయ్యిందని అభాండం వేస్తే ప్రభుత్వం ఊరుకోవడానికి సిద్ధంగా లేదు. అభాండాలేసి సమాధానం వివరణ రాకూడదంటే కరెక్టు కాదు అధ్యక్షా. తెలంగాణలో ఉన్నది విద్యుత్ ఆధారిత వ్యవసాయం. ఇరవై అయిదు లక్షల పైచిలుకు బోర్‌వెల్స్ ఉన్నాయి. వాటికి వారు పవర్ మంత్రిగా ఉన్నప్పుడు రెండు గంటలు, రెండు గంటలు, రెండు గంటలు చొప్పున ఇన్‌స్టాల్‌మెంట్లలో కరెంటు ఇస్తే తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తరువాత పట్టపగలు తొమ్మిది గంటలు నాణ్యమైన విద్యుత్తు ఇస్తున్న ఘనత తెలంగాణ ప్రభుత్వానిదే.

అధ్యక్షా వారి హయాములో విత్తనాలు, ఎరువుల కోసం రైతులు క్యూలో నిలబడి ఆనాడు అవస్థలు పడితే, వారి కామారెడ్డి నియోజకవర్గానికి పక్కనే ఉండే ఎల్లారెడ్డిపేట మండలంలోని మునికే ఎల్లయ్య అనే ఒక దళిత రైతు 2012 సంవత్సరంలో యూరియా బస్తా కోసం క్యూలో నిలబడి, నిలబడి చివరికి విధిలేని పరిస్థితిలో అక్కడే సొమ్మసిల్లి పడిపోయి చనిపోయాడు. ఈ రోజు పెద్దనోట్ల రద్దుతో డబ్బుల కోసం ప్రజలు ఏవిధంగానైతే ఇబ్బందులు పడుతున్నారో ఆనాడు యూరియా కోసం క్యూలో నిలబడినవారు చివరికి ఆకలైతే క్యూలో చెప్పులు పెట్టి, తినొచ్చి మళ్లీ నిలబడేవారు. ఆనాడు యూరియా కోసం, విత్తనాల కోసం రైతులను క్యూలలో నిలబెట్టిన ఘనత వారిదే. ఈరోజు ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత ఎక్కడైనా యూరియా బస్తాలు, విత్తనాల కోసం క్యూలెన్ను ఉన్నాయా?ఇంత చక్కగా బ్రహ్మాండంగా ముందుకు పోతుంటే విమర్శిస్తున్నారు. తాము రూ.4000కోట్లు సింగిల్ స్ట్రోక్‌లో ఇచ్చినామన్నారు. మీరు రూ.4000కోట్లు ఒక్కసారి ఇచ్చారు. మరి రెండేళ్ళ నుంచి ప్రతి సంవత్సరం రూ.4000కోట్ల చొప్పున ఇస్తున్న ఈ ప్రభుత్వం ఎంత పెద్ద ఎత్తున రైతులకు సహాయం చేస్తోందో ఆలోచించాలని కోరుతున్నాను.

ఆనాడు రైతులు పండించిన ధాన్యాన్ని ఎక్కడైనా నిల్వపెట్టుకోవాలంటే గోదాములు లేవు. అయితే 17లక్షల మెట్రిక్ టన్నుల గోదాముల నిర్మాణాన్ని రూ.1000కోట్లతో చేపట్టింది ఈ ప్రభుత్వం అని నేను ప్రతిపక్ష నాయకుల గారికి గుర్తుచేస్తున్నాను. ఇన్ని రకాలుగా వ్యవసాయానికి, వ్యవసాయదారులకు అండగా నిలబడితే అదంతా మర్చిపోయి ఒకే ఒక్క మాటలో ఈ ప్రభుత్వం

ఫెయిలైపోయింది, రైతుల్లో విశ్వాసం కలిగించలేకపోయిందంటే ఏ రకంగా సబబో పెద్దలు ఆలోచించాలని కూడా కోరుతున్నాను.

శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్: అధ్యక్షా, వారికి మాట్లాడడానికి ఇంకొక గంట ఇవ్వండి మాకేమీ అభ్యంతరం లేదు. కానీ అంతే సమయము మాకు కూడా కేటాయించాలి. ఆయనని మాట్లాడవద్దని చెప్పే హక్కు మాకు లేదు. తప్పకుండా కె.టి.ఆర్‌గారికి మాట్లాడడానికి ఇంకా గంట ఇవ్వండి. కానీ అదే విధంగా మాకు కూడా గంట సేపు ఇవ్వాలి. ఆయన శాఖకు సంబంధం లేకున్నా దీనికి జవాబు ఇస్తున్నారు. ఆయనకు ఇచ్చే హక్కుంది. ఇవ్వండి. నేను కూడా ప్రతిపక్ష నాయకులుగా ఉన్నాను. కాబట్టి నేను అడుగుతున్నాను.

(అంతరాయం)

ఆయనకు హక్కు ఉన్నదని నేనే అంటున్నాను. నాకు కూడా అంతసేపు ఇవ్వాలి. అధ్యక్షా, నేను డెఫినెట్‌గా ఆన్ రికార్డ్ అంటున్నాను, ఈ ప్రభుత్వం ఆత్మహత్య చేసుకున్న రైతులకు ఎక్స్‌గ్రేషియా ఇచ్చే విషయంలో ఫెయిలైపోయింది. భరోసా ఇప్పించేందుకు ఫెయిలైపోయింది. పెద్దలు మంత్రివర్యులు కె.టి.ఆర్‌గారు మాట్లాడుతూ, షబ్బీర్ అలీగారు ఇన్‌స్టాల్‌మెంట్‌లో కరెంటు ఇచ్చామన్నారు. అయ్యా! మా *** మేము ఇచ్చిన పుణ్యం వల్లనే..

(అంతరాయం)

మిస్టర్ ఛైర్మన్: సైలెన్స్. . . ప్లీజ్. . . దయచేసి ఎవరూ ఎవరికి *** పెట్టలేదు. పోరాటాల ద్వారా తెలంగాణ వచ్చింది. దయచేసి ఆ విషయాన్ని గుర్తిస్తే మంచిది.

(అంతరాయం)

మిస్టర్ ఛైర్మన్: *** అనే పదం వాడటం మర్యాదకరం కాదనే విషయాన్ని గుర్తుపెట్టుకోవాలి.

(అంతరాయం)

శ్రీ కె. తారక రామారావు: నిన్న శాసనసభలో అక్కడి ప్రతిపక్షనాయకుడేమో తెలంగాణ ఇచ్చి పొరపాటు చేశామని, ప్రజా ఉద్యమాలను అణచివేస్తే బాగుండేదని ఆయన అంటారు. ఇక్కడ ప్రతిపక్షనాయకుడేమో మేము ఇచ్చిన *** అని అంటారు. అధ్యక్షా, తెలంగాణ ఇందాక తమరు చెప్పినట్లు ఎవరి *** కాదు. ఎవరి దయ కాదు. ప్రజలు పోరాటం చేస్తే పాలకుల మెడలు వంచి ప్రజలు తెచ్చుకున్నారు తప్ప ఎవరి ***భిక్ష, ఎవరి దయాదాక్షిణ్యాలతో తెలంగాణ రాలేదు. ఇక్కడ ప్రతిపక్ష నాయకుడు, అక్కడ ప్రతిపక్షనాయకుడు ఏమన్నా ప్రజలు ఏమనుకుంటున్నారనేది

*** Expunged as ordered by the Chair

ముఖ్యం. అందుకే ఇవాళ ఆ ప్రజలే కె.సి.ఆర్‌గారిని, టి.ఆర్.ఎస్ పార్టీని విశ్వసించి ఈ కొత్త రాష్ట్రాన్ని ఆయన చేతిలో పెట్టారు తప్ప అరవై ఏండ్లు పరిపాలన చేసినా రైతులకు కనీసం కరెంటు కానీ, విత్తనాలు కానీ, ఎరువులు కానీ ఇవ్వలేని అశక్తత వారికున్నది కాబట్టే వారిని పక్కనపెట్టి టి.ఆర్.ఎస్ పార్టీకి ఇచ్చారనే విషయాన్ని గౌరవ ప్రతిపక్ష నాయకులు గుర్తు పెట్టుకోవాలని నేను గుర్తుచేస్తున్నాను.

మిస్టర్ ఛైర్మన్: *** అనే పదం రికార్డుల నుంచి తొలగించబడింది.

శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్: తొలగించేయండి. నాకు అభ్యంతరం లేదు. అధ్యక్షా మీరు ఉద్యమంలో ఉన్నప్పుడు 1260 మంది యువకులు అమరులైనారని ఈ సభలో, ఆ సభలో అన్నారు. కొంతమంది 2500 అన్నారు. చివరికి 1260 అని అధికారికంగా అన్నారు. ఇవాళ నేను అడుగుతున్నాను. తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న శ్రీకాంతాచారి లాంటి యువకులు ఆత్మహత్య చేసుకుంటే కుటుంబానికి కేవలం రూ.10లక్షలు ఇచ్చి చేతులు దులుపుకున్నారు. గొప్ప పని చేశామని మీరంటున్నారు.

మిస్టర్ ఛైర్మన్: దయచేసి ఉద్యమం మీద మాట్లాడేది ఉంటే ఇంకొక చర్చలో మాట్లాడదాం. ఇప్పుడు వ్యవసాయం మీద మాట్లాడదాం. దయచేసి దానిమీద మాట్లాడండి.

(అంతరాయం)

దయచేసి ఒక సందర్భం వచ్చింది ఆవిధంగా మాట్లాడారు. దానిని క్లోజ్ చేయండి. ఇప్పుడు వ్యవసాయం మీద మాట్లాడండి.

శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్ః కేవలం పది లక్షలు ఇచ్చి చేతులు దులుపుకుంటారా?

శ్రీ పాతూరి సుధాకర్ రెడ్డిః పది లక్షలు చిన్న ఎమౌంటా?

(అంతరాయం)

శ్రీ కె. తారక రామారావు: ఈ రోజు కాంగ్రెస్‌పార్టీ కూడా అమరవీరుల గురించి మాట్లాడుతుంటే మాకు నవ్వు వస్తోంది. ఎవరివల్ల అమరులయ్యారు? ఈ రోజు హంతకులే సంతాపం వ్యక్తం చేసినట్లు వీళ్ళు అమరవీరుల గురించి మాట్లాడేదేంటి నాకు అర్థంకాదు. అమరవీరుల పేరు ఎత్తే నైతిక హక్కు ఈ పార్టీకి కానీ, ఆ నాయకులకు కానీ లేదు. ఎవరివల్ల అమరులయ్యారు ఈ యువకులంతా? 1956లో ఆనాడు తెలంగాణకు, ఆంధ్రకు బలవంతపు పెళ్ళి చేసింది ఈ పార్టీ కాదా?

*** Expunged as ordered by the Chair

**12.40 ម.** అధ్యక్షా, 1969లో 379మందిని పిట్టల్ని కాల్చినటు కాల్చింది ఈ పార్టీ కాదా అధ్యక్షా. 2004 నుండి 2014వరకు మాట ఇచ్చి తప్పి, తాత్సారం చేసి విధిలేక చివరికీ ఇవ్వకపోతే ప్రజలు ఏమి చేస్తరో తెలుసు కాబట్టి, విధిలేక అనివార్యంగా ఎంతోమంది చావును కళ్లజూసి ఆనాడు రాజకీయ ప్రయోజనాలు ఆశించి ఇచ్చారు తప్ప, వీళ్లా అధ్యక్షా అమరవీరుల గురించి మాట్లాడేది. పెద్ద గొంతు వేసుకొని మాట్లాడంగానే ఏమి అయిపోదు. ఒకరోజు కావాలంటే మీరు అవకాశం ఇవ్వండి. రోజంతా చర్చ పెట్టండి. అమరవీరులేంది, తెలంగాణ ఉద్యమం ఏందీ, ఎవరు ఎక్కడ ఉన్నారు, ఎవరి పాత్ర ఏమిటీ, ఎవరి ఎత్తెంత, ఎవరి లోతెంత అన్నీ కూడా తేల్చుకుందాం. కానీ, ఈ రకంగా అమరవీరుల గురించి కాంగ్రెస్ మాట్లాడితే.. పెద్దలు చెబుతారు అధ్యక్షా, వంద ఎలుకలు ఉన్న పిల్లి తీర్థ యాత్రలకు బయలు దేరిందంటా, అలా ఉంది వీళ్ల తీరు. దయచేసి ఈరకంగా వీరు సంభాషణ ఏమైనా కొనసాగించదలుచుకుంటే తమరు ఒకరోజు మొత్తం అవకాశం ఇవ్వండి. తప్పకుండా మాట్లాడుతాము. కానీ, ఈరోజు సబ్జెక్ట్ మీద మాట్లాడితే మేము సమాధానం ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నాం. లేదు మేము సబ్జెక్ట్ మాట్లాడం, సబ్జెక్ట్‌లో చెప్పడానికి ఏమీ లేదు. కాబట్టి ఇంకో విషయం మాట్లాడుతామంటే వారి ఇష్టం.

మిస్టర్ చైర్మన్ : వ్యవసాయం మీద మాట్లాడండి. నోట్ పైన మాట్లాడండి.

శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్ : అధ్యక్షా, గౌరవ సభ్యులు శ్రీ పాతూరి సుధాకర్ రెడ్డి గారు ఏమన్నారంటే, రూ.10లక్షలు ఇచ్చిందే గొప్ప, తక్కువ అమౌంటా అని అన్నారు. అంటే అమరవీరులకి ఇచ్చే రెస్పెక్ట్ ఇది. సిగ్గుండాలా, ఏం మాట్లాడుతున్నారు. వారికి పది లక్షలు ఇస్తే గొప్పనా, టిఆర్ఎస్ ప్రభుత్వం ఇంట్లో నుండి ఇచ్చిందా?

మిస్టర్ ఛైర్మన్ : ఒకవేళ అట్లాంటి మాటలు ఉంటే తొలగిస్తారు. ప్రతిపక్షనాయకులుగా మీరు కూడా సిగ్గు అనే పదాలు, వ్యక్తిగతమైన పదాలు వాడడం మర్యాదకరం కాదు. వాటిని కూడా తొలగించడం జరుగుతుంది.

శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్ : అధ్యక్షా, ఇన్‌పుట్ సబ్సిడీ విషయం గురించి మాట్లాడుతున్నాను. ప్రెసిడెంట్ రూల్ ఉన్నప్పుడే ఆ నిధులు వచ్చాయి. ఒకసారి ఫైల్ తెప్పించుకొని చూడాలని మీద్వారా ప్రభుత్వానికి తెలియజేస్తున్నాను. కేంద్ర ప్రభుత్వం నుండి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కి ఇన్‌పుట్ సబ్సిడీ నిధులు ఎప్పుడు వచ్చాయనేది చూడండి. రేపు శాసనసభలో కూడా పెట్టండి. రాష్ట్రపతి పాలన ఉండి కొత్త ప్రభుత్వం ఏర్పడుతున్న తరుణంలో గవర్నర్ గారు ఆ ఫైల్‌ను రిటర్న్ పంపించిన సంగతి ఫైల్‌నెంబరుతో సహా డాక్యుమెంట్స్ ప్రూఫ్స్ నా దగ్గర ఉన్నాయి.

ان الفاظ کو حذف کر دیا جاتا ہے۔

جناب پاتوری سدھاکر ریڈی (Janab Paturi Sudhakar Reddy): ان الفاظ کو حذف کرنے میں کوئی بات ہے کیا؟

శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్ : కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలలో కాంగ్రెస్ పార్టీ ఉన్నప్పుడే ఆ నిధులు వచ్చాయి కానీ, పంచలేదు. టిఆర్ఎస్ ప్రభుత్వం వచ్చిన తరువాత ఇన్‌పుట్ సబ్సిడీ రూ.400 కోట్లు ఇచ్చిన మాట వాస్తవమే. అయితే, డబ్బులు ఎప్పుడు రిలీజ్ అయినాయి? రాష్ట్రపతి పాలన ఎప్పుడు వచ్చిందనే దానిని పరిశీలించండి.

రెండవ విషయమేమంటే – కేంద్ర ప్రభుత్వం నుండి ఇన్‌పుట్ సబ్సిడీ కింద రూ.790 కోట్లు వస్తే దానిని ఇంతవరకూ రైతులకు ఎందుకు ఇవ్వలేదని నేను తమ ద్వారా వ్యవసాయ శాఖా మంత్రిగారిని అడుగుతున్నాను. తక్షణమే రైతులకు వచ్చినటువంటి ఇన్‌పుట్ సబ్సిడీ రూ.790 కోట్లు రైతులకు చెల్లించాలని నేను డిమాండ్ చేస్తున్నాను. ఈసారి రైతులు పత్తి పంట వేయవద్దు అని ప్రచారం చేశారు. పత్తి వలన రైతులు నష్టపోతున్నారు, పత్తికి ఎమ్.ఎస్.పి. రావడం లేదని జిల్లా, జిల్లాకు తిరిగి ప్రచారం చేశారు, ప్రకటనలు ఇచ్చారు. నేను తుమ్మల నాగేశ్వర రావు గారిని అడిగేదేమంటే, మీ జిల్లాలో రైతులకు రూ.5వేలకు పైన పత్తి ధర వస్తున్నదా లేదా? ఎమ్.ఎస్.పి. కాకుండా బజారులో మంచి రేటు వస్తున్నది. మరి ఈ విధంగా రైతులకు అన్యాయం చేశారా లేదా? రైతులకు పత్తి వేసుకోవద్దని ఎవరు చెప్పారు? ఆ అధికారం ఎవరు ఇచ్చారు ప్రభుత్వానికి?

రైతులకు సోయాబీన్ వేసుకోమని చెప్పారు. ఆ మాట విని రైతులు సోయాబీన్ వేసుకున్నారు. మరి ఇవాళ వాళ్ల గతి ఏమయిందో మనకు తెలుసు. వర్షం ఎక్కువ రావడంతో క్వింటాల్ రూ.600లకు కూడా ఎవరూ తీసుకోవడం లేదు. పోచారం శ్రీనివాస రెడ్డి గారి నియోజకవర్గంలో నేను వెళ్లి చూశాను. అయ్యా, రైతులు రోడ్డు పక్కన పెట్టుకుని ఉన్నారు, అక్కడ రూ.600/–లు అంటే ఎవరూ కొనడం లేదు. ఎందుకంటే, అందులో ఏ గ్రేడ్, బి గ్రేడ్, సి గ్రేడ్ అని పెట్టడం వల్ల వారికి కనీస మద్దతు ధర దొరకడం లేదు. రైతులకు రూ.4000లు వస్తేనే గిట్టుబాటు అవుతుంది. ప్రభుత్వం ఎంత పెద్ద తప్పు చేసింది. ఇది ప్రభుత్వ నిర్ణయమా లేక వ్యవసాయ శాఖా అధికారుల నిర్ణయమా? తేల్చాల్సి ఉంది. ఎందుకంటే రైతులు పత్తి వేసుకుని ఉంటే వాళ్లు రెండు సంవత్సరాల బకాయిలు తీర్చి హాయిగా, సంతోషంగా ఉండేవారు. ఆ విధంగా రైతులకు సబ్సిడీ ఇవ్వకుండా చేసిన ఘనత ఈ ప్రభుత్వానిదేనని నేను మనవి చేస్తున్నాను.

అధ్యక్షా, మీరు కేటీఆర్ గారికి అన్ని సబ్జెక్ట్స్‌పైన మాట్లాడేందుకు అవకాశం ఇచ్చారు. నేను ఇప్పుడే మొదలు పెట్టి వ్యవసాయానికి సంబంధించి మాట్లాడుతున్నాను. ఇంకా ఇన్‌పుట్ సబ్సిడీ గురించే మాట్లాడుతున్నాను. అలాగే, అధ్యక్షా, ఈ ప్రభుత్వం సీడ్ బౌల్ స్టేట్ అన్నారు. అది ఎక్కడికి పోయిందో మాకు తెలియదు. కానీ, ఈ రోజున మంత్రి వర్యులు శ్రీ తుమ్మల నాగేశ్వరరావుగారి పేరు ప్రస్తావిస్తున్నాను. ఎందుకంటే, ఆయన నోట్ చదివారు కాబట్టి. అయ్యా! నకిలీ విత్తనాలతో ఎక్కువగా ఖమ్మం, మహబూబ్‌నగర్ జిల్లాల రైతులే నష్టపోయారు. ఖమ్మం రైతులే దానికి విట్‌నెస్. ఆ నకిలీ విత్తనాల కంపెనీల మీద చర్యలు తీసుకోవాలని మా సభ్యులు ఎం.ఎల్.సి. సుధాకర్ రెడ్డి గారు స్టేట్‌మెంట్ కూడా ఇచ్చారు. అంతేకాకుండా జాయింట్ స్టేట్‌మెంట్ కూడా చూశాను. తెలంగాణ వచ్చిన తరువాత ఎవరు మోసం చేసినా వారిపై కఠిన చర్యలు తీసుకోబడును అని అన్నారు. చర్యలు తీసుకుంటే తీసుకోనివ్వండి. కానీ, రైతులు నష్టపోతున్నారు. నష్టపోయిన రైతుల ఎకరాలకు సంబంధించి కానీ, లేకపోతే, నష్టపోయిన పంటకు సంబంధించి కానీ, ఏ విధంగా మీరు ఆ రైతులను ఆదుకుంటారు? రైతులకు ఏ విధంగా లాభం చేయదలచుకున్నారో తెలియజేయాలని తమ ద్వారా గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను. ఇంకా చాలా విషయాలు ఉన్నాయి కానీ, మీరు బెల్ మీద బెల్ కొడుతున్నారు. మీకు రెస్పెక్ట్ ఇచ్చే బాధ్యత కూడా మా మీద ఉంది. తమ ద్వారా రెండు, మూడు సూచనలు చేస్తాను.

అధ్యక్షా, ఇంకా మాట్లాడవలసిన సబ్జక్టు చాలా ఉంది కానీ, తమరు చాలా సార్లు బెల్ కొట్టారు.

మిస్టర్ ఛైర్మన్ : సమయం ఎక్కువగా లేదు.

శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్ : తమరికి ఎక్కువ కష్టం కలిగించను అధ్యక్షా. పంజాబ్‌లోను, కర్ణాటకలోను రైతు కమీషన్ వేశారు. అక్కడ రైతు కమీషన్ ఏర్పాటు చేసి, దాని ద్వారా అక్కడి రైతులకు న్యాయం చేయడం జరిగింది. ఆ కమీషన్ వారిని అన్ని విధాలా ఆదుకుంటున్నది. ఆ కమీషన్ విషయమై మన ప్రభుత్వం ఒకసారి పరిశీలన చేయాలని కోరుతున్నాను. అవసరమైతే మన రాష్ట్రంలో కూడా రైతు కమీషన్‌ను ఏర్పాటు చేసి, వాటి వలన మన రైతులకు మేలు జరిగితే వాటిని కూడా చేయమని తమ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

ఋణాలకు సంబంధించి స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ విషయంలో – అయ్యా! మీరు బ్యాంకు అధికారులతో సమావేశాలను ఏర్పాటు చేస్తున్నారు, వారితో ఒప్పందాలు అవుతున్నాయి. కానీ, అమలు మాత్రం జరగడం లేదు. నేను తమ ద్వారా గౌరవ మంత్రిగారిని కోరేదేమిటంటే – అయ్యా! ముఖ్యమంత్రిగారిని ఎస్ఎల్‌బిసి మీటింగ్ తీసుకోమనండి. నాకు తెలిసినంతవరకు స్టేట్ లెవెల్ బ్యాంకర్స్ మీటింగ్ ఒకసారే జరిగింది. ఆ సమావేశాలలో గౌరవ ముఖ్యమంత్రిగారు మాట్లాడి, అందరికీ బ్యాంకు అధికారులకి ఆదేశాలు ఇవ్వాలని కోరుతున్నాను. అధ్యక్షా, ఇదేమన్నా బ్యాంకు వాళ్ళ జాగీరా? ఇది ప్రజల సొమ్ము. రైతుల సొమ్ము. వాళ్ళ డబ్బులు వాళ్ళకు ఇవ్వడానికి సమస్య ఏమిటి? ధనవంతులకేమో డబ్బులు అందుబాటులో ఉంటాయి. కానీ రైతులకు మాత్రం అందుబాటులో ఉండవా అధ్యక్షా? రూ.7,000కోట్లు తీసుకుని పెద్ద పెద్ద పారిశ్రామిక వేత్తలు పారిపోతారు. అంటే నేను ఈ ప్రభుత్వం, ఆ ప్రభుత్వం అని అనడం లేదు. బ్యాంకు అధికారులు రైతుల మీద ఎందుకు చిన్న చూపు చూస్తున్నారని తమ ద్వారా ప్రభుత్వాన్ని అడుగుతున్నాను అధ్యక్ష. మన నాయకులందరూ ఈ బ్యాంకు అధికారులపైన ఒత్తిడి తీసుకువచ్చి రైతులకు లోన్లు ఇచ్చినా, అవి రైతుల వరకు చేరడం లేదు. ఎస్ఎల్‌బిసిలో నిర్ణయించిన 50శాతం లోన్లు కూడా రైతులకి అందడం లేదు.

اس کے اوپر آپ کو اور ہم کو سوچنا ہے۔ آخری ایم صاحب SLB میٹنگ میں کسانوں کی اس کے اوپر ان کو ایک مرتبہ کرانا چیف منسٹر دیں گے تو ہم ہماری ریاست میں بینکرس کے خلاف ایکشن لیں گے بولیں کسان کو ڈر و خوف بھگانا چاہئے۔ اس وقت تک یہ بینکرز نہیں سن سکتے ہیں۔ میری یہ اپیل ہے۔ ٹی آر ایس ہو کانگریس ہو ہم بول رہے ہیں، کسان کا معاملہ ہے۔ سب ایک ہونا چاہئے۔ کسانوں کو قرض دلانے میں سب ایک ہونا چاہئے۔ کسان مر رہا ہے۔ اس کو بچانے کے لئے سب ایک ہونا چاہئے۔ یہاں ہمارے لئے پارٹی سے above ہو کر کسان کو بچانے کی بات کریں۔ ان الفاظ کے ساتھ میں آپ کا شکریہ ادا کرتا ہوں۔

శ్రీ ఉల్లోళ్ళ గంగాధర గౌడ్ : అధ్యక్షా, modernization of Agriculture including loan waiver and Payment of Input subsidy మీద గౌరవ మంత్రివర్యులు శ్రీ తుమ్మల నాగేశ్వర రావు గారు ఇచ్చిన స్టేట్‌మెంటుకి పూర్తిస్థాయిలో ఈ ప్రభుత్వాన్ని అభినందిస్తూ, మద్దతు తెలుపుతున్నాను.

అధ్యక్షా, మన రాష్ట్రంలో ముఖ్యంగా సమైక్యాంధ్ర రాష్ట్రంలో దాదాపు 60ఏళ్ళ పాటు అనేక ప్రభుత్వాలు పరిపాలించాయి. అనేక ప్రభుత్వాలలో ఆరు దశాబ్దాలుగా తెలంగాణ రైతాంగం ఎన్నో అవస్థలు పొందింది. అనేక ఉద్యమాలలో ఈ రైతాంగం గ్రామ, గ్రామాన పాలు పంచుకుంటూ, మాకు తెలంగాణ రాష్ట్రం వస్తే మేలు జరుగుతుందనే ఉద్దేశ్యంతో ఏదైతే ఉద్యమం ద్వారా తెలంగాణాను సాధించుకున్నామో, ఆ ఘనత సాధించిన మన రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ కల్వకుంట్ల చంద్రశేఖర రావు గారు తెలంగాణతో పాటు బంగారు తెలంగాణకు శాశ్వత పరిష్కారం కనుగొనాలనే ఉద్దేశ్యంతోనే ఈ వ్యవసాయానికి పెద్ద పీట వేసిన సందర్భాన్ని మీ ద్వారా తెలియజేస్తున్నాను.

వ్యవసాయ రంగాన్ని అభివృద్ధి చేయడంలో మన ముఖ్యమంత్రిగారు సమర్థులైన వారు ఎవరున్నారనేది ఆలోచించి రైతుల పట్ల అవగాహన ఉన్న వ్యక్తిగా, మన వ్యవసాయ శాఖా మాత్యులైన శ్రీ పోచారం శ్రీనివాస రెడ్డి గారిని ఎంపిక చేశారు. ఈ రెండున్నర సంవత్సరాల కాలంలో మన ముఖ్యమంత్రిగారు తీసుకున్న నిర్ణయం ప్రకారం ఇంతకు ముందు మాట్లాడినట్లుగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ పరిపాలనలో తెలంగాణ రాష్ట్రం రాక ముందు రూ.480కోట్లు ఇన్‌పుట్ సబ్సిడీ బకాయిలు ఉంటే మనకు తెలంగాణ రాష్ట్రం వచ్చిన తొలి రోజుల్లోనే ఆ రూ.480కోట్లను రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ విడుదల చేసింది కేవలం మన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వమేనని తమ ద్వారా తెలియజేస్తున్నాను.

అదేవిధంగా, ప్రకృతి వైపరీత్యాలకు సంబంధించి ఇంతకు ముందు గౌరవ సభ్యులు కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన డబ్బులు ఇంకా పంపిణీ చేయలేదని మాట్లాడారు. కొన్ని రోజులకు ముందే సుమారు రూ.350కోట్లు మన ప్రభుత్వం ఆర్డర్ ఇచ్చి, రైతుల ఖాతాలలో వేసింది. ఈ విషయాన్ని ప్రతిపక్ష నాయకులందరూ తెలుసుకోవాలని ఈ సందర్భంగా తమ ద్వారా తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, రైతాంగం 70 శాతం పైబడి ఉన్న మన రాష్ట్రంలో ముఖ్యమంత్రిగారు, మన ప్రభుత్వం ఒక్కటే ఆలోచన చేసింది. అధ్యక్షా, యునైటెడ్ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంలో గానీ వేరే ఇతర ప్రతిపక్షాల ప్రభుత్వాలలో గానీ వ్యవసాయానికి ఎప్పుడైనా ఇంత పెద్ద ఎత్తున బడ్జెట్ కేటాయించారా? వ్యవసాయ రంగానికి, ఇప్పుడు సుమారు రూ.45,000కోట్ల రూపాయలు కేటాయించడం జరిగింది. వ్యవసాయ బడ్జెట్ రూ.6,759కోట్లు, సాగునీటి శాఖకి రూ.25,000కోట్లు, మిషన్ కాకతీయకు ప్రతీ సంవత్సరం మూడు వేల కోట్లు మరియు మార్కెటింగ్‌కు ఇవన్నీ కలుపుకుని దాదాపు రూ.45,000 కోట్ల బడ్జెట్ కేటాయించారు. దేశంలో ఏ రాష్ట్రంలో కూడా బడ్జెట్‌లో ఇంత శాతం పెట్టినటువంటి దాఖలాలు ఎక్కడా లేవు.

ఇవే కాకుండా ఎన్నికలలో హామీలు ఇచ్చిన విధంగా 36.30వేల మందికి రూ.17,000కోట్లు రుణాలు మాఫీ చేసినటువంటి ఘనత కూడా టిఆర్ఎస్ ప్రభుత్వానికే దక్కుతుందని ఈ సందర్భంగా తెలియజేసుకుంటున్నాను. అన్ని రంగాలను అభివృద్ధి చేయాలి కాబట్టి, ఒకేసారి రుణాలు మాఫీ చేయకుండా, అంచెలంచెలుగా నాలుగు సంవత్సరాల కాలంలో ఋణమాఫీ చేయాలనే ఉద్దేశ్యంతో ఈ కార్యక్రమం తీసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమం పెట్టుకుని ఇప్పటికే 75శాతం రుణ మాఫీ డబ్బులు రైతు ఖాతాలలో వేసినటువంటి విషయాన్ని కూడా ఈ సందర్భంగా తెలియజేసుకుంటున్నాను.

లక్ష రూపాయల లోపు ఋణాలు పొందిన ఏ రైతును కూడా ఋణాలు తిరిగి చెల్లించాలని ఏ బ్యాంకు కూడా రైతులను కోరరాదని ప్రభుత్వం బ్యాంకులకు తెలియజేసింది. ప్రభుత్వమే రుణం, వడ్డీ చెల్లిస్తుందని చెప్పింది. మిగతా ఇన్‌స్టాల్‌మెంట్స్ కూడా ప్రభుత్వమే చెల్లిస్తుందని బ్యాంకులకు చెప్పడం జరిగింది.

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మా జిల్లాలోని ఆర్మూరు ప్రాంతంలోని ఎర్ర జొన్న రైతులు ఎర్ర జొన్న పంటల మీద రుణ బకాయిలు అడిగితే రైతుల మీద ఫైరింగ్ చేసి తూటాల వర్షం కురిపించింది. రూ.11కోట్లు ఉన్న బకాయిల్లో రూ.9.5కోట్లు చెల్లించిన ప్రభుత్వం టిఆర్ఎస్ ప్రభుత్వం అనేది మర్చిపోవద్దని ఈ సందర్భంగా మీకు తెలియజేసుకుంటున్నాను. అదే విధంగా రైతులకి సరైన మద్దతు ధర రానప్పుడు ధాన్యాన్ని గోధాములలో నిలువ చేయడానికి 60 ఏండ్ల కాలంలో 176 గోదాములు ఉంటే, ఈ రోజు తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తరువాత రూ.1,024కోట్లతో సుమారు రెండున్నర సంవత్సరాల కాలంలోనే 38.31లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని నిలువ చేసుకోడానికి గల సామర్థ్యం గల గోదాముల నిర్మాణం జరిగిన విషయం మర్చిపోవద్దు.

సహకార సంఘాల ద్వారా, ఐ.కె.పి. ద్వారా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశాము. మద్దతు ధర అనేది మన చేతుల్లోలేదు. కేంద్ర ప్రభుత్వం నిర్ణయిస్తుంది. మద్దతు ధర కోల్పోకుండా సరైన మద్దతు ధర పొందేందుకు మన ప్రభుత్వం ఐ.కె.పి., సహకార సంఘాల ద్వారా ఈ కొనుగోలు కేంద్రాలను కూడా ఏర్పాటు చేసి రైతులకు బాసటగా నిలిచింది. అధ్యక్షా, గత ప్రభుత్వం భూములకు భూసార పరీక్షలు ఎప్పుడూ చేయించలేదు. మనుషులు ఏవిధంగా ఆరోగ్య పరీక్షలు చేయించుకుని మందులు తీసుకుంటున్నారో, అదే విధంగా తెలంగాణ ప్రభుత్వం భూములకు భూసార పరీక్షలు చేయించి భూమిలో ఉన్న లోపాలను గుర్తించి దానికణుగుణంగా ఎరువులు వాడుకునే విధంగా రైతులకు హెల్త్ కార్డులను ఇస్తున్నటువంటి విషయాన్ని మర్చిపోవద్దు.

అదే విధంగా ప్యాడీకి రైతులకి మద్దతు ధర రానప్పుడు, రైతులు వారి ప్యాడీని గోదాముల్లో నిలువ చేసుకొని రైతులు వడ్డీ లేని రుణాలను పొందుతున్నారు. ఈ రోజు గోదాములలో నిలువ చేసుకున్నటువంటి సరుకులకు 75 శాతము మేర రైతులకు రుణాలిస్తున్నాము. గత ప్రభుత్వాల హయాంలో కేవలం రూ.75వేలు మాత్రమే ఇచ్చేవారు. ప్రపంచ వ్యాప్తంగా ఆధునిక వ్యవసాయం, వ్యవస్థీకరణ గ్లోబలైజేషన్ వచ్చింది. కాబట్టి ఈ రోజు మన ప్రభుత్వం వచ్చిన తరువాత ఆరు నెలల వరకూ వడ్డీ లేకుండా రూ.2లక్షలకు

మించి రుణాలు ఇస్తున్నామని తెలియజేసుకుంటున్నాను. అధ్యక్షా, భారత ప్రభుత్వం ద్వారా 1984లో నేను అగ్రికల్చర్ టూర్ వెళ్లాను. 32 సంవత్సరాల క్రితం. ఫ్రాన్స్, జర్మనీ, జపాన్ లాంటి తదితర 9 దేశాలు సందర్శించాను. అప్పుడు అక్కడ నేను 500 ఎకరాలు ఒకే రైతు వ్యవసాయం చేయడం చూశాను. ఆధునీకరణ పనిముట్లతో ఒక్కడే రైతు 1000 ఎకరాలలో ద్రాక్షతోటను పండించడం చూశాను. అప్పుడే ఆధునికీకరణమైనటువంటి పనిముట్లను వాడడం నేను ఆదేశాలలో చూశాను. ఆధునికీకరణ పనిముట్లతో ఆ కలను ఈ రోజు మన ముఖ్యమంత్రి గారు నెరవేరుస్తున్నారు.

ఈరోజు రూ.420కోట్ల వ్యయంతో ఫార్మ్ మెకానైజేషన్‌లో రైతులకు ఆధునికి వ్యవసాయ పనిముట్లు అందిస్తున్నాము. గతంలో ఎడ్లతో వ్యవసాయం చేసినప్పటికీ, ప్రస్తుత రోజుల్లో ఎడ్లతో వ్యవసాయం చేసేది కనీసం 20శాతం కూడా కన్పించడం లేదు. కాబట్టి, రైతులు ఆధునిక పనిముట్లు ఉపయోగించడానికి ఆసక్తి చూపుతున్న తరుణంలో రైతాంగానికి అవగాహన కల్పించడానికి, వారిని ప్రోత్సహించడానికి హైదరాబాద్‌లో గానీ, జిల్లా హెడ్ క్వార్టర్లో గానీ, ఇతర ప్రాంతాల్లో గానీ ప్రభుత్వం ఎగ్జిబిషన్లు నిర్వహిస్తోంది.

ఏదో రూ.20కోట్లో, 30కోట్లో తప్ప, గత ప్రభుత్వాల కాలంలో ఎప్పుడూ కూడా రూ.420కోట్ల బడ్జెట్ రైతులకు యాంత్రీకరణ పేరిట కేటాయించలేదు. అదేవిధంగా పూలు, పండ్లు, కూరగాయలు పండించుకోడానికి గ్రీన్ హౌజ్ రూపంలో ఎస్సీ/ఎస్టీలకు వంద శాతం సబ్సిడీ, బీసీలకు 90శాతం సబ్సిడీతో, ఇతర రైతులకి 75శాతంతో సబ్సిడీలు కల్పిస్తున్నారు. అందులో భాగంగా 1100ఎకరాల్లో గ్రీన్‌హౌజ్ కల్టివేట్ చేయడానికి ప్రభుత్వం మద్దతు ఇచ్చింది.

1.00 మ.

అదేవిధంగా ఈరోజు తొమ్మిది గంటల కరెంటు విషయానికి వస్తే, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఉన్నప్పుడు నేను శాసన పరిషత్ సభ్యునిగా పనిచేశాను. ఎప్పుడు కరెంటు వస్తుందో, ఎప్పుడు కరెంటు పోతుందోనని రైతులు మీటరు దగ్గర కాచుకుని కూర్చునేవాళ్లు. ఇప్పుడు ఈ ప్రభుత్వంలో పట్టపగలే రైతులకి కరెంటు ఇచ్చి ఆదుకుంటున్నటువంటి ప్రభుత్వం మన ప్రభుత్వం అని నేను చెబుతున్నాను. విత్తన భాండాగారంగా తెలంగాణ రాష్ట్రాన్ని మార్చాలనే ఆలోచనతో ఈనాడు సీడ్ బౌల్ ఆఫ్ ఇండియా అనే దిశగా మన ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. గతంలో సమైక్యాంధ్రప్రదేశ్‌లో ఒకసంచి విత్తనాలు, ఎరువుల కొరకు రైతులు లైన్‌లలో ఎదురుచూసి తీసుకునేవాళ్లు. ఈనాడు తెలంగాణా వచ్చిన తరువాత రైతులకు ఎరువులు, విత్తనాలు సమృద్ధిగా అందేలా ప్రభుత్వం చేస్తున్నది.

కల్తీ విత్తనాలకు సంబంధించి 2,556 మంది మీద కేసులు నమోదు చేశారు. 17 క్రిమినల్ కేసులు పెట్టారు. 5 కమిటీల మీద పి.డి. యాక్టును పెట్టారు. గతంలో ఎప్పుడూ ఈ విధంగా పారిశ్రామిక వేత్తల మీద పి.డి. యాక్టును పెట్టలేదు. కోటి యాభై లక్షలను వసూలు చేసిన ఘనత ఈ ప్రభుత్వానిదేనని నేను మనవి చేస్తున్నాను. అదేవిధంగా మైక్రో ఇరిగేషన్ విషయంలో ఎస్సీ, ఎస్టీలకు నూరు శాతం సబ్సిడీ, సన్నకారు, చిన్నకారు రైతులకు 90 శాతం, ఇతర రైతులకు 80 శాతం ఇస్తున్నారు. హార్టీకల్చర్ కార్పొరేషన్‌ను కూడా ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఎప్పుడైతే మార్కెట్‌లో డిమాండ్ ఉండదో అప్పుడు రైతులనుండి కార్పొరేషన్లు కొనుగోలు చేసి రైతులకు గిట్టుబాటు ధర కల్పించేవిధంగా ముఖ్యమంత్రిగారు తీసుకున్న నిర్ణయం ఎంతో మంచిదని తెలియజేస్తున్నాను.

రైతులు పంట నష్టపోతే ఆత్మహత్య చేసుకోవాలని ఎవరూ కోరుకోరు అధ్యక్షా. ఎన్నో కారణాలతో మెట్టప్రాంతాలలోని రైతులు ఆదాయం లేక, ఆదాయం రాక బ్యాంకులలో రుణాలు కూడా తీర్చలేని పరిస్థితుల్లో ఆత్మహత్య చేసుకున్నవారికి గతంలో లక్షా యాభైవేలు ఇచ్చారు. ఈనాడు రూ.6 లక్షలు నష్టపరిహారం ఇచ్చి ఆ కుటుంబాలను ఆదుకుంటున్నారు. రాష్ట్ర ఉభయ సభల ద్వారా కేంద్రాన్ని కోరుతూ పంటల బీమాను కొనసాగించాలని కోరాము. అకాల వర్షం, వడగండ్ల వానద్వారా నష్టపోయిన రైతులకు మాత్రమే నష్టపరిహారం వస్తున్నది. కానీ, మన రాష్ట్రంలో నాలుగైదు జిల్లాలలో గ్రామాలవారీగా ఒక యూనిట్‌గా తీసుకోవాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఆ విధంగా రైతాంగానికి కొన్ని జిల్లాల్లో ఈ పథకాన్ని అమలు చేస్తున్నది.

మన ప్రభుత్వం రైతులకు బాసటగా నిలిచి, వారికి భరోసా కల్పించే విధంగా రైతులు వ్యవసాయం చేసి లాభాలార్జించే విధంగా రైతులకు చేయూతనిస్తున్నది. గతంలో వ్యవసాయమంటే భయపడినవాళ్లు ఈనాడు సంతోషంగా వ్యవసాయం చేస్తూ పండగ చేసుకుంటున్నారు. అన్ని వ్యవసాయ పంటలకు మద్దతు ధర కల్పిస్తున్నది కాబట్టే ఇటువంటి వాతావరణం ఉన్నది. ఈనాడు 1311 మంది వ్యవసాయ విస్తరణాధికారులు, 120 వ్యవసాయాధికారులు, 75 మంది హార్టీకల్చర్ అధికారులు ఉన్నారు. గతంలో డివిజన్‌కు ఒక అధికారి ఉంటే, ఈనాడు మండలానికి ఒక అధికారి ఉండాలనే నిర్ణయం తీసుకున్న ఏకైక ప్రభుత్వం మన టిఆర్ఎస్ ప్రభుత్వం అని నేను మనవి చేస్తున్నాను.

రైతాంగానికి ఎంత చేసినా తక్కువే. 70 శాతం మంది వ్యవసాయం మీద ఆధారపడిన దేశం, రాష్ట్రం మనది. ఇరిగేషన్,

వ్యవసాయం మీద రూ.45వేల కోట్లు ఖర్చుపెట్టే ప్రభుత్వం దేశంలో మరెక్కడైనా ఉన్నదంటే అది మన తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వమేనని చెబుతున్నాను. గతంలో నష్టపోయిన రైతులు ఈనాడు ప్రతి పంటను సంతోషంగా వేసుకుంటున్నారు. ఇంతకుముందు గౌరవ సభ్యులు మాట్లాడుతూ, ప్రతి పంటను వేసుకోవద్దని చెప్పారని అన్నారు. అంటే, దానికి మద్దతు ధర కేంద్ర స్థాయిలో చాలా తక్కువ ఉన్నదని ఆ విధంగా చెప్పారు. అంతేగానీ వేరే విధంగా ప్రతిపక్షసభ్యులు అర్థం చేసుకోవద్దని కోరుతున్నాను. ఏ సంవత్సరం మార్కెట్‌లో ఏ పంటకు ఎంత ధర ఉన్నదనేది రైతుకు చెప్పవలసిన అవసరం ప్రభుత్వానికి ఉన్నది. పసుపు ధర క్వింటాల్ రూ.17,000 ఉండేది, కొన్ని రోజుల తరువాత రూ.10,000లు తరువాత రూ.5,000లకు పడిపోయింది. ఆ విధంగా ఉంటుంది. కాబట్టి ఈ ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలన్నీ కూడా రైతులకు ఊరట చేకూర్చేవేనని గతంలో ఇవన్నీ దండగ అన్నవాళ్లందరకీ, ఇటువంటి కార్యక్రమాలన్నీ పండగ అని నేను మనవిచేస్తున్నాను.

గత సంవత్సరం అనావృష్టి ఉన్నా, ఈ సంవత్సరం భారీ వర్షాలు పడి రైతులకు రెండు సంవత్సరాల వరకూ పంటలు పండించుకునే పరిస్థితి నెలకొని ఉన్నదని నేను చెబుతున్నాను. ముఖ్యమంత్రిగారు ఆయుత ఛండీయాగం చేయడంతో మంచి వర్షాలు పడి రైతులు మంచి పంటలు పండించుకునే ఆస్కారమేర్పడింది. ప్రభుత్వం ఇన్ని వేల కోట్లు రైతులకు ఖర్చు చేస్తూ వారి అభివృద్ధికి బాసటగా ఉన్నందుకు నేను అభినందిస్తూ, నాకు అవకాశం కల్పించినందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. జై తెలంగాణా.

శ్రీ ఎన్. రామచంద్ర రావు : అధ్యక్షా, లఘు చర్చలో భాగంగా వ్యవసాయం మీద మాట్లాడేందుకు అవకాశం ఇచ్చినందుకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఈరోజున ఈ అంశం మూడు భాగాలుగా విభజించబడింది. ఒకటి ఇన్‌పుట్ సబ్సిడీ, రెండు లోన్ వేవర్, మూడవది ఆధునికీకరణ. వీటిల్లో కరవు మండలాలకు సంబంధించి రాష్ట్రప్రభుత్వం 231 మండలాలను కరవు మండలాలుగా గుర్తించి నివేదిక పంపగా ఆ మేరకు కేంద్రం ప్రకటించింది. రాష్ట్రం అడిగినదాంట్లో రూ.791కోట్లు ఇన్‌పుట్ సబ్సిడీ కేంద్రం మంజూరు చేసింది. దాదాపు రూ.231 మండలాలల్లో నష్టపోయిన వారికి ఒక ఎకరానికి రూ.10,000 చొప్పున ఇవ్వాలనే లెక్క ఉన్నప్పటికీ, ఈనాటికీ ఇన్‌పుట్‌సబ్సిడీ డిస్‌బర్స్ కాలేదనే ఆరోపణలు వస్తున్నాయి. దానిపై రైతులు కూడా ఆందోళన చెందుతూ మాకు చెప్పారు. ఎందుకు ఆలస్యమవుతున్నది? రాష్ట్రప్రభుత్వానికి చేరిన సొమ్ము రైతులకు ఎందుకు అందడంలేదనే విషయాన్ని ప్రభుత్వం చెప్పాలి.

వ్యవసాయ అధికారుల విషయానికి వస్తే రైతుకు ఎంత నష్టం జరిగిందనే విషయంపై అసెస్ చేయడంపై ప్రస్తుత ఉన్న సిబ్బంది సరిపోరు. జిల్లాలలో వ్యవసాయ అధికారులను గానీ, నిపుణుల సంఖ్య పెంచితే తప్ప రాబోయే రోజులలో వ్యవసాయ రంగంలో జరుగుతున్న నష్టాన్ని అసెస్ చేసే వీలుండదు. అధికారుల సంఖ్య పెరిగితేనే మనకున్న కొత్త జిల్లాలకు సంబంధించి అసెస్‌మెంట్ చేసేందుకు వీలుంటుంది. రైతులను కాపాడే బాధ్యత, వారికి భరోసా కలిగించాల్సిన అవసరం అన్ని రాజకీయ పార్టీలకు ఉన్నది. అనేకమంది రైతులు ఈ రాష్ట్రం ఏర్పడిన తరువాత కూడా చాలామంది ఆత్మహత్యలు చేసుకున్నారు. ఇదే సభలో ఆనాడు మనం అందుకు గల కారణాలను చర్చించాము. రైతులకు కౌన్సిలింగ్ చేయడానికి అనేకమార్గాలు తీసుకోవాలని చెప్పాము. ఆత్మహత్య చేసుకున్న రైతులకు నష్టపరిహారం అందిందా లేదా అనే విషయాలు మాకు తెలియాల్సిన అవసరం ఉన్నది.

ఈ రోజు మనం రైతుల రుణ మాఫీ గురించి ఏదైతే మాట్లాడుతున్నామో, దాని గురించి వాస్తవానికి రైతులకు లక్ష రూపాయలను నాలుగు విడతలుగా రుణ మాఫీ చేస్తామని అన్నారు. అయితే ఇప్పటి వరకు కూడా దాని మీద క్లారిటీ లేదు. తెలంగాణ వచ్చిన తరువాత రెండున్నర సంవత్సరాల నుండి రైతులు మా లోను మాఫీ అవుతుందని ఎదురు చూస్తున్నారు. చాలా మంది రైతులు మా పాసుబుక్‌లు మాకు ఇవ్వడం లేదు, బ్యాంకులో ఉండి పోయాయి, మాకు కొత్త లోన్లు రావడం లేదనే గందరగోళంలో ఉన్నారు. అటువంటి పరిస్థితి కలుగకుండా ఒక స్పష్టమైన సంకేతాన్ని బ్యాంకు అధికారులకి ఇవ్వాల్సిన అవసరముంది.

అదే విధంగా ఈ రోజు మనం modernization గురించి మట్లాడుతున్నాం. India is agriculture based country. అందులో తెలంగాణ ఎక్కువగా వ్యవసాయ రంగం. హైదరాబాద్ చుట్టుప్రక్కల తప్ప, యావత్తు తెలంగాణ మొత్తం మీద రైతులు వ్యవసాయం మీద ఆధారపడి ఉంటారు. అలాగే పాలి హౌసెస్ మీద ప్రభుత్వం మంచి నిర్ణయాలు తీసుకుంటుంది. కానీ ఎవరైతే పాలి హౌసెస్ మీద ఉత్సాహం చూపిస్తున్నారో ఆ రైతులకు అటువంటి సబ్సిడీ దొరుకుతుందా, లేదా? ఒకవేళ సబ్సిడీ పెంచే అవకాశాలు ఉన్నట్లయితే చాలా మంది రైతులు ఈ పాలి హౌసెస్ పథకంలో చేరడానికి అవకాశముంటుంది. అందులో భాగంగా నూతనమైనటువంటి agriculture produceకి వెళ్లవచ్చు. అలాగే మన తెలంగాణ భూములు ఏవైతే ఉన్నాయో, అవి హార్టీకల్చర్‌కి చాలా మంచి భూములు. అయితే హార్టీ కల్చర్ ఫామ్స్ కూడా మన దగ్గర

చూస్తున్నాము. అయితే మనం వాడేటువంటి conventional techniques ఏవైతే ఉన్నాయో అవి సరిపోవు. వ్యవసాయాన్ని అభివృద్ధి చేయడానికి మోడ్రన్ టెక్నిక్స్ వాడవలసిన అవసరం ఉంటుంది.

గతంలో ఇదే హౌస్‌లో దీని గురించి మాట్లాడడం జరిగింది. ఆరోజు కేంద్ర ప్రభుత్వం దూరదర్శన్ నుంచి కిసాన్ ఛానల్ ద్వారా రైతులకు ఎడ్యుకేట్ చేయడం జరిగిందో, అటువంటి ప్రయత్నం మన రాష్ట్ర ప్రభుత్వం మొబైల్ వ్యాన్స్ ద్వారా జిల్లాల్లోని గ్రామాలకు వెళ్లి, అక్కడున్నవంటి రైతులకు మోడ్రన్ టెక్నిక్స్, జియో మ్యాపింగ్ ద్వారా ఎటువంటి భూములలో ఎలాంటి పంటలు పండుతాయి, ఏ ఏ ప్రాంతాలలో ఎటువంటి పంటలు పండుతాయనే ఒక అవగాహన కల్పించే బాధ్యత ప్రభుత్వం తీసుకోవాల్సిన అవసరముంది.

ఈ మధ్యనే వార్తా పత్రికలలో చూడడం జరిగింది. Not only modernization of agriculture but also modern thinking should enter into the minds of young people. ఈరోజున యువకులు చాలా మంది పరిశ్రమలు పెడుతున్నారు. ఇంకొంతమంది సాఫ్ట్‌వేర్ ఉద్యోగాలు చేస్తున్నారు. కాబట్టి వారిని వ్యవసాయం వైపు వచ్చే విధంగా అట్రాక్ట్ చేయాల్సిన అవసరముంది. ఎందుకంటే వాళ్లకున్నటువంటి ఉత్సాహం, innovative methods వలన మోడ్రన్ అగ్రికల్చర్ సిస్టమ్స్‌తో మనకు ఉన్న భూములు proper utilization అయితే బాగుంటుంది. ఈ విధంగా ప్రచార సాధనాల ద్వారా రైతులకు భరోసా కలిగిస్తే బాగుంటుంది.

గత సంవత్సరం మన దేశంలో గానీ, మన రాష్ట్రంలో గానీ పప్పు ధాన్యాల కొరత ఏర్పడింది. ఇప్పటి వరకు కూడా ఇంకా ఇతర దేశాల నుంచి మనం పప్పు ధాన్యాలను ఇంపోర్ట్ చేసుకుంటున్నాం. అలా కాకుండా మన రాష్ట్రంలోనే పప్పు ధాన్యాలను పండించినట్లయితే, వాటికి మంచి ధర ఉంది కాబట్టి రైతులకు మంచి లాభాలు వస్తాయి. ఇంతకుముందు పెద్దలు మాట్లాడుతూ, తెలంగాణ మేము తెచ్చామంటే, మేము తెచ్చామని క్లెయిం చేసుకున్నారు. వాస్తవానికి కేంద్ర ప్రభుత్వం కూడా తెలంగాణ రాష్ట్రం లాగే కొత్త ప్రభుత్వం. అనేకసార్లు కేంద్ర ప్రభుత్వంతో వ్యవసాయ శాఖ మంత్రి గానీ, మన ముఖ్యమంత్రి గారు గానీ కలవడం జరిగింది. అయితే ఈరోజు నీమ్ కోటెడ్ యూరియా ఏదైతే ఉందో, అది కేంద్ర ప్రభుత్వ ఆలోచనలతో రూపొందుతోంది. గతంలో యూరియా స్కామ్ జరిగింది. కానీ ఇప్పుడు యూరియా షార్టేజి లేకుండా రైతులకు అందుబాటులో దొరుకుతుంది. కానీ, అనేక రకాలైన వ్యాపారాలతో మార్కెట్‌యార్డ్స్‌లో బ్రోకర్స్ సిండికేట్ల ద్వారా రైతులను దోచుకుంటున్నారు. దానిని అరికట్టాల్సిన బాధ్యత రాష్ట్రప్రభుత్వానికి ఉన్నది.

ఈరోజు కేంద్ర ప్రభుత్వం నుంచి రావాల్సిన వాటాలు చాలా ఉన్నాయి. ఆనాడు పోచారం శ్రీనివాస్‌రెడ్డి గారు, వ్యవసాయ శాఖ మంత్రిగారితో – పదే పదే కేంద్ర ప్రభుత్వం దగ్గరకు వెళ్లి విమర్శలకు పోకుండా ఉంటే మంచిదని చెప్పడం జరిగింది. ఇంతకు ముందు కేటిఆర్ గారు ప్రజలు తీసుకొచ్చిన తెలంగాణ రాష్ట్రం అని చెప్పారు. కాబట్టి ఆ ప్రజలకోసం మనమందరం రాజకీయాలను పక్కన పెట్టి, మనకు ఏవైతే వ్యవసాయం మీద డిమాండ్స్ ఉన్నాయో వాటి గురించి కేంద్రంతో మాట్లాడుదాం. There is nothing wrong in taking everyone of us with you for the all round development of the State of Telangana. నాకు ఈ అవకాశమిచ్చినందుకు మీకు ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలుపుతూ ముగిస్తున్నాను. భారత్ మాతాకి జై.

1.20
మ.

SRI SYED ALTAF HYDER RAZVI: (Assembly Constituency)

جناب سید الطاف حیدر رضوی (Janab Syed Altaf Hyder Razvi): شکریہ چیرمین صاحب! آپ نے مجھے Modernization of agriculture, including loan waiver, input subsidy اس topic پر بات کرنے کا موقع دیا۔ صاحب، تلنگانہ بننے کے بعد کسانوں کے مسائل کو اور ان کی بڑھتی ہوئی خودکشیوں کو روکنے کے لئے تلنگانہ حکومت نے جو loan waiver کا اسکیم لایا تھا ستمبر 2014 میں 36 لاکھ کسانوں کو فائدہ پہنچانے کے لئے یہ اسکیم لائی گئی تھی، جو کہ 17,000 کروڑ تک ان کا loan waive کرنے کا تھا، لیکن اس میں مسلسل کسانوں کی جانب سے احتجاج کے باوجود ان کو one time waiver نہیں دیا گیا، قسطوں میں یہ loan waiver کے لئے حکومت نے جو اقدام کیا ہے، اس کا کوئی خاص فائدہ کسانوں کو نہیں ہوا۔ صاحب، آج بینکس کی جو صورت حال ہے خاص طور پر agricultural sector میں جو loans دئے جاتے ہیں، چونکہ وقتاً فوقتاً بینکس کے سلسلہ میں political decisions لئے جاتے ہیں، waiver وغیرہ کے بارے میں، میں صرف practical بات کر رہا ہوں اس لئے کہ بینکس کو اپنا پیسہ واپس چاہئے ہوتا ہے تو شاید اس وجہ سے بینکس اس میں حکومت کے ساتھ تعاون نہیں کر رہے ہیں۔ اس کا نوٹ ہمارے سی ایم جناب چندر شیکھر راؤ صاحب نے بھی لیا تھا اور ان کے statement میں انہوں نے کہا تھا کہ The hostile attitude of the banks not realizing the promises made to the farmers to waive off 17,000 crores of agricultural loan, یہ ہمارے سی ایم صاحب نے بینکس کے تعلق سے کہا تھا، اور پھر اس میں یہ بھی دیکھا گیا کہ یہ جو situation ہے، یہ جو crisis ہے، اس میں تلنگانہ میں fresh loans دینے کے لئے بینکس کوئی ایسا enthusiasm نہیں دکھا رہے ہیں۔ اس میں میں سمجھتا ہوں کہ حکومت کو بینکس کے ساتھ بیٹھ کر کوئی ایسے راستے تلاش کرنا چاہئے کہ جہاں پر کسانوں کو آسانی سے loan مل سکے۔ صاحب، Agricultural Ministry نے حال ہی میں جو figures دیا ہے، قریب 12,375 کروڑ روپے پانچ قسطوں میں since September 2014 کسانوں کو as a loan waiver دیا گیا، جس میں 36 لاکھ کسانوں کو فائدہ ہوا ہے، and the loan waiver was to the tune of Rs.1.00 lakh per family. Sir, یہاں پر آج ہم بات کر رہے ہیں کہ کس طریقے سے تلنگانہ کے اندر agriculture کو modernize کیا جائے اور پھر کس طریقے سے کسان کو آسانی سے loan فراہم ہو، اور ان تمام چیزوں کو مد نظر رکھتے ہوئے خاص طور پر آج کے حالات میں میں کہنا چاہوں گا کہ جو short time measures ہونے چاہئیں، کیونکہ ابھی ربیع season سامنے ہے، بینکس کی جو حالت ہے after demonetization آپ جانتے ہیں کہ کس طریقے کے حالات ہو چکے ہیں، خاص طور پر co-operative banks کی میں بات کروں گا، کیونکہ جو District co-operative central banks ہوتے ہیں، ہمارے پاس 275 ایسے بینکس ہیں، اور ان کو demonetization آنے کے بعد چونکہ کسانوں کے پاس تھوڑے بہت پیسے جو بیج کے ہوئے تھے after selling the crop for the last season، یہ پیسوں کو جمع کرنے کا موقع ہی نہیں دیا گیا، یہ ایک بہت بڑا problem تھا، کیونکہ جو R.B.I. کے guidelines تھے Know Your Customer

they were also Know Your ہونے چاہئیں، اور جہاں تک یہ 275 بینکس تھے، Compliant banks
even though they کے باوجود اس کے آتے ہیں banks یہ KYC norms میں Customer compliant.
were equipped with fake note detectors, it is mentioned quite clear over here
there کا سوال ہے، lending میں جہاں تک DCCB ہر that at least 275 banks were like that.
are about 35 lakh members who procured loan, out of which 15 lakhs are
کسانوں کو جو co-operative banks سے دور رکھا گیا، اس میں sector سے بہت بڑے یہ active borrowers.
کا مسئلہ ہے تو cash جو کہ money lenders آج ان تمام چیزوں کی وجہ سے ساتھ میں اور رکھا گیا، اس سے دور تھی facility
there is a huge آج جس کی وجہ سے ہے، نہیں راستہ اور کوئی کے لئے farmers تو ہے نہیں پیسہ بھی پاس کے ان
revenue loss and there is a huge deficit in Rabi cultivation also. There is an
estimate of about 60% fall in Rabi cultivation in spite of having a very good
rainfall and a very good monsoon, and in spite of Government providing
I think that some immediate صاحب، میں situation ابھی کی تو electricity to these farmers.
measures should be taken up to work out a policy, a system wherein you can
help these farmers in short term immediately to at least cater to this Rabi
there is a کا سوال ہے، crop insurance تو اس میں میں دوسری چیزوں پر بھی کہنا چاہوں گا کہ جہاں پر cultivation.
اس میں صاحب، Central Government scheme, Pradhan Mantri Fasal Beema Yojana
there are about 3.66 crores of farmers who are under this Scheme, تلنگانہ کے ساتھ
ریاستوں مطالب کی and most of them, the bigger section of this is not from Telangana,
more farmers in the States such as Andhra Pradesh, کے یہاں پر نام دئے گئے ہیں،
Chhatisgarh, Gujarat, West Bengal, Karnataka, Maharashtra,Madhya Pradesh,
Uttar Pradesh have been covered under this NDA's flagship programme i.e.
Pradhan Mantri Fasal Beema Yojana in Kharif 2016. Sources tell us that 3.66,
it is a very low number which has been covered under this تلنگانہ کے اندر بھی
جو کام کے تحت NREGA ہیں pending جو بلس بھی یہ there is also one demand, اور یہاں پر Scheme.
کئے تھے labour اس میں ان کے payments نہیں دئے گئے ہیں۔ میں چاہوں گا کہ حکومت اس طرف بھی توجہ دے، جو

pulse cultivators ہیں تلنگانہ میں جو اس بار اور اس میں۔ جائیں کے clear بھی کے workers ہیں pending bills
، اس میں بھی کیا جا رہا ہے کہ کافی بڑا loss ہو رہا ہے، قریب 50% کیونکہ pulses کے prices کافی گر چکے ہیں، تو ان کو جو
MSP ملنا چاہئے، میں کہوں گا کہ حکومت ان کے rescue کے لئے بھی آگے آئے اور اس میں بھی حکومت اپنی جانب سے کچھ
funds فراہم کرے۔ صاحب، آج تلنگانہ کو seed bowl بنانے کی بات کی جا رہی ہے، صاحب، یہ ایک بہت ہی اہم area ہے،
seeds کی اگر quality اچھی نہیں ہوگی تو کسان جتنی بھی محنت کرلے، وہاں پر آپ کیلئے فصل اچھی نہیں آنے والی ہے، تو اس کے
لئے ہم کو یہاں پر بتایا گیا ہے کہ قریب 400 seed companies ہیں، لیکن lab نہیں ہے، quality check کرنے کے
لئے۔۔۔

Recently, we learnt that there is a Laboratory coming-up with collaboration between the State Government and the Central Government and that will be made as per International standard so that seed testing can be done to maintain the quality of the Seed. Apart from this, the Government has to prepare and monitor the seed production and formulate the supply plan to meet the seed requirement, season-wise based on the normal and targeted crop area. But, failure of extension service, gradual withdrawal of State Agencies from the Seed sector, entry of monopoly, introduction of unreliable technologies in seed production, hoarding and black marketing is taking place. This needs to be addressed with immediate effect. There was a Committee constituted about a decade ago which has also given a report. The said Committee was headed by noted Economist, Jayathi Ghosh and it had reported that ultimately there was inadequate supply of seeds, supply of spurious seeds, supply of non-certified seeds, poor germination and low crop output, high cost of seeds supplied to private sectors specially in regard to Commercial crops, suppliers including seed dealers acting on money lenders and promoting inappropriate use of excessive fertilizers or high cost seeds The hostile attitude of the Banks in not realizing the promise it made to farmers to waive off the loans to the tune of Rs. 17 Crores.

یہ ساری findings اور observations ہیں اس کمیٹی کی۔ تو اس پر بھی بہت غور کرنا چاہئے اور seeds کے بارے میں ہم کو جلد
سے جلد اس lab کے ذریعہ اس کی quality کو maintain کرنے کے لئے اور اس کے production کو اچھا بنانے کے لئے
کام کرنا چاہئے۔ اس میں ایک اور چیز میں بتانا چاہوں گا when the Hon'ble Minister replies, he can
answer to this, that in Telangana, there are two projects which are under
pipeline, as the information we have got, that enhancing of agricultural
productivity through time modernization and rehabilitation in the State of
Telangana with water shed approach. یہ ایک project ہے صاحب۔ It was submitted in
March, 2015 and the project cost was around Rs.3,500 crores. یہ project کہاں تک
پہنچا ہے، کیا status ہے، اس میں آگے کیا ہونے والا ہے، when the Hon'ble Minister replies, میں اس میں بھی
منسٹر صاحب کی توجہ دلانا چاہوں گا، actually یہ project جو میں نے کہا modernization time کا، یہ World
Bank کے through ہے، ہم کو بتایا گیا ہے۔ تو اس میں کتنا progress ہوا ہے؟ ایک اور بینک ہے جو Japan

costing کیا گیا تھا submit کو project اس میں 2013، کے تحت International Co-operation Agency کے projects یہ دو تو 672 crores for Telangana Irrigation and Livelihood Improvement. I think that we will give a message to the State as to بارے میں بھی اگر منسٹر صاحب بتائیں تو how Government is serious in these entire agricultural issues. And lastly Sir, the way right now the situation which we are in, farmers' issues need to be addressed in a very short time manner and supply of seeds, and the amounts which are required to do the farming. If the Government comes up with a solution with regard to all these things on a short term basis, I think that will solve the purpose and eventually I thank you for giving me this opportunity for this discussion on Modernization of Agriculture and Loan Waiver Sir. Thank you.

శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డి : అధ్యక్షా, చాలా ముఖ్యమైన సబ్జెక్టు తీసుకున్న నేపథ్యంలో క్రిటిసిజమ్, కౌంటర్ క్రిటిసిజమ్ కంటే ఇప్పుడున్నటువంటి వాస్తవ పరిస్థితులు ఉన్నాయి. ఇక్కడ స్వతహాగా స్టేట్‌మెంట్ ఇచ్చిన మా జిల్లా మంత్రివర్యులు కూడా రైతే. ఇప్పటికీ ఆయనకు వ్యవసాయం చేయడం అంటే చాలా ఇంట్రెస్ట్. మేమందరం కూడా మా చిన్నప్పుడు మా తల్లిదండ్రులతో పాటు పొలాలలో వ్యవసాయం చేసిన వాళ్ళమే. కాబట్టి, తమ ద్వారా మనవి చేసేదేమిటంటే, 55 లక్షలు రైతు కుటుంబాలు ఉన్న నేపథ్యం ఇది. మీరు ఇచ్చిన స్టేట్‌మెంట్లో అనేక అంశాలను పొందుపరిచారు. ఇవన్నీ విజయవంతంగా జరగాలని, ఎన్నికల ముందు అరుగు మీద కూర్చుని పెరుగన్నం తినాలని అన్న మాటలు, ఆ పరిస్థితులు రావాలని, ఏ రైతు కూడా ఇబ్బంది పడకుండా, అభద్రతా భావంతో, ఆత్మగౌరవంతో చెప్పుకోలేక తమ అమూల్యమైన ప్రాణాలను బలి తీసుకోవద్దని, అటువంటి పరిస్థితులలో అడుగులు పడతాయని మీ ద్వారా గౌరవ మంత్రులకు, ప్రభుత్వానికి తెలియజేయాలని ఆశిస్తున్నాను.

(గౌరవ డిప్యూటీ ఛైర్మన్ అధ్యక్ష స్థానం వహించారు. )

అధ్యక్షా, ఇది 'Modernization of Agriculture Crop' ఇందులో అనేక అంశాలున్నప్పటికీ సుదీర్ఘ చర్చ జరిగే అవకాశం ఉన్న నేపథ్యం. నాకున్నటువంటి సమయంలో కొన్ని సూచనలు, గతంలో చేసినటువంటి వ్యవహారం, గౌరవ సభ్యులు శ్రీ ఉల్లోళ్ళ గంగాధర గౌడ్ చెప్పినటువంటి 2003వ సంవత్సరం వరకు వ్యవసాయం దండగ అన్న ఆనాటి పాలకులు, ఆ దశ నుంచి 2004వ సంవత్సరం వచ్చిన తరువాత స్వర్గీయ ఆనాటి ముఖ్యమంత్రి శ్రీ వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి గారు మొట్టమొదటి సంతకం చేసిన ఫైలు ఉచిత విద్యుత్తుకు సంబంధించి ఎల్బీ స్టేడియంలో ప్రజల సమక్షంలో 7 గంటల విద్యుత్తు సప్లైకి సంబంధించి తీసుకున్న రైతు పక్షపాత నిర్ణయం అది. శ్రీమతి సోనియా గాంధీ గారు ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా, యుపిఏ-1లో రూ.72,000 కోట్ల ఋణాలను ఒకే దఫా మాఫీ చేసి, ఉమ్మడి రాష్ట్రంలో రూ.13,500 కోట్లు వస్తే, మన తెలంగాణాకు రూ.5,500కోట్లు పైన వచ్చిన నేపథ్యం ఉంది.

ఈ పథకం వర్తించనటువంటి వారికి కూడా రూ.5,000లు ఉన్నటువంటి లోన్లను ఆనాటి ముఖ్యమంత్రి శ్రీ వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి గారు మాఫీ చేశారు. దాదాపు రూ.1800 కోట్లు అదనంగా రాష్ట్రప్రభుత్వమే మాఫీ చేసిన విధానం, అలాగే కరెంటు బకాయిలను మాఫీ చేసినటువంటి విధానం కూడా మంచిది. ఆ తరువాత స్వర్గీయ ఇందిరా గాంధీ గారు తమ తండ్రి అడుగుజాడలలోనే గ్రీన్ రివల్యూషనరీ బాటలో హరిత విప్లవం తీసుకువచ్చి, ఈ భారతదేశాన్ని అనేక పంచవర్ష ప్రణాళికలలో చేసిన విధానాలు, అనేక ప్రాజెక్టుల నిర్మాణాలు, ఇప్పుడు మనం చూస్తున్నటువంటి నాగార్జున సాగర్, శ్రీశైలం, శ్రీరాంసాగర్ దగ్గర నుంచి అనేక ప్రాజెక్టుల ద్వారా ఆయకట్టు సుమారు 47,000 ఎకరాలు ఉన్న నేపథ్యం మనది. వీటన్నింటికి కొనసాగింపుగా 2014వ సంవత్సరం కంటే ముందు మా ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పటికీ మేము చేయగలిగింది చేసిన విధానం. ఆ తరువాత, ఈ రైతుల ఆత్మహత్యల పరంపర కొనసాగుతూ, ఇప్పటికీ అనేకమంది ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. ఇది ఇప్పటికీ హృదయాన్ని కదిలించి వేసే పరిస్థితిగా ఉంది. నేను విషయంలోకి వెళ్ళే ముందు ఒక విషయాన్ని తమ దృష్టికి తీసుకువస్తాను. నేను ఖమ్మంలో కూడా వ్యక్తిగతంగా చూశాను. ఈ విషయం శ్రీ తుమ్మల నాగేశ్వర రావుగారికి కూడా తెలుసు. ఖమ్మం జిల్లాలోని కారేపల్లి మండలం దుబ్బల తండాలో బుఖ్యా చంద్ అనే కుటుంబం దాదాపు రూ.8 లక్షల వరకు అప్పుల పాలైతే, ఆ కుటుంబం ఇబ్బందులలో ఉంటే తెలుసుకుని, లక్ష రూపాయలను వ్యక్తిగతంగా ఇవ్వమని మరియు అక్కడ వారికి నిత్యావసరాలను ఏర్పాటు చేసి, వారి పిల్లలకు విద్యా సౌకర్యాలను కల్పించమని చెప్పాము. కానీ, ఇంతవరకు అక్కడ ఏమీ జరగలేదు. జరగాలని తమ ద్వారా కోరుకుంటున్నాను. ఆ ప్రాంతాలలో ఇటువంటి కుటుంబాలు అనేకం ఉన్నాయి.

అధ్యక్షా, ఇటీవల 15 రోజుల క్రితం పెద్ద నోట్ల దెబ్బతో, పెట్టిన పెట్టుబడి రాక లోన్లు తీర్చక, ఖమ్మం రూరల్ మండలంలో ఒక రైతు ఎవరికీ చెప్పుకోలేక నిర్దాక్షిణ్యంగా ఆత్మహత్య చేసుకున్న సంఘటన కూడా ఉంది. వీటన్నింటి విధానంలో మన చట్ట సభలలో ఒక మంచి

అర్థవంతమైన చర్చ జరగాలని నేను కోరుకుంటూ రెండు, మూడు ముఖ్యమైన సూచనలను ఈ సభ ద్వారా ప్రభుత్వానికి తెలియజేస్తున్నాను. ఎల్.ఓ.పి.గారు చెప్పినా, అనేక మంది గౌరవ సభ్యులు చెప్పినా, ఇంకెవరైనా చెప్పినా కూడా మన ప్రధాని డైనమిక్ ప్రధాని అని చెప్పిన మా సోదరుడు ఎక్కడికో వెళ్ళిపోయారు. అధ్యక్షా, తమ ద్వారా ఆ డైనమిక్ ప్రధానిగారిని కోరేదేమిటంటే – అయ్యా ! ఎంఎన్‌సి.లకు, పెద్ద పెద్ద వాళ్ళందరికీ ఒకే పెన్ను పోటుతో దాదాపు రూ.1,14,000కోట్లు మాఫీ చేశారు. అనేకమందికి దాదాపు రూ.28 లక్షల కోట్లు అంటే ఎన్‌పిఏ లోన్లు, ఇతర లోన్లు పెద్ద పెద్ద కంపెనీలన్నీ లోన్లు బ్యాంకుల వద్ద తీసుకుంటే, ఆ బ్యాంకులు దివాలా తీసే పరిస్థితులు వస్తే ఆ ప్రభావం అంతా సామాన్యుల మీద పడింది. ఎందుకంటే, నల్లధనం పోవలసిందే. నోట్ల రద్దు వ్యవహారంలో మనం అనేక విషయాలను మాట్లాడాము. నేను ఆ విషయాలలోకి పోకుండా నల్లధనమనే ముసుగు వేసి సామాన్యుడిని, రైతుని లీగల్ మనీ అంతా బ్యాంకులలోకి తెచ్చుకుని, దాదాపు రూ.14 లక్షల కోట్లు బ్యాంకులలో వేసుకున్నారు. అవన్నీ ఎవరికిస్తారు? మళ్ళా ఆ ఎంఎన్‌సిలకే ఇస్తారా? లేక విదేశాలలో ఉన్న విజయ్ మాల్యాని ఇక్కడకు పిలిపించి ఆ డబ్బులు ఇస్తారా? మాకు ఏమీ తెలియదు కానీ, రైతాంగానికి మాత్రం శ్రీమతి సోనియా గాంధీ గారు రూ.72,000 కోట్లు ఋణ మాఫీ చేశారో, కనీసం ఒకలక్ష కోట్లైనా ఈనాడు రైతులకు ఋణ మాఫీ చేయాలని కోరుతున్నాను.

నేను గుజరాత్‌లో కూడా పార్టీ ఇన్‌ఛార్జిగా ఉన్నాను. మన ప్రధాన మంత్రిగారు పెద్ద మనసుతో, దయతో ఆలోచించి, ఇక్కడున్న బిజెపి సోదరులు కూడా లాబీ చేసి ఆ రకంగా చేస్తారని, మన రాష్ట్ర ప్రభుత్వం కూడా ఈ విషయంలో తమ సహాయ సహకారాలను అందిస్తుందని ఈ సందర్భంగా తమ ద్వారా అందరికీ మనవి చేస్తున్నాను.

ఇక సమగ్ర వ్యవసాయ విధానానికి సంబంధించి చూసినట్లయితే, మనం వీటి గురించి అనేక రకాలుగా డిమాండ్లు చేస్తున్నాము. ఇండస్ట్రియల్ పాలసీ, ఐటి పాలసీ ఇలా మనకు అన్ని పాలసీలు ఉన్నాయి. ఈరోజున మనకు ఒక కాంటింజెంటల్ ఎగ్రికల్చరల్ పాలసీ ఉండవలసిన అవసరం ఎంతైనా ఉందని తమ ద్వారా ప్రభుత్వానికి మనవి చేస్తున్నాను. ఎందుకంటే, ఆదాయ భద్రత అనేది సన్న, చిన్నకారు రైతులకు దాదాపు 55 లక్షల కమతాలకు సంబంధించి దాదాపు కోట్లాది మంది రైతులకు ఇవ్వవలసినంటువంటి రైతు ప్రభుత్వంగా మన ముఖ్యమంత్రిగారు అందరం కూడా రైతు బిడ్డలమే. ఇక్కడున్న వారందరూ కూడా చాలామంది రైతులే. ఆ దిశలో అందరూ ఆలోచించాలని కోరుతున్నాను. ఎందుకంటే వ్యవసాయానికి ఒక దిశ, దశ లేదు. ఈరోజున ఆత్మహత్యలు జరుగుతున్న నేపథ్యంలో ఏ సభ్యులైనా దానికి పరిష్కారాల గురించి ఆలోచించండి. వారిని ఆత్మహత్యలు చేసుకోకుండా, ఏ రకమైన భరోసా ఇవ్వాలని, ఏ రకంగా వారిని వడ్డీ, దోపిడీ ఋణాల నుంచి ఏ విధంగా కాపాడాలి? గిట్టుబాటు ధర ఏ రకంగా చేయాలి? నకిలీ విత్తనాల జోరును ఎలా అరికట్టాలి? వారికి మెరుగైన టెక్నాలజీని ఏ రకంగా అందించాలి మొదలైన అంశాల గురించి ఆలోచించాలని తమ ద్వారా అందరికీ మనవి చేస్తున్నాను.

అధ్యక్షా, ఆ రకంగా గ్రామాలలో ఉన్న నిరక్షరాస్యులైన రైతులకు తగిన సహాయ సహకారాలు అందించాలని కోరుతున్నాను. ఇక్కడ గౌరవ ఐటి శాఖ మంత్రిగారు ఉన్నారు. వారికి తమ ద్వారా మనవి చేసేదేమిటంటే గౌరవ మంత్రిగారు చదివిన స్టేట్‌మెంట్‌లో రైతుకు ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ ద్వారా అగ్రికల్చర్ నెట్‌ను ఏర్పాటు చేస్తాం అన్నారు. అధ్యక్షా, వీటి ద్వారా ఏ రైతుకి నాలెడ్జి ఉందని, ఎవరికి అవగాహన ఉందో తెలియదు. ఇందులో అగ్రిస్ నెట్. Agricultural information through internet (AGRISNET). అసలు ముందు ఇంటర్నెట్ పరిస్థితి ఏమిటి? నేను దయచేసి తమ ద్వారా మనవి చేసేది ఏమిటంటే – ఏజిబిఎస్సీలో కూడా రాబోయే రోజుల్లో మనకు టెక్నాలజీ ఎక్కువగా అభివృద్ధి అయ్యింది కావున వాటిల్లో కూడా సీట్లు పెంచవలసిన అవసరం ఎంతైనా ఉందని తెలియజేస్తున్నాను.

ఇతర రాష్ట్రాలలో ఈ కోర్సులకు లక్షల్లో ఫీజులు వసూలు చేస్తున్నారు. వీటికి కూడా ఐటిని కంపల్సరీ చేయవలసిన అవసరం ఎంతైనా ఉంది. ఎందుకంటే, ఈ రోజున ఉన్న పరిస్థితులలో రైతులకు అవగాహన ఉండదు. ఎందుకంటే వారికి ఆధార్ కార్డు ఇచ్చి, మీ అకౌంట్లు చెప్పాలి, లేటెస్ట్ మోడీ మార్క్ ఈ ఆర్థిక పిడుగులో మన దేశం ఉన్న పరిస్థితి ఉంది. ప్రస్తుతం మన వ్యవసాయానికి ఇన్‌కంటాక్స్ రిలీఫ్ ఉన్నా కూడా మీ ఆదాయం ఎక్కడో చూపించండి. మీరు ఆధార్ కార్డ్ లింక్ పెట్టండి అంటే ఎలా? అసలు రైతులకు అకౌంట్ ఓపెన్ చేసుకునే విధానమే తెలియదు. ఈ రోజున ఇంటర్నెట్ సౌకర్యం ద్వారా అగ్రికల్చర్‌లో మెకనైజ్డ్ పాలసీ ఎలా వస్తుంది? దీని గురించి మరు తగిన చర్యలు తీసుకుని ఆలోచించవలసిన అవసరం ఎంతైనా ఉంది. గ్రామీణ ప్రాంతాలలో ఏరియా ఎక్స్‌టెన్షన్ అగ్రికల్చర్ ఆఫీసర్ పోస్టులు 1,000 అయినా సరిపోవు. కనీసం 5,000 పోస్టులను తక్షణం రిక్రూట్ చేయవలసిన అవసరం ఉంది. ఎందుకంటే మన రాష్ట్రంలోని 31 జిల్లాలలో ఆ అవసరం ఎంతైనా ఉంది. అప్పుడు

ఇంటెన్సివ్ మెకానిజం ఉండాలి. భూసార పరీక్షలు చేయవలసిన అవసరం ఉంది.

ఇటీవల మంత్రిగారు అమెరికా వెళ్లారు. అక్కడ టెక్నాలజీని బాగా వాడుతున్నారు. ఇప్పుడు జీయో మెకానిజంతో పై నుంచి కూడా చూసి పంట ఎక్కడ, ఎంత నష్టపోయింది మొదలైన వివరాల కోసం శాటిలైట్‌తో అనుసంధానం చేస్తే ఆ వివరాల సహాయంతో రైతులకు ఏవిధంగా రైతులకు న్యాయం చేయవచ్చో తెలుస్తుంది. అలాంటి పాలసీని ఒకదానిని తీసుకురావాలని కోరుతున్నాను.

1.40 ని. వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు పంటలు పండించే విషయంలో టెక్నాలజీని వాడుతూ, రైతులకు మంచి అవగాహన కల్పించవలసిన అవసరం ఉంది. జియో టెక్నాలజీని ఉపయోగిస్తూ ఏ పంట పండిస్తే ఎంత నష్టం జరిగింది, ఎక్కడ నష్టం జరిగింది అనేది ఉపగ్రహం ద్వారా ఇస్రోవారు సమాచారం అందిస్తారు. ఆ పరిజ్ఞానాన్ని వ్యవసాయానికి అనుసంధానం చేస్తే తప్పకుండా రైతు మరింత ప్రయోజనం పొందుతాడు. వేస్ట్‌ల్యాండ్ డెవలప్‌మెంట్ మెకానిజం అభివృద్ధి చేయాలి. అక్కడ మొక్కలు పెంచితే వర్షాలు బాగా పడతాయి. భూసార పరీక్షలు జరిపి యోగ్యమైన నేల గురించి రైతులకు సమాచారం ఇవ్వవలసి ఉంది. ఖరీఫ్ సీజన్ గాని, రబీ సీజనుకి గాని రైతులకు ఈ సమాచారం ఇచ్చినట్లయితే ఎంతో ఉపయోగపడుతుంది. ఈ విషయంలో హైకోర్టు ఇప్పటికే ప్రభుత్వానికి కొన్ని సూచనలు చేసింది. స్వయం ప్రతిపత్తితో ఒక వ్యవసాయ కమీషన్ వేయండి. మాకు మాట్లాడేందుకు సమయం ఇస్తే మంచి సూచనలు చేస్తాము.

ఉమ్మడి వ్యవసాయం, సహకార సేద్యం, తుంపర సేద్యం మరియు డ్రిప్ ఇరిగేషన్ వంటి విధానాలు పాటిస్తే చాలా మేలు జరుగుతుంది. పంజాబ్‌లో వ్యవసాయ శాఖకు ఒక అడ్వైజరీ కమిటీని నియమించారు. ఒకరైతు కమీషన్ కూడా వేసి అందులో నిపుణులు, శాస్త్రవేత్తలు మరియు టెక్నాలజిస్టులను సభ్యులుగా నియమించారు. మండలానికొక అగ్రికల్చరల్ అడ్వైజరీ కమిటీ మన దగ్గర కూడా వేయవలసిన అవసరం ఈ రోజు ఉంది. వ్యవసాయానికొక ప్రత్యేక బడ్జెట్‌ను పెట్టి, సమగ్ర వ్యవసాయ విధానాన్ని రూపొందించండి. గతంలో మా కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవసాయానికి ప్రత్యేక బడ్జెట్‌ను పెట్టింది. ఆ దిశలో అడుగులు వేయండి. కేంద్రం నుండి కూడా రావలసిన సహాయం తీసుకోండి. వ్యవసాయ రుణ మాఫీ పెద్ద ఎత్తున చేపట్టండి. వ్యవసాయ బీమా విషయానికి వస్తే అమెరికాలో 60 శాతం వరకు ప్రభుత్వమే చెల్లిస్తుంది. మన దగ్గర 50 శాతం కడుతున్నారు. నేను అమెరికాతో కంపేర్ చేస్తున్నానని కాదు. బెంగుళూరులో వ్యవసాయ విధానాలు బాగా ఉన్నాయి. ఒకసారి వెళ్లి చూడండి. వ్యవసాయ సుస్థిర అభివృద్ధికి పద్ధతులు ఏమి ఉన్నాయి, మార్కెటింగ్ ఏ విధంగా చేస్తున్నారు, వంటి అంశాలను అధ్యయనం చేయండి.

ఈ రోజు పెద్ద నోట్ల రద్దు నేపథ్యంలో రైతులకు చేసే చెల్లింపుని RTGS పద్ధతిలో చెయ్యండి. రైతుకి చెక్కు క్లియర్ కావాలంటే 15 రోజులు పడుతున్నది. ఖమ్మంలో ఉన్న వ్యాపారి సరుకుని కొంటే, అతను రైతుకి చెక్కునిస్తే, మారుమూలన ఉన్న కారేపల్లి, దమ్మపేట బ్యాంకునుండి చెక్కు క్లియర్ చేసుకుని, నగదు పొందడానికి 15 రోజులు పడుతున్నది. దయచేసి రైతుకి TTF అంటే technology to farmer విధానం ద్వారా చెల్లింపులు చేయవలసిన అవసరం ఉంది. మీరు ఎన్ని చెప్పినా, రైతుల ఆత్మహత్యలు కొనసాగుతున్నాయి. రైతులు ఇబ్బందుల్లో ఉన్నారు. ఇది మీ పాపమా, లేక మా పాపమా అన్నది ప్రశ్న కాదు. దీనికి నివారణ చర్యలు తీసుకోవాలి. ప్రజలకు మీకు అధికారం ఇచ్చి, కూర్చోబెట్టారు. కాబట్టి మీకు ఆ బాధ్యత ఉంది. నాలుగు మాటలు వచ్చినప్పుడు రెండు వాస్తవాలు, మరొక రెండు కాకపోవచ్చు. నేను కాదనను. కాని పాజిటివ్ మైండ్ ఉండాలి. ఎటాక్ మైండ్‌తో మా నోర్లు మూస్తే మేము మాట్లాడింది వాస్తవం కాకపోదు. ఇరవైవేల పైన రైతు ఆత్మహత్యలు జరిగినట్లు సమాచారం ఉంది. దయచేసి పెద్దమనసు పెట్టండి. రైతాంగాన్ని ఆదుకోండి. రైతుని అన్నమో రామచంద్రా అనే పరిస్థితి నుండి బయటపడవేయవలసిన అవసరం ఉందని ఈ సందర్భంగా చెబుతూ, ఇచ్చిన అవకాశానికి ధన్యవాదాలు తెలియజేస్తూ, సెలవు తీసుకుంటున్నాను.

డా. ఎం. శ్రీనివాస రెడ్డి: (నామినేటెడ్) అధ్యక్షా, వ్యవసాయ ఆధునికీకరణ, పంట రుణ మాఫీ మరియు ఇన్ పుట్ సబ్సిడీ చెల్లింపు అనే అంశం పై జరుగుతున్న లఘు చర్చలో మాట్లాడేందుకు అవకాశం కల్పించినందుకు నా ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను. గ్రామాలలో ప్రజల ప్రధాన జీవనాధారం వ్యవసాయమే. అందుకొరకే వ్యవసాయ రంగాన్ని బలపరచి, రైతులకు మేలు చేయాలనే ఉద్దేశ్యంతో కెసిఆర్‌గారి నాయకత్వంలోని టిఆర్ఎస్ ప్రభుత్వం రైతులకు అనుకూలంగా పలు నిర్ణయాలు తీసుకోవడం సంతోషకరం. Science is doubling for every five, six years. కాబట్టి ఆ విషయంలో రీసెర్చి ఫలితాలను మన వ్యవసాయ రంగానికి అన్వయింపజేసుకుని, ఉత్పత్తులను పెంచుకోగలిగితే రైతులకు చాలా ప్రయోజనకరంగా ఉంటుంది. ఒక్క వ్యవసాయమే కాదు, వైద్య రంగంలోను, ఇతర రంగాలలోను దీనిని పాటించవలసి ఉంటుంది. నా దృష్టిలో వ్యవసాయాన్ని ఆధునీకరించడం అంటే ఐదారు ముఖ్యమైన అంశాలను దృష్టిలో పెట్టుకోవలసి ఉంటుంది.

1. Micro Irrigation.
2. Green house and Poly houses
3. Farm Mechanization.
4. Seed Production.
5. Construction of godowns.

ఈ ఐదు వ్యవసాయాన్ని ఆధునీకరించడానికి అవసరమైన అంశాలు. బిందు సేద్యం మరియు తుంపర సేద్యాన్ని మైక్రో ఇరిగేషన్‌గా చెబుతారు. తెలంగాణలో వర్షపాతం చాలా తక్కువ. ఇటువంటి ప్రాంతాలలో ఈ రకమైన మైక్రో ఇరిగేషన్‌ను ప్రోత్సహించవలసిన అవసరం ఉంది. ఇంతకుముందు ఉన్న ప్రభుత్వాలు అసలు వ్యవసాయమే దండగని చెప్పి, పూర్తిగా నిర్లక్ష్యం చేసాయి. రైతులు ఉద్యమాలు చేస్తే లాఠీచార్జీలు చేసి, కాల్పులు జరిపిన సంఘటనలు మనకు తెలుసు. ఆ కారణంగా చాలామంది రైతులు గ్రామాలనుండి పట్టణాలకు వలసపోవడం జరిగింది. ఆ కారణంగా వ్యవసాయానికి రైతు కూలీలు దొరకడం కూడా కష్టంగా మారింది. అందుకని ఈ మైక్రో ఇరిగేషన్ విధానం పాటిస్తే, కూలీల అవసరం కూడా తగ్గుతుంది. అంతేకాకుండా ఈ విధానాన్ని ప్రోత్సహించడానికి ఎస్సీ, ఎస్టీ రైతులకు సబ్సిడీలు కూడా ఇవ్వడం జరుగుతున్నది. చిన్న, సన్నకారు రైతులకు 80 శాతం వరకు సబ్సిడీ ఇస్తున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలే కాకుండా, నాబార్డు కూడా ఈ విషయంలో పెద్దమొత్తంలో సబ్సిడీని ఇవ్వడం జరుగుతున్నది. ఇప్పటివరకు గరిష్టంగా పన్నెండున్నర ఎకరాలున్నవారు రూ.6 లక్షల సబ్సిడీని పొందే అవకాశం కల్పించారు.

రెండవది గ్రీన్‌హౌస్ మరియు పాలీహౌస్. ఇందులో క్లైమేట్‌ను కంట్రోల్ చేసి, పండ్లు, కూరగాయలు మరియు పూల ఉత్పత్తిని పెంపుచేసే అవకాశం ఉంటుంది. ఇందులో గరిష్టంగా మూడు ఎకరాలకు 75 శాతం సబ్సిడీని అందించే అవకాశం ఉంది.

మూడవది ఫామ్ మెకనైజేషన్. ఇందులో టిల్లర్సు, హార్వెస్టర్సు, ట్రాక్టర్సు, స్ప్రేయర్సు వంటి ఆధునిక వ్యవసాయ పరికరాలను ఇవ్వడం జరుగుతుంది. వ్యవసాయాన్ని అభివృద్ధి చేసే ప్రక్రియలో ఇదొక భాగం. ఇప్పటివరకు దాదాపు ఒక లక్షా ఎనిమిది వేల ట్రాక్టర్లను రైతులకు పంచడం జరిగింది. వారికి దాదాపు డెబ్బై కోట్ల రూపాయల రవాణా పన్నును కూడా మాఫీ చేయడం జరిగింది.

నాలుగవది గోడౌన్ల నిర్మాణం. రైతులు పండించిన పంటను సాధారణంగా కల్లాలనుండి సిటీ మార్కెట్లకు తరలించడం జరుగుతుంది. వ్యాపారస్తులకు తెలుసు రైతులు వారి ఉత్పత్తులను ఏదో ఒక ధరకు అమ్ముకుంటారేగాని, తిరిగి ఊళ్లకు తీసుకుపోరని. తక్కువ ధరకు కొనే ప్రయత్నం చేస్తారు. రైతు ఏమీ చేయలేక, పంటను ఏదో ఒక ధరకు అమ్ముకోవలసి వస్తున్నది. కాబట్టి గోదాములను నిర్మించినట్లయితే, రైతులు తమ పంటకు గిట్టుబాటు ధర లేనప్పుడు, గోదాములలో తమ పంటలను నిల్వ చేసుకునే అవకాశం ఉంటుంది. ఆ పంట ఆధారంగా 75 శాతం వరకు రైతుకు రుణం కూడా సమకూరే అవకాశం ఉంది. ఇంతకుముందు రూ.75,000 రుణ పరిమిత ఉండేది, కాని నేడు దానిని రూ.2.00 లక్షలకు పెంచడం జరిగింది. ఈ రుణం పైన ఆరు నెలల వరకు ఎటువంటి వడ్డీ కట్టవలసిన అవసరం ఉండదు.

వ్యవసాయదారునికి నాణ్యమైన విత్తనాలు చాలా అవసరం. విత్తనం ఎంత బాగా ఉంటే పంట అంత బాగా వస్తుంది. అందుకొరకే రైతు మంచి కంపెనీల విత్తనాలు కొనుగోలు చేయాలని కోరుకుంటారు. మన తెలంగాణ ప్రభుత్వం ఈ రాష్ట్రాన్ని దేశానికే సీడ్ బౌల్‌గా చేయాలని, వీలైతే సౌత్‌ఈస్ట్ ఏసియావరకు వ్యాపింపజేయాలనే ఉద్దేశ్యంతో సీడ్ ప్రొడక్షన్‌కు అధిక ప్రాధాన్యం ఇస్తున్నది. ఇక్రిసాట్ అనే అంతర్జాతీయ సంస్థ మన దగ్గర రిసెర్చి సెంటర్‌ను పెట్టడం జరిగింది. ఇక్కడ కూడా మన ప్రభుత్వం వ్యవసాయ అధికారులను నియమిస్తోంది. ప్రతి ఐదు వేల ఎకరాలకు ఒక Agricultural Extension Officer (AEO), ప్రతి మండలానికి ఒక అగ్రానమిస్టును ఇవ్వడం జరిగింది. ఈ అగ్రానమిస్టు పని ఏమిటంటే భూసారాన్ని పరీక్షించి, ఏ పంట వేస్తే మంచి పంట పండుతుంది అనే విషయాల గురించి రైతులకు సమాచారం ఇస్తాడు.

హార్టికల్చర్ కూడా చాలా ముఖ్యమైన అంశం. ఈ రోజుల్లో ప్రజలు ఆహారంతోపాటు ఎక్కువగా పళ్లు తినడం పట్ల కూడా శ్రద్ధ చూపుతున్నారు కాబట్టి, ఈ హార్టికల్చర్ మీద మరింత ఫోకస్ చేస్తూ, మన ముఖ్యమంత్రిగారు గత జనవరిలో హార్టికల్చర్ సిటీకి శంకుస్థాపన చేయడం జరిగింది. అక్కడ హార్టికల్చర్ కాలేజి, ఫారెస్ట్ కాలేజి వంటి వాటిని ఏర్పాటు చేయబోతున్నారు. కొత్తగా ఈ ప్రభుత్వం హార్టికల్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ కూడా ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సంస్థ యొక్క ముఖ్య ఉద్దేశ్యం ఏమిటంటే రైతు ఉత్పత్తి చేసిన పంటలు అమ్ముడుపోనట్లయితే దాన్ని ఆల్టర్నేట్ ప్రొడక్టుగా ఎలా మార్చాలి, ఏ విధంగా లాభసాటిగా తయారుచెయ్యాలి, ఆ లాభాన్ని రైతుకి ఏ విధంగా అందజేయాలి అనే అంశాలు ఈ కార్పొరేషన్ చూస్తుంది.

కాబట్టి ఈ హార్టికల్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ద్వారా ఆధునిక పద్ధతుల వల్ల కలిగే ప్రయోజనాలను రైతులకు అందజేయడమే కాక, నాణ్యమైన దిగుమతులను పెంచడము, రైతులకు గిట్టుబాటు ధరలను కల్పించడము ఈ సంస్థ ముఖ్యోద్దేశ్యము. తరువాత ఇన్‌పుట్ సబ్సిడి, రుణ మాఫీ గురించి

ఇంతకుముందు సభ్యులు మాట్లాడారు. తెలంగాణలో మన ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఒక ఆరు నెలలకే పాల ఉత్పత్తులను ప్రోత్సహించే దిశలో ఇచ్చే ఇన్సెంటివ్‌ను లీటరుకు నాలుగు రూపాయల చొప్పున పెంచడం జరిగింది. విజయ డైరీకి పోసే పాలు 1,75,000 లీటర్లు. ఇన్సెంటివ్ పెంచిన తరువాత బాగా పెరిగింది. ఇప్పుడు దాదాపు 5,15,000 లీటర్లపాలు విజయ డైరీ కొనుగోలు చేయడం జరుగుతున్నది. దీనిని బట్టి చూస్తే రైతులకు సరైన ఇన్సెంటివ్ ఇచ్చినట్లయితే, అతను ఉత్పత్తి పెంచడమే కాకుండా, ఇతర రైతులు కూడా అతడిని అనుసరించే అవకాశం ఉంటుంది.

వ్యవసాయదారుడికి గతంలో ఖర్చుకి తగిన ఆదాయం ఉండేది కాదు. కాని మిల్క్ ప్రొడక్షన్ వలన పాడి రైతులు నేడు ఆర్థిక ఇబ్బందులకు దూరమయ్యారు. గృహిణులు మాత్రం చాలా సంతోషంగా ఉన్నారు. అదే విధంగా కోళ్ల పరిశ్రమ కూడా నష్టాల బారిన పడకుండా మన ప్రభుత్వం చర్యలు చేపడుతున్నందుకు చాలా సంతోషంగా ఉంది. దేశంలో ఎక్కడా లేని విధంగా రైతుల సంక్షేమం కొరకు చర్యలు చేపడుతూ, తమది రైతు పక్షపాత ప్రభుత్వమని మరొకసారి మన ముఖ్యమంత్రిగారు నిరూపించుకున్నారు. నాకు ఈ అవకాశమిచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను.

మిస్టర్ డెప్యూటి ఛైర్మన్: లఘు చర్చ రేపు కూడా కొనసాగుతుంది. 22వ తేదీ గురువారం, ఉదయం 10 గంటలకు తిరిగి సమావేశం అయ్యేందుకు సభను వాయిదావేయడమైనది.

(Then the House adjourned at 1.59 PM to meet again on Thursday, the 22nd December, 2016 at 10.00 AM)

☺☺☺

**“Published under Rule 316 of the Rules of Procedure and Conduct of Business in the Telangana Legislative Council and Printed at the Assembly Press, Public Gardens, Hyderabad.”**